

మెగా ఆఫర్స్
B NEW SMART MOBILE STORE
జెండా పంజా రోడ్, ACY రెడ్డి బిల్డింగ్ ఎదురుగా
రాజమహేంద్రవరం 7799771092
www.bnewmobiles.com
Redmi
Preferred Partner
4 / 3S / 3S+ / Note 4
లభించును
EXCLUSIVELY @ BNew Mobiles
iPhone 5S ₹16,999
iPhone 6 ₹26,999
iPhone 5SE ₹24,499
iPhone 6s 32GB ₹39,499
Stock Available
moto e4
Stock Available
vivo V5s
20MP Softlight Camera
Perfect Selfie
FREE
₹2000 Worth Accessories
oppo F3
Selfie Expert
Dual Selfie Camera
FREE
₹2000 Worth Accessories
కేవలం ₹599
Dual Sim Mobile
కేవలం ₹3499
4G MOBILE
PowerBank
FREE
కేవలం ₹9799
4GB RAM
5.5" Display
₹2000 Worth Accessories
FREE
GIONEE A1
4000 mAh
13MP, 8MP
3GB RAM
1099/- Worth Laptop Bag
FREE
Lenovo K6 POWER
3GB RAM
కేవలం
₹7,499
LAVA X81
జోడి ఆఫర్
కేవలం
₹1599
Dual Sim Mobile
1GB RAM
PowerBank
FREE
కేవలం
₹3799
4G Smart Phone
Laptop Bag
FREE
moto C
BAJAJ FINSERV
EMI FINANCE
సదుపాయం కలదు
యాక్సిస్ బ్యాంకు బిల్డింగ్, తిలక్ స్ట్రీట్, మెయిన్ రోడ్,
కాకినాడ, సెల్: 7799771056.
సిద్ధార్థ ఫ్లైవుడ్ ప్రక్కన,మెయిన్ రోడ్,
రాజమహేంద్రవరం సెల్: 7799771091.
హై స్కూల్ రోడ్, అమలాపురం,
సెల్ : 7799771069.
బి న్యూ SMART MOBILE STORE
మా బ్రాంచిలు విజయవాడ | గుంటూరు | భీమవరం | తణుకు | తాడేపల్లిగూడెం | నెల్లూరు | కర్నూలు | నంద్యాల | ప్రొద్దుటూరు | తిరుపతి | మదనపల్లి | ధర్మవరం | అనంతపురం



వరాల తల్లి వైభవం



జిల్లా అంతటా మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా చేసుకున్నారు. అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొలిచారు. - మధ్య పేజీల్లో

ఎన్నికల సందడి



యథావిధిగా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు

రూరల్‌లో మూడు గ్రామాల విలీనానికి హైకోర్టు బ్రేక్

50 డివిజన్లకుగానూ 48 డివిజన్లకే ఎన్నికలు

జనరల్ మహిళకు మేయర్ పదవి?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేసిన మూడు గ్రామాలలో ఎన్నికల నిర్వహణకు హైకోర్టు బ్రేక్ వేసింది. రూరల్ మండలం ఎస్ అచ్యుతాపురం, స్వామినగర్, గంగనాపల్లి టీచర్స్ కాలనీలను 2014 పునర్విభజన ప్రకారం కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేశారు. ఈ మూడు గ్రామాలలో ఎన్నికలు నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోనల కృష్ణ, కొండా వినాయక్, గుమ్మిడి శ్రీనివాస్ అనే వ్యక్తులు ఈనెల 2న హైకోర్టులో రిట్ పిటిషన్ ఫైల్ చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చింది. ఈ మూడింటిని కలపకుండా పాత వార్డులు, పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని జస్టిస్ ఏవీ శేషసాయి తీర్పు వెలువరించారు. దీంతో ఇప్పటివరకు 50 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధమవుతున్న ఎన్నికల కమిషన్... ఇందులో రెండు డివిజన్లను మినహాయించి.. మిగిలిన 48 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణ జాప్యంపై హైకోర్టు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీని తీవ్రంగా మందలించింది.

మేయర్.. జనరల్ మహిళ...

కాకినాడ కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్లు ఖరారైనా.. గతంలో డివిజన్ల రిజర్వేషన్ల ప్రకారం మళ్లీ రిజర్వేషన్లు మారతాయి. మేయర్ పదవి జనరల్ మహిళకు రిజర్వు అయ్యే అవకాశం ఉంది. దీంతో టీడీపీ, వైసీపీ నాయకులు.. మేయర్ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేయాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు. టీడీపీ నుంచి గతంలో మేయర్ పదవిపై ఓ ప్రజాప్రతినిధి భార్య పోటీ చేయాలని తహతహలాడారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో టీడీపీ అధినాయకత్వం ఈ పదవికి ఎవరిని ఎంపిక చేస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది. జిల్లా మంత్రులు, కీలక నేతలు, కాకినాడ ఎమ్మెల్యేలు, ఎంపీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని మేయర్ అభ్యర్థిని ఎంపిక చేయనున్నారు. ఇక వైసీపీ నుంచి కూడా టీడీపీకి ధీటైన మహిళను, ఆర్థికంగా బలమైన కుటుంబం నుంచి ఎంపిక చేయాలని ఇప్పటికే కసరత్తు మొదలైంది.

నామినేషన్ల ప్రక్రియ యథాతథం..

ఈనెల 7వ తేదీ నుంచి 10 వరకు నామినేషన్ల ప్రక్రియ, 11న నామినేషన్ల స్క్రూటినీ యథావిధిగా ఉంటాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 16 వరకు ఉంటుంది. ఈనెల 29న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నిక జరుగుతుంది. సెప్టెంబరు 1వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. అదే రోజు ఫలితాలు విడుదల చేస్తారు.

20 నుంచి జిల్లాలో సమగ్ర రహదారి భద్రతా ఆడిట్ సర్వే

నెల రోజుల్లో పూర్తి..అక్టోబరు మొదటి వారంలో ప్రభుత్వానికి నివేదిక.. సర్వేలో భాగస్వాములుకానున్న ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు

దివాన్‌చెరువు :
జిల్లాలోని జాతీయ రహదారిపై సమగ్ర రహదారి భద్రతా ఆడిట్ సర్వేను ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహించేందుకు రవాణాశాఖ సన్నద్ధమవుతోంది. జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, వాటిని సరిదిద్దడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సర్వేలో జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలలో, విశ్వ విద్యాలయాలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులను, నిపుణులను, అధ్యాపకులతోపాటు జాతీయ రహదారులు, పోలీస్ శాఖల అధికార్లను కూడా రవాణాశాఖ భాగస్వామ్యులను చేస్తోంది. మన రాష్ట్ర ప్రభుత్వం రహదారి ప్రమాదాలను తగ్గించడం ద్వారా, ఈ ప్రమాదాలు బారిన పడి మృతి చెందే వారి సంఖ్య క్షతగాత్రుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గించాలని నిర్ణయించిన నేపథ్యంలో రవాణాశాఖ ఈ సర్వేకు సిద్ధమవుతోంది. ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలో అనగా ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకూ గల దాదాపు 300 కి.మీపై సమగ్ర రహదారి భద్రతా సర్వేను పూర్తి చేసి నివేదికను రూపొందించి తదుపరి చర్య నిమిత్తం ప్రభుత్వానికి సమర్పించారు. అనంతరం, తూర్పుగోదావరి జిల్లాలో రహదారి భద్రతా ఆడిట్ చేయడానికి నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇటీవల రహదారి భద్రతా ఆడిట్‌పై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు, యువ ఇంజనీర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంలోనే జిల్లాలో ఈనెల 20వ తేదీ నుంచి ఈ సర్వే ప్రారంభించి తుని నుంచి ఈతకోట వరకూ గల 175 కి.మీ మేర జాతీయ రహదారిని తనిఖీ చేస్తారు. ప్రమాదాలు తరచు జరిగే బ్లాక్‌స్పాట్స్‌ను కూడా ఈ బృందాలు సందర్శిస్తాయి. అలాగే రహదారి ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, లోపాలను గుర్తించడం వంటి కార్యక్రమాలు సర్వేలో భాగంగా నిర్వహిస్తారు. నెలరోజుల్లోగా అనగా సెప్టెంబరు 20వ తేదీ నాటికి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసి అనంతరం నివేదికను రూపొందించాలని కృత నిశ్చయంతో అధికార యంత్రాంగం వేగంగా కార్యక్రమం చేపడుతోంది. క్రమబద్ధమైన శాస్త్రీయ పద్ధతిలో ఆడిట్ నివేదికలను తయారు చేసి సెప్టెంబరు నెల చివరి వారంలో గాని, అక్టోబరు నెల మొదటి వారంలో గాని ప్రభుత్వానికి వాటిని అందజేయాలని అధికార్లు యోచిస్తున్నారు. ఇందులో భాగంగా రహదారి భద్రతా ఆడిట్ తొలి సమావేశాన్ని శనివారం రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నట్టు సమాచారం. ఈ సమావేశానికి జాతీయ రహదార్లు శాఖ, రవాణా శాఖ అధికారులతో పాటు ఇటీవల జరిగిన రహదారి భద్రతా ఆడిట్ వర్క్‌షాపునకు హాజరైన ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు కూడా హాజరవుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

ఎన్నికల బాధ్యత ఎవరికి..?

మొత్తం బాధ్యత ఇస్తే గెలిపిస్తానన్న శశిధర్

ద్వారంపూడికి ఇస్తే గెలుపు హామీ తీసుకోవాలని సూచన

కార్పొరేషన్ ఎన్నికలపై వైసీపీ తర్జనభర్జన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల బాధ్యత ఎవరికి అప్పగించాలన్న అంశంపై వైసీపీలో సందిగ్ధత నెలకొంది. కాకినాడ సిటీ అసెంబ్లీ సెగ్మెంట్‌కి ఇద్దరు కో-ఆర్డినేటర్లు ఉన్నారు. ముత్తా శశిధర్ ముందునుంచీ కో ఆర్డినేటర్‌గా ఉన్నా.. ఇటీవల ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిని మరో కో ఆర్డినేటర్‌గా నియమించారు. కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే వైసీపీ అధిష్ఠానం చంద్రశేఖరరెడ్డిని తాజాగా కోఆర్డినేటర్‌గా నియమించిందని ప్రచారం సాగుతోంది. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో మొత్తం డివిజన్లు తనకు అప్పగిస్తే ఎన్నికలలో గెలిపించి మీ వద్దకు వస్తానని ముత్తా శశిధర్ పార్టీ అధినేత జగన్‌కు చెప్పినట్టు సమాచారం. అంతేకానీ సగం తనకు, సగం చంద్రశేఖరరెడ్డికి బాధ్యతలు అప్పగిస్తే తాను బాధ్యతలు తీసుకోబోనని తేల్చి చెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. లేకపోతే చంద్రశేఖరరెడ్డికే పూర్తి బాధ్యతలు అప్పగించండి.. అంటూ తన అభిప్రాయాన్ని ఖరాఖండీగా చెప్పినట్టు శశిధర్ అనుచరవర్గంలో చర్చ సాగుతోంది. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో కోఆర్డినేటర్ల మధ్య సమన్వయం కోసం వైసీపీ నేతలు తర్జనభర్జన పడుతున్నారు. వార్డుల అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల బాధ్యతలు ఒక్కరికే అప్పగిస్తే.. మరో కోఆర్డినేటర్ ఎలా సహకరిస్తారు? అన్నదానిపై మీమాంస నెలకొంది. జగన్ కుటుంబంతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు సమాచారం. ముందు నుంచీ ఇన్‌ఛార్జిగా ఉంటే పార్టీలో వ్యతిరేకత వస్తుందన్న ఉద్దేశంతో ద్వారంపూడిని కాదని శశిధర్‌కి కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించినట్టు చెప్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు రెండేళ్ల ముందు కోఆర్డినేటర్ ఇవ్వడంలోనూ ఇదే కిటుకు ఉందంటున్నారు. కార్పొరేషన్ ఎన్నికల బాధ్యతలను ముత్తా శశిధర్‌కి అప్పగించినా.. అసెంబ్లీ ఎన్నికలలో మాత్రం ద్వారంపూడికే టికెట్ ఇస్తారని వైసీపీ కీలక నేతలు అభిప్రాయపడుతున్నారు. ఒకానొక సమయంలో ద్వారంపూడిని అనపర్తి పంపుతారని ప్రచారం జరిగింది. అనపర్తిలో వైసీపీ కోఆర్డినేటర్ సూర్యనారాయణరెడ్డి బలమైన అభ్యర్థిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అనపర్తి సీటు మార్చే ప్రశక్తి ఉండదని ఓ వైసీపీ నేత వ్యాఖ్యానించారు.

కార్పొరేషన్ ఎన్నికల బాధ్యతలు పూర్తిగా అప్పగించని పక్షంలో ఏం చేయాలన్నదానిపై ముత్తా శశిధర్ వర్గం ఇప్పటికే ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది. ద్వారంపూడి నాయకత్వాన్ని సమర్థించలేక వైసీపీకి వ్యతిరేకంగా పనిచేసే పరిస్థితి కూడా కన్పించడంలేదు. ఈ నేపథ్యంలో శశిధర్ మౌనంగా ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



కిర్లంపూడిలో పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ముద్రగడ

ముద్రగడను మరోసారి అడ్డుకున్న పోలీసులు

రంపచోడవరం ఆర్డీవోగా రామ్మోహన్



కలెక్టరేట్: రంపచోడవరం ఆర్డీవోగా ఎం.రామ్మోహన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిశారు. అనంతపురం జిల్లాలోని హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న రామ్మోహన్ బదిలీపై జిల్లాకు వచ్చారు. 2014-17 వరకు ఆ ప్రాజెక్టుకు భూ సేకరణ అధికారిగా పనిచేశారు. 2011-14 వరకు మూడేళ్ల పాటు చిత్తూరు జిల్లాలో ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానన్నారు. తొలిసారిగా జిల్లాలో ఆర్డీవోగా రంపచోడవరానికి రావడం ఆనందంగా ఉందన్నారు.

10న ప్రాజెక్ట్ స్థాయి మోనిటరింగ్ కమిటీ సమావేశం

రంపచోడవరం: కూనవరం, చింతూరు, వరరామచంద్రపురం, ఏటపాక మండలాల నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ అమలులో సందేహాలు నివృత్తికై జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం ఈనెల 10 తేదీన నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో ఎఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. కూనవరంలోని సాయి ప్రశాంత్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సమావేశం జరుపబడునని, ప్రాజెక్ట్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు హాజరు కావాలని ఆయన తెలిపారు.



దొంగల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రమేష్‌బాబు

దొరికిపోయారు

- ముగ్గురు తెలగపాము మహిళల అరెస్టు
- వివరాలు తెలిపిన తూర్పు మండల డీఎస్పీ రమేష్‌బాబు

రాజమహేంద్రవరం సిటీ: ఆటోల్లో పయనిస్తూ బంగారు వస్తువులు అపహరించుకుపోతున్న తెలగపాము వర్గానికి చెందిన ముగ్గురు మహిళలతో పాటు ఆటోడ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం బొమ్మూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తూర్పు మండల డీఎస్పీ రమేష్‌బాబు మాట్లాడారు. పశ్చిమ గోదావరి జిల్లా బ్రాహ్మణగూడేనికి చెందిన బోరా రాజ రాజేశ్వరి, అత్తతో కలిసి నిడదవోలులో ఒక ఆటోలో రాజమహేంద్రవరం బయలుదేరారన్నారు. అప్పటికే ఆటోలో ముగ్గురు మహిళలున్నారని డీఎస్పీ తెలిపారు. ధవళేశ్వరం సాయిబాబా ఆలయం వద్ద రాజేశ్వరి, ఆమె అత్త దిగి అక్కడ నుంచి పిడింగొయ్యి బంధువుల ఇంటికి వెళ్లారన్నారు. అక్కడికి వెళ్లాక రాజేశ్వరి హ్యాండ్‌బ్యాగ్ చూసుకోగా 8 కాసుల బంగారు ఆభరణాలు కనిపించలేదని, దీంతో ఆమె బొమ్మూరు పోలీసులను ఆశ్రయించారని ఆయన తెలిపారు. సీఐ నాగమోహన్‌రెడ్డి కేసు నమోదు చేసి సిబ్బందితో దర్యాప్తు చేపట్టారన్నారు. ఈనెల 1న రాజమహేంద్రవరంలోని కంబాలచెరువు సెంటర్ వద్ద ఆటోను అదుపులోకి తీసుకుని డ్రైవర్‌ను విచారించారన్నారు. ఈ దొంగతనాన్ని ఆటో డ్రైవర్‌తోపాటు గోకవరం సమీపంలోని తెలగపాము వర్గానికి చెందిన నాగళ్ల దుర్గ, కాకర్ల మరియమ్మ, కుమారి చేసినట్లు తేలిందన్నారు. దీంతో వారిని అరెస్టు చేసి వారి నుంచి 8 కాసుల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన పరిష్కరించిన సీఐ నాగమోహన్ రెడ్డి, ఎస్ఐ నాగబాబు, సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందిస్తారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పళ్లంరాజు

ప్రజాస్వామ్యానికి బీజేపీ తూట్లు

కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

కార్పొరేషన్: ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా కేంద్రం ప్రభుత్వం గుజరాత్, అసోంలలో వ్యవహరించిందని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు విమర్శించారు. శుక్రవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విదేశీ పర్యటనలలో ఫొటో షూట్‌లకు ఆసక్తి కనబరుస్తున్న మోదీ నిర్దిష్టమైన విధానాలపై చర్చలు జరిపిన దాఖలాలు లేవన్నారు. భారత్‌కు వచ్చిన చైనా ప్రధానితో ఊయలలో ఊగుతూ మోదీ ఫొటోలు దిగారు తప్ప అన్ని విషయాల్లో చైనా, భారత్‌కు అడ్డుతగులుతున్నారన్నారు. అమెరికా అధ్యక్షుడితో హెచ్1బీ వీసాలపై నిషేధం తొలగింపుపై ప్రస్తావించిన దాఖలాలు లేవన్నారు. నకిలీ కరెన్సీ, విద్రోహశక్తుల కార్యకలాపాలు అరికట్టడానికి పెద్ద నోట్లు రద్దు చేశామని ప్రకటించిన మోడీ ఏ మేరకు ఫలితం సాధించారో వెల్లడించలేదన్నారు. రాష్ట్రంలో టీడీపీ అన్ని విధాలా విఫలం చెందిందన్నారు. మిగిలిన రాష్ట్రాలతో ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తే దీనిని పక్కన పెట్టి పట్టిసీమ పనులు చేపట్టారన్నారు. వరద ప్రభావిత ముంపు ప్రాంతంలో రాజధాని నిర్మాణం సాగిస్తున్నారన్నారు. సమావేశంలో డీసీసీ పంతం నానాజీ, రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, పీసీసీ కార్యదర్శులు టి.విలియంహేరీ, తూము బన్ను నాయకులు మత్సా అప్పాజీ, మల్లిక్ జవ్వాద్ ఆలీ, ఆకుల వెంకటరమణ, బోనం భాస్కర్, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో సపక్‌తక్రా క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

సపక్‌తక్రా చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు

అమలాపురం టౌన్: రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల సపక్‌తక్రా చాంపియన్‌షిప్-2017 పోటీల్లో జిల్లా బాలుర జట్టు ప్రథమస్థానం సాధించి బంగారు పతకాలు దక్కించుకున్నట్టు అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంబాల చిట్టిబాబు, మునగాల మన్యం తెలిపారు. కర్నూలులో గతనెల జరిగిన పోటీల్లో జిల్లా జట్టు క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. ఫైనల్స్ పోటీల్లో జిల్లా జట్టు పశ్చిమగోదావరి జిల్లా బాలుర జట్టుపై 25-18, 22-25, 25-16 పాయింట్లతో విజయాన్ని దక్కించుకుంది. అంతకుముందు నెల్లూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల జట్లపై విజయం సాధించి ఫైనల్స్‌కు చేరినట్టు సపక్‌తక్రా ఎన్ఐఎస్ కోచ్ యాండ్ర గౌతమ్, మేనేజర్ కేతా సతీష్‌లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించిన జిల్లా జట్టు క్రీడాకారులైన కె.ప్రసాద్, పాటి సన్నీలు అక్టోబరులో హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే జూనియర్ బాలబాలికల చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారని మన్యం తెలిపారు. క్రీడాకారులను మున్సిపల్ ప్రతిపక్షనేత చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఈదరపల్లి సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టపర్తి మురళీకృష్ణ, వ్యాయామోపాధ్యాయులు పురుషోత్తం, ఉమ, బీటీ వర్మ, రమేష్, జె.వీరాస్వామిలు అభినందించారు.

మాదిగ మహాజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకట్రావు

కాకినాడ సిటీ: మాదిగ మహాజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆరుమళ్ల వెంకట్రావు నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు కేఎస్ మునిరత్నం, రాష్ట్ర అధ్యక్షుడు పలివెల సత్యానందం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం కాకినాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగల సంక్షేమం, హక్కులు, వర్గీకరణ అంశాలపై వెంకట్రావు మాట్లాడారు. మాదిగులకు, మాదిగ ఉప కులాలకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అమలులో ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. మాదిగల హక్కుల సాధనకు సంఘపరంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కులవృత్తి పథకాలను వృత్తిదారులకు కల్పించాలన్నారు. మాదిగలకు రావాల్సిన పథకాలకు సంబంధించిన వాటాలు జీవో నెం.25 ప్రకారం జనాభా నిష్పత్తి ప్రాతిపదికన కేటాయించాలన్నారు.

నేడు విలీన మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎటపాక: ఎటపాక 33 కేవీ లైన్ పరిధిలోని విలీన మండలాల్లోని నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధి గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎటపాక విద్యుత్ శాఖ ఏఈ వెంకట్రావ్ తెలిపారు. నెల్లిపాక, కూనవరం, సరివేల, చింతూరు సబ్‌స్టేషన్లలో ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ఈఅంతరాయానికి విలీన మండలాల ప్రజలు సహకరించాలని కోరారు.

'జగన్ తీరు మార్చుకోవాలి'

చింతూరు: సీఎం చంద్రబాబు నాయుడును ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్న జగన్, తన తీరు మార్చుకోవాలని చింతూరు జన్మభూమి కమిటీ సభ్యుడు పి.సాల్మన్‌రాజు సూచించారు. జగన్‌కు ప్రజాస్వామ్య విలువలు తెలియవన్నారు. జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్ తన తీరుమార్చుకోని పక్షంలో ప్రజలే ఆయనకు ప్రజాస్వామ్య పద్ధతిలో బుద్ధిచెబుతారన్నారు.

రంపచోడవరం ఆర్డీవోగా రామ్మోహన్



ఆర్డీవో రామ్మోహన్

రంపచోడవరం: రంపచోడవరం రెవెన్యూ డివిజన్ అధికారిగా ఎం.రామ్మోహన్ శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ హంద్రీనీవ సుజల స్రవంతి ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతుల నిర్వహించిన ఆయన ప్రభుత్వ ఆదేశాలతో రంపచోడవరం ఆర్డీవోగా నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లోని భూసమస్యలు, పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నూతన ఆర్డీవోను సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏవో సత్యనారాయణ, తహసీల్దార్లు పి.రామోజీ, మహమద్ యాస్మిన్, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యయత్నానికి పాల్పడిన శివ

మారేడుమిల్లి: కుటుంబ దగాదాలతో విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. మారేడుమిల్లి పంచాయతీ కొత్తకాలనీకి చెందిన చోడే శివప్రసాద్ కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల తరచూ తన కుటుంబంలో ఏర్పడుతున్న తగాదాలతో విసుగు చెంది అతడు ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారకస్థితిలో ఉన్న అతడిని కుటుంబ సభ్యులు 108లో స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. డాక్టర్ సృజన్ ప్రథమ చికిత్సచేసి, మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

భూమి కొనుగోలు పథకం ద్వారా
గిరిజనులకు భూ పంపిణీ
పీవో దినేష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: సబ్‌ప్లాన్ పరిధిలోని ప్రత్తిపాడు మండలం బురదకోట, కె.మిర్తివాడ, బాపన్నదొర గ్రామాల్లో భూమి కొనుగోలు పథకం ద్వారా సుమారు 93ఎకరాల భూమిని గిరిజనులకు పంపిణీకి చర్యలు చేపట్టినట్లు ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్‌లో బురదకోట, కె.మిర్తివాడ, బాపన్నదొర గ్రామాల గిరిజన లబ్ధిదారులతో పీవో సమావేశం నిర్వహించారు. భూమి కొనుగోలు పథకం ద్వారా భూయజమానుల నుంచి భూమిని కొనుగోలు చేసి ఇస్తామన్నారు. ఆయా భూములకు సంబంధించి భూ యజమానులు పూర్తి స్థాయిలో హాజరుకాక పోవడంతో మళ్లీ సమావేశం నిర్వహించి, అందరి సమక్షంలో పూర్తి స్థాయిలో నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భూయజమానులు ఎకరానికి 70 శాతం మేర విలువను వదులు కోవడానికి సిద్ధంగా వున్నారని, మిగిలిన 30శాతం నిధులు చెల్లించాల్సివుందన్నారు. ప్రత్తిపాడు మండల పరిధిలో చాలా వరకు భూములు ల్యాండ్ సీలింగ్‌లో భూయజమానులు, జమీందార్లు కోల్పోయారని, మిగిలిన భూములను స్వచ్ఛందంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. ఈతరహా విధానం ద్వారా తొలి దశలో బురదకోట, కె.మిర్తివాడ, బాపన్నదొర గ్రామాల గిరిజనులకు భూములు కొనుగోలుచేసి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెండో దశలో సబ్‌ప్లాన్ పరిధిలోని గిరిజన గ్రామాలైన దారమల్లాపురం, వేళంగిలో 200 ఎకరాలు, పెదమల్లాపురంలో 47 ఎకరాలు భూములు కొనుగోలుచేసి గిరిజనులకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భూముల కొనుగోలుకు 70:30, 60:40నిష్పత్తి విధానాలు రూపొందించామని, న్యాయ పరంగా గిరిజనులకు భూముల పంపిణీకి చర్యలు తీసుకొంటున్నట్టు ఆయన తెలిపారు. ఈభూముల్లో 80శాతం జీడి మామిడి తోటలు ఉండటంతో, గిరిజన లబ్ధిదారులను రైతు ఉత్పత్తిదారు సంఘాలుగా వెలుగు విభాగం ద్వారా ఏర్పాటుచేసి వారికి పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా రివాల్వింగ్ ఫండ్స్ సమకూర్చి సొమ్ములను తమ వాటా ధనంగా చెల్లించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని గిరిజన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. తొలి దశలో మూడు గ్రామాల్లో 135 మంది గిరిజన రైతులకు భూములు పంపిణీ చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీవో పీవీఎస్ నాయుడు, తహసీల్దారు నాగభూషణం, ఆయా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు బోర్‌వెల్ రిపేరింగ్‌పై శిక్షణ



బోర్‌వెల్ రిపేరుపై శిక్షణిస్తున్న దృశ్యం

అడ్డతీగల: లయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీ యువకులకు బోర్‌వెల్ రిపేరింగ్‌పై శిక్షణ ఇచ్చారు. మండలంలోని దాకోడు, ధాన్యంపాలెం, సోమ న్నపాలెం పంచాయతీలకు చెందిన తొమ్మిది మంది ఆదివాసీ యువకులకు బోర్‌వెల్ రిపేరింగ్‌లో మెళకువలు, బోర్‌వెల్ సమస్యలు, వాడి విడిభాగాలు, టూల్‌కిట్‌లోని పరికరాల గురించి ఎనిమిది రోజులు శిక్షణిచ్చారు. ఈసం దర్భంగా లయ సంస్థ కోఆర్డినేటర్ జి.బుల్లయ్య మాట్లాడుతూ పనుల కోసం వలస వెళ్లకుండా ఏజెన్సీలోనే ఉండి అనేక చేతి పనులు చేపట్టవచ్చన్నారు. పనుల కోసం వలస వెళ్లడం తగదన్నారు. గ్రామాల్లో యువతకు ఈశిక్షణ ద్వారా కొంత ఉపాధి కలుగుతుందన్నారు. బోరు రిపేరింగ్‌లో శిక్షణ పొందడం ద్వారా యువత సొంతంగా ఉపాధి పొందవచ్చన్నారు. ఏజెన్సీలో గొట్టపుబావుల మరమ్మతుల సమస్య చాలా ఎక్కువగా ఉందని, దానికి తగ్గట్టుగా మెకానిక్‌లు లేకపోవడం మరో సమస్య అన్నారు. దీనిని గుర్తించిన లయ సంస్థ ప్రత్యేకించి మూడు మండలాలకు చెందిన యువతను ఎంపికచేసి శిక్షణిచ్చామన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్‌గా గౌరీశంకర్, రిసోర్సు పర్సన్లు ఎం.సత్యనారాయణ వ్యవహరించారు. అనంతరం ఎనిమిది మంది బోర్‌మెకానిక్‌లకు లయ స్వచ్ఛంద సంస్థ ఉచితంగా బోర్‌రిపేరింగ్ టూల్‌కిట్లు అందించారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ



మొక్కలు నాటుతున్న ప్రత్యేకాధికారి వీరభద్రరావు

అడ్డతీగల: మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మండల ప్రత్యేకాధికారి బి.వీరభద్రరావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. దొరమామిడిలో చేపడుతున్న చెక్‌డ్యామ్ పనులు పరిశీలించారు. డి.భీమవరం పాఠశాలలో విద్యార్థులకు మెనూ ఏవిధంగా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థవంతమైనరీతిలో ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ పర్యటనలో భాగంగా వేటమామిడిలో ప్లాంటేషన్‌ను తనిఖీలు చేపట్టారు. అడ్డతీగల సీతారామరాజు కాలనీలో మొక్కలు పంపిణీలో పాల్గొని లబ్ధిదారులకు అందించిన మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌దొర, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు పాటిస్తేనే జాతి మనుగడ



ఆదివాసీ జెండా ఆవిష్కరిస్తున్న కుజా శ్రీను

ఎటపాక: మన్యంలోని ఆదివాసీలు సంస్కృతి, సంప్రదాయాలు పాటిస్తేనే ఆదివాసీ జాతి మనుగడ సాధ్యమవుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఎటపాకలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కస్తూర్బా పాఠశాల ఆవరణలో కుంజా శ్రీను ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈక్రమంలో విద్యార్థినులకు ఆదివాసీ చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. మన్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీను డిమాండ్ చేశారు. మన్యంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీల కోసం రూపొందించిన చట్టాలు, హక్కులు పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. అనంతరం శ్రీను విద్యార్థినులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో పండా రామకృష్ణ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, సంగీత, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ అందించాలి



ఎంఆర్ వ్యాక్సిన్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ చిన్నారావు

గంగవరం: తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లు సక్రమంగా అందించాలని తహసీల్దార్ చిన్నారావు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని లక్కొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందర్ని పూర్తి స్థాయిలో గుర్తించాలన్నారు. ప్రతీ ఒక్కరికీ వ్యాక్సిన్ అందించాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఆర్ఐ చిరంజీవిబాబు, హెచ్ఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి'



యండపల్లిలో గునపాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తీగల ప్రభ

గంగవరం: గిరిజనులు ఉపాధి కోసం గ్రామాలు వదిలి వలస వెళ్లకుండా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తీగల ప్రభ అన్నారు. శుక్రవారం యండపల్లిలో ఉపాధి హామీలో వందరోజులు పని పూర్తి చేసుకున్న కూలీలకు గునపాలు పంపిణీ చేశారు. గ్రామంలో 131 మందికి గునపాలు అందించారు. ఈసందర్భంగా ఎంపీపీ ప్రభ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అవసరమయ్యే మౌలిక వసతులను సమకూర్చుకోవచ్చని, భవిష్యత్‌లో రైతులకు అవసరమయ్యే చెరువులు, పంటకాలువలు ఏర్పాటు, పూడికతీతలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు బాపనమ్మ, పలువురు వార్డుసభ్యులు పాల్గొన్నారు.



నేడు సీపీఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రంపచోడవరం: ఏజెన్సీలో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పీఎంఆర్‌సీలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సీపీఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తోన్న ఔట్‌సోర్సింగ్ వర్కర్స్, పార్టీ కార్యకర్తలు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారన్నారు. తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తాన్ని అందుబాటులో వుంచాలనే ఉద్దేశ్యంతో శిబిరం ఏర్పాటు చేశామన్నారు.

ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్న జగన్

శీతంశెట్టి వెంకటేశ్వరరావు

రంపచోడవరం: వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన హోదాను విస్మరించి ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారని రంపచోడవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి శీతంశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై చంపినా తప్పులేదంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఫ్యాక్షన్ భావాలకు అద్దం పడుతుందన్నారు. జగన్ తన ఫ్యాక్షన్ కుటుంబ లక్షణాలను వదులుకోలేక పోతున్నారని, జగన్‌ను చిత్తుగా ఓడించకపోతే రాష్ట్రంలో ఫ్యాక్షన్ సంస్కృతి పెరిగిపోతుందన్నారు. జగన్ ముఖ్యమంత్రి పట్ల వ్యవహరించిన తీరు హేయనీయమన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలి

రంపచోడవరం: 9 మాసాల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలని రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయుడు టి.శివరామకృష్ణ అన్నారు. శుక్రవారం పాఠశాలలోని 272మంది పిల్లలకు వైద్యులు వై.శ్రీనివాస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌వీ వి.మాధవిరాణి, విద్యాకమిటీ చైర్మన్ విభద్రరావు, వైస్ చైర్మన్ పి.రమణి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ఎటపాక: సెప్టెంబర్‌లో విజయవాడలో నిర్వహించే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే ఏజెన్సీ అభ్యర్థులకు 30 రోజులు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు యువజన సర్వీసుల శాఖ, సెట్ రాజ్ (కాకినాడ) తెలిపారని ఎంపీడీవో రఘురామారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన రంపచోడవరం వైటీసీ గ్రౌండ్‌లో, సెప్టెంబర్ 6వ తేదీన డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం కాకినాడలో అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు 17 నుంచి 21 సంవత్సరాలు ఉండాలన్నారు. ఈఅవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రత్యేక పూజలు

వరరామచంద్రాపురం: మండలంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి పలు ఆలయాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి ఘనంగా పూజలు జరుగుపుకున్నారు.

ఏజెన్సీలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం



ఎటపాక మండలం గన్నవరంలోని శ్రీకాళికార్తికేయ ఆలయంలో మహిళల ప్రత్యేక పూజలు



డొంకరాయిలో బంగారం, నగదుతో లక్ష్మీదేవి అలంకరణ



మారేడుమిల్లిలో వరలక్ష్మి పూజ చేస్తున్న మహిళలు

ఎటపాక: సౌభాగ్యలక్ష్మీ....వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం మండలంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ పౌర్ణమికి ముందువచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గన్నవరంలోని శ్రీకాళి కార్తికేయ శివాలయం, రాయనపేట రామాలయం, పురుషోత్త పట్నం రామాలయం, తోటపల్లిలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సహస్ర నామాలు, లలితాసహస్ర నామాలు, విష్ణుపారాయణం, సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. తమ సౌభాగ్యం కలకాలం నిలవాలని, సిరి సంపదలు రావాలని పసుపు, కుంకుమ నూతన వస్త్రాలు, గాజులు అమ్మవారి చెంత ఉంచి భక్తితో పూజించి నైవేద్యాలు సమర్పించారు. ముత్తాయిదువులకు వాయినాలు ఇచ్చి వారి దీవెనలు పొందారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ఎట పాక మండల ధర్మ ప్రచారకులు కరి చిన్నశ్రీనివాసరావు, మండల కన్వీనర్ కుందూరు రామరెడ్డి, ఉపకన్వీనర్ రామశెట్టి వెంకన్న, మండపు శ్రీనివాసరావు, మాచినేని వెంకటేశ్వర రావు, కె.శ్రావణి, మాధవి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

వై.రామవరం: మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం ఘనంగా నిర్వహించారు. మహిళలంతా తమతమ ఇళ్లల్లో పూజాగదులు శుభ్రం చేసుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వరలక్ష్మీదేవి స్వర్ణరూపులను ధరించి మొక్కులు తీర్చుకున్నారు. పలు రకాల పిండివంటలు తయారుచేసుకుని వ్రతసంకల్పాన్ని ఆచరించారు. వరలక్ష్మి వ్రతమహోత్సవం సందర్భంగా మండలంలో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఘనంగా వరలక్ష్మి వ్రతం

అడ్డతీగల: అడ్డతీగలలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అమ్మవారికి ప్రీతికరమైన పిండి వంటలు, పండ్లు సమర్పించి భక్తితో వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకున్నారు. స్థానిక లలిత సత్సంఘ మండలి సభ్యులు సామూహిక సత్సంఘం స్థానిక కనక దుర్గాలయంలో నిర్వహించారు.

భక్తితో వరలక్ష్మి వ్రతం

మారేడుమిల్లి: సకల ఐశ్వర్యాలను ప్రసాదించే సిరులతల్లి వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాన్ని గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా గ్రామంలోని మహిళలు తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి పూజ ఆచరించి కుటుంబాలు సుఖ సంతోషాలు, సకల సంపదలతో వర్ధిల్లాలని తల్లిని వేడుకొన్నారు.

డొంకరాయిలో ఘనంగా వరలక్ష్మి వ్రతం

డొంకరాయి: వరలక్ష్మీవ్రతాన్ని డొంకరాయిలోని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు వారివారి ఇళ్లలో బంగారం, నగదుతో కళశాన్ని అలంకరించి కళశారాధన నిర్వహించారు. మహిళలు ఉపవాసంతో పిండివంటలు, పూలు, పండ్లతో లక్ష్మీపూజను నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా గ్రామంలోని కనకదుర్గా ఆలయానికి, మారెమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

మాతాశిశు మరణాల రేటును తగ్గించండి: పీవో

ప్రగతి పురోగతిపై పీవో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: మాతాశిశు మరణాల రేటును తగ్గించడానికి ముందస్తు చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ ఆదేశించారు. గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ద్వారా గ్రామాలకు పూర్తి స్థాయిలో తాగునీటి సరఫరా, పలు అంశాల ప్రగతి పురోగతిపై ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖల సమన్వయంతో పోషకాహార లోపాలు అరికట్టడం ద్వారా మాతాశిశు మరణాలు అరికట్టవచ్చన్నారు. సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ఈతరహా మరణాల రేటును తగ్గించవచ్చన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యాబోధన మెరుగుపర్చి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలని, గిరిజన విద్యార్థులందరూ ఉన్నత విద్యనభ్యసించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఏలేశ్వరం, గోకవరం ఆర్టీసీ మేనేజర్లకు సూచించారు. కార్యక్రమంలో అదనపు డీఎంఅండ్‌హెచ్‌వో ఎం.పవన్‌కుమార్, గిరిజన సంక్షేమ కార్యనిర్వాహక ఇంజనీరు పి.కె.నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ టీవీఎస్ రాంప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్లు వైఎస్ఎన్ మూర్తి, తమష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కొమరాపురంలో ఉచిత వైద్య శిబిరం



కళ్లజోళ్లు, మందులు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

రాజవొమ్మంగి: మండలంలోని వాతంగి పంచాయతీ కొమరాపురంలో రాజమహేంద్రవరం రామకృష్ణా మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన శిబిరంలో రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా కళ్లజోళ్లు, మందులు అందజేసినట్టు మిషన్ కార్యదర్శి స్వామీ కపాలిషానందజీ తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షుడు గణజాల తాతారావు, వాతంగి ఎంపీటీసీ సభ్యుడు మొండెం సీతామహాలక్ష్మి రోగులకు మందులు అందజేశారు. 150 రోగులకు వైద్యం అందించగా 60మంది గర్భిణులకు రక్త, నీరుడు పరీక్షలను డాక్టర్ ఎన్‌సీ పరాసర చేశారు. కార్యక్రమంలో మిషన్ సిబ్బంది, స్థానికులు కేటి రెడ్డి, చింతల దేవుడు, బుడిద ప్రసాద్, పండా అబ్బాయి, కోఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదివాసీ సంప్రదాయాలను పాఠ్యాంశాలల్లో చేర్చాలి



బాలురు ఆశ్రమ పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చింతూరు: ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలను పాఠ్యాంశాలల్లో చేర్చాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రచార కార్యదర్శి దుమ్మిరి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సింహాపురం బాలురు ఆశ్రమ పాఠశాలలో ఆదివాసీ జెండాను ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోడె నారాయణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా దుమ్మిరి సురేష్ మాట్లాడారు. ఆదివాసీ విద్యార్థులకు ఆదివాసీ చట్టాలు, హక్కులు, సంస్కృతిపై అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీ ఆదివాసీలకు విద్య, వైద్యం సక్రమంగా అందడం లేదన్నారు. ఈనెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ప్రతి ఆదివాసీ హాజరుకావాలని ఆయన కోరారు. ఆగస్టు తొమ్మిదో తేదీని సెలవు దినంగా ప్రకటించాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలన్నారు. మండల అధ్యక్షుడు కాక సీతారామయ్య, సహాయ కార్యదర్శి సోయం మహేష్, ముచ్చిక రవీంద్ర, పాఠశాల చైర్మన్ ముచ్చిక మల్లయ్య పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మృతదేహం

ఎటపాక: మండల పరిధిలో నెల్లిపాకలోని గోదావరి నది సమీపంలోని లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అతడు మృతి చెంది సుమారు మూడు రోజులు కావడంతో మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వేదజల్లుతోంది. ప్రమాదవశాత్తు గోదావరిలో పడి చనిపోయాడా, గోదావరిలో కొట్టుకొచ్చిందా అనేకోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఎస్ఐ నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిసినవారు 9177093339 ఈనెంబర్‌ను సంప్రదించాలన్నారు.

తీర ప్రాంతాల్లో తుఫాన్ షెల్టర్లు: చినరాజప్ప

పెద్దాపురం: సముద్ర తీర ప్రాంతాలలో 3 కోట్లతో తుఫాన్ షెల్టర్లు నిర్మిస్తున్నట్లు హోం, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి ఎన్.చినరాజప్ప అన్నారు. శుక్రవారం రామారావుపేటలోని సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో యువజన సంక్షేమ శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త అధ్వర్యంలో యువతీ యువకులకు నాలుగు రోజుల పాటు జరిగే ప్రకృతి వైపరీత్యాల నివారణకు సంబంధించిన శిక్షణా తరగతులకు రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్‌మెంట్ చైర్మన్ శివకుమార్ అధ్యక్షత వహించారు. చినరాజప్ప మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రజా నష్టం జరగకుండా ఉండేందుకు తుఫాన్ షెల్టర్లు నిర్మిస్తున్నామన్నారు. తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు డ్వాక్రా మహిళలతో ప్రజలకు నివాసం, ఆహారం అందుబాటులో ఉంచుతామన్నారు. ఇందులో భాగంగా తుఫాన్, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వచ్చినప్పుడు ప్రజలకు సేవలందించడానికి శిక్షణ ఇస్తారని చెప్పారు. నాలుగు రోజుల శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇస్తారన్నారు. ఆర్మీ, వైమానిక, నౌక ఉద్యోగాలకు ఇవి ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుత టెక్నాలజీలో తుఫాన్ వచ్చే ప్రాంతాలను, 20నిమిషాల ముందే పిడుగు పడే ప్రాంతాలను గుర్తించడం వంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బాలికలు ఇటువంటి శిక్షణా



మాట్లాడుతున్న హోం మంత్రి చినరాజప్ప

కార్యక్రమాలలో పాల్గొనేందుకుముందుకు వస్తున్నారని రాజప్ప తెలిపారు. మహిళా పోలీస్ ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్లు పాటించి అధిక సంఖ్యలో వారికి పోస్టులు ఇస్తామన్నారు. సెట్రాజ్ సీఈవో రమణ మాట్లాడుతూ యువజన సంక్షేమ శాఖ ద్వారా చదువుతున్న విద్యార్థులు, చదువు లేని వారికి ఇప్పటివరకు 8 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. యువజన సంక్షేమ శాఖకు ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందన్నారు. 5 కోట్లతో నిర్మించే యువ భవనంలో యువతీయువకులకు కంప్యూటర్, జిమ్, యోగాలపై శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు, మున్సిపల్ కమిషనర్ బిఆర్.శేషాద్రి, ఎంపీపీ జి.రమేష్, కౌన్సిలర్ ఏ.నాగమణి, రంది సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ త్సలికి సత్యభాస్కరరావు, హెచ్‌డీసీ చైర్మన్ బి.బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గాపీఠంలో సామూహిక కుంకుమ పూజలు

రాయవరం: మండలంలోని వాడవాడలా వరలక్ష్మీవ్రతాలు మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. వెదురుపాక విజయదుర్గాపీఠంలో అమ్మవారికి వేకువజామునుంచి పంచద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం వెండికవచ అలంకరణ జరిపి లక్ష అష్టోత్తరాలతో సామూహిక కుంకుమ పూజలు చేశారు. పీఠాధిపతి గాడ్ భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ వరలక్ష్మి వ్రతం ఆచరిస్తే సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, లక్ష్మీకటాక్షం లభిస్తాయన్నా రు. వాడవాడలా తమ ఇళ్ల వద్ద మహిళలతో వినాయకపూజ, గౌరీ పూజ, వరలక్ష్మి అమ్మవారికి అష్టోత్తర సహస్రనామాలతో సామూహిక కుంకుమ, పుష్పార్చనలు, నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన జరిపారు. అనంతరం పురోహితులు వరలక్ష్మి వ్రత కథ విశిష్టతను భక్తులకు వివరించారు. పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

తేనెటీగల దాడిలో వృద్ధుడికి గాయాలు

మారేడుమిల్లి: తేనెటీగలు దాడి చేసిన ఘటనలో వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని వేటుకూరుకు చెందిన కదల సంజీవరెడ్డి చేను పనికి వెళ్లి వస్తుండగా శుక్రవారం సాయంత్రం తేనెటీగలు దాడి చేసి గాయపరిచాయి. స్థానిక పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.


గాయపడిన సంజీవరెడ్డి

విద్యుదాఘాతానికి లైన్‌మన్ మృతి

ఐ.పోలవరం: విధి నిర్వహణలో ఉన్న లైన్‌మన్ విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. ఐ.పోలవరం మండలం కేశనకుర్రు గ్రామానికి చెందిన వెన్నా సూరిబాబు (35) శుక్రవారం ఈ ప్రమాదంలో మృతిచెందాడు. కేశనకుర్రులో ట్రాన్స్‌ఫార్మర్ మారుస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై సూరిబాబు మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించినట్లు ఎస్‌ఐ టి.క్రాంతికుమార్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయవరం: రాయవరం, పసలపూడి, చెల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని శుక్రవారం ఏఈ కె.రామచంద్రరావు తెలిపారు. సాంకేతిక మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చెల్లూరు, వెంటూరు, పసలపూడి, కూర్మాపురం, కురకాళ్లపల్లి గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు.

పురుగులమందు తాగి వృద్ధుడి మృతి

ఆత్రేయపురం: పురుగులమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన కళ్లం చంద్రయ్య(70) అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబ బాధలు తాళలేక శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పంటబోదెలోకి తిరగబడ్డ కారు: ముగ్గురికి గాయాలు


పంటబోదెలో తిరగబడ్డ కారు

రాజోలు: శివకోడు శ్మశానవాటిక సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన వి.దుర్గాప్రసాద్, లక్ష్మి, కిరణ్ మారుతీకారులో ఐ.పోలవరం మండలం మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయానికి దర్శనానికి వెళ్లారు. స్వామిని దర్శించుకుని మురమళ్ల నుంచి భీమవరానికి కారులో రాజోలు మీదుగా శివకోడు వెళ్తుండగా శ్మశానవాటిక వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా కారు బ్రేకులు పడకపోవడంతో జాతీయ రహదారి 216 పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి పంటబోదెలోకి తిరగబడింది. విద్యుత్‌స్తంభాన్ని వేగంగా కారు ఢీకొట్టడంతో ఒరిగిపోయి కరెంటు తీగలు తెగిపడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ట్రాఫిక్ స్తంభించింది. స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో ఆ ముగ్గురిని రాజోలు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజోలు: శివకోడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాటిపాకకు చెందిన దంగేటి ఏసురాజు(37) శుక్రవారం మృతిచెందినట్లు ఎస్‌ఐ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. చింతలపల్లి నుంచి శివకోడు మీదుగా పల్సర్ బైక్‌పై ఏసురాజు వస్తున్నాడు. శివకోడు కాపు కల్యాణమండపం సమీపానికి వచ్చేసరికి ఏసురాజును గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డుపక్కన పడిపోయాడు. ఏసురాజుకు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఏసురాజుది రోడ్డుప్రమాదం కాదని, ఎవరో హత్యచేసి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు ఏసురాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడు చిన్నాన్న ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని లక్ష్మణరావు తెలిపారు.


మృతుడు ఏసురాజు

రజాక్‌ను విచారిస్తున్న ప్రకాష్‌నగర్ పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ: ఒక ప్రైవేట్ చిట్‌ఫండ్, ఇన్సూరెన్సు కంపెనీ ఏజెంట్‌నంటూ రాజమహేంద్రవరంలో ఉద్యోగులు, వ్యాపారుల నుంచి లక్షలాది రూపాయలు వసూళ్లు చేసి మోసం చేసిన తుమ్మలావకు చెందిన రజాక్‌ని ప్రకాష్‌నగర్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. గతంలో రజాక్‌పై బాధితులు నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అప్పట్లో ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నాటకీయ పరిణామాల మధ్య రజాక్ అర్బన్ ఎస్పీ కార్యాలయం వద్ద పురుగులమందు తాగి తనను ఒక వ్యక్తి మోసం చేశాడని చెప్పాడు. అతడిని ఆస్పత్రికి తరలించారు. కోలుకున్నాకా నేరుగా కోర్టులో లొంగిపోయాడు. కోర్టు అనుమతి తీసుకున్న పోలీసులు నిందితుడు రజాక్‌ను శుక్రవారం కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టారు.

జగన్‌ను సమాజం నుంచి వెలివేయాలి

గుడా చైర్మన్ గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఒక సీనియర్ ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చిచంపాలని బహిరంగసభలో వ్యాఖ్యానించిన ప్రతిపక్షనేత జగన్‌ను ఈ సమాజం నుంచి వెలివేయాలని గుడా చైర్మన్ గన్నికృష్ణ అన్నారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గన్నికృష్ణ మాట్లాడుతూ నంద్యాల బహిరంగ సభలో ప్రతిపక్ష నేత జగన్ మాట్లాడిన తీరు అతడి స్వభావాన్ని బహిర్గతపరచిందని, కనీసం ప్రజాస్వామ్య విలువలు, పెద్దల పట్ల గౌరవం లేని ఇటువంటి ప్రతిపక్ష నేత మన రాష్ట్రంలో ఉండడం దౌర్భాగ్యమన్నారు. అలిపిరి ఘటన తరువాత ఆ తరహా హత్యాయత్నానికి కుట్ర జరుగుతుందనే అనుమానాలు జగన్ వ్యాఖ్యల వల్ల తమకు కలుగుతున్నాయన్నారు. జగన్‌పై వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వారితో


జగన్‌పై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

కుమ్మక్కై కుట్రలు పన్నడం, కులాలు, మతాలను రెచ్చగొట్టడం వంటివి చేస్తున్న జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ బెజవాడ రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ రెడ్డి మణి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు రొబ్బి విజయశేఖర్, లీగల్‌సెల్ నాయకులు రాచపల్లి ప్రసాద్, టీడీపీ నాయకులు అరిగెల బాబూ నాగేంద్రప్రసాద్, జాలా మదన్, కరుటూరి అభిషేక్, శెట్టి జగదీష్, గొరెల రమణ, మళ్ళా వెంకట్రాజు పాల్గొన్నారు.

మానసిక సమస్యల పరిష్కారంలో సైకాలజిస్టులకు నేడు శిక్షణ



దేవీచౌక్ (రాజమహేంద్రవరం): మానసిక సమస్యల పరిష్కారంపై సైకాలజిస్టులకు వృత్తి నైపుణ్యాలలో జాతీయ స్థాయి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నో కమలాకర్ తెలిపారు. శుక్రవారం మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించే ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సైకాలజిస్టులు కూడా పాల్గొంటారన్నారు. హైదరాబాద్ ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్య పరిశోధనాలయానికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ చెన్నంశెట్టి వెంకట సుబ్బయ్యతోపాటు తాను కూడా స్వయంగా సైకాలజిస్ట్‌లకు శిక్షణ ఇస్తానన్నారు. వివిధ రూపాల్లో ఎదురవుతున్న ఒత్తిడిల మూలంగా మానసిక సమస్యలకు గురవుతున్న ప్రజలకు ఏ విధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలో ఆచరణాత్మకంగా శిక్షణ నిర్వహిస్తామన్నారు. దీనికి సైకాలజీ, సెక్సాలజీ, సైకో థెరపీ, సైక్రియాట్రిక్ సోషల్ వర్క్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్, డిప్లొమా పూర్తి చేసినవారు, చేస్తున్నవారు కూడా హాజరు కావచ్చన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించే సంస్థ సేవకులకు కూడా ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనే అవకాశం ఇస్తామన్నారు. సంఘ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ వింజరపు జనార్దనం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌వీ రమణ, రాష్ట్ర కోశాధికారి తెలికిచర్ల సుధాకర్, జాతీయ కోశాధికారి నల్లిసన్ ఫైన్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారన్నారు. శిక్షణలో పాల్గొనాలనుకునే వారు హోటల్ ఐలాపురం, గాంధీనగర్ విజయవాడ, చిరునామాలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 93900 44031, 93900 44032 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

తీర ప్రాంతాల్లో తుఫాన్ షెల్టర్లు: చినరాజప్ప

పెద్దాపురం: సముద్ర తీర ప్రాంతాలలో 3 కోట్లతో తుఫాన్ షెల్టర్లు నిర్మిస్తున్నట్టు హోం, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి ఎన్.చినరాజప్ప అన్నారు. శుక్రవారం రామారావుపేటలోని సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో యువజన సంక్షేమ శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త అధ్వర్యంలో యువతీ యువకులకు నాలుగు రోజుల పాటు జరిగే ప్రకృతి వైపరీత్యాల నివారణకు సంబంధించిన శిక్షణా తరగతులకు రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్‌మెంట్ చైర్మన్ శివకుమార్ అధ్యక్షత వహించారు. చినరాజప్ప మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రజా నష్టం జరగకుండా ఉండేందుకు తుఫాన్ షెల్టర్లు నిర్మిస్తున్నామన్నారు. తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు డ్వాక్రా మహిళలతో ప్రజలకు నివాసం, ఆహారం అందుబాటులో ఉంచుతామన్నారు. ఇందులో భాగంగా తుఫాన్, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వచ్చినప్పుడు ప్రజలకు సేవలందించడానికి శిక్షణ ఇస్తారని చెప్పారు. నాలుగు రోజుల శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇస్తారన్నారు. ఆర్మీ, వైమానిక, నౌక ఉద్యోగాలకు ఇవి ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుత టెక్నాలజీలో తుఫాన్ వచ్చే ప్రాంతాలను, 20నిమిషాల ముందే పిడుగు పడే ప్రాంతాలను గుర్తించడం వంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బాలికలు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనేందుకుముందుకు వస్తున్నారని రాజప్ప తెలిపారు. మహిళా పోలీస్ ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్లు పాటించి అధిక సంఖ్యలో వారికి పోస్టులు ఇస్తామన్నారు. సెట్రాజ్ సీఈవో రమణ మాట్లాడుతూ యువజన సంక్షేమ శాఖ ద్వారా చదువుతున్న విద్యార్థులు, చదువు లేని వారికి ఇప్పటివరకు 8 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. యువజన సంక్షేమ శాఖకు ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందన్నారు. 5 కోట్లతో నిర్మించే యువ భవనంలో యువతీయువకులకు కంప్యూటర్, జిమ్, యోగాలపై శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు, మున్సిపల్ కమిషనర్ బిఆర్.శేషాద్రి, ఎంపీపీ జి.రమేష్, కౌన్సిలర్ ఏ.నాగమణి, రంది సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ తులికి సత్యభాస్కరరావు, హెచ్‌డీసీ చైర్మన్ బి.బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హోం మంత్రి చినరాజప్ప

విజయదుర్గాపీఠంలో సామూహిక కుంకుమ పూజలు

రాయవరం: మండలంలోని వాడవాడలా వరలక్ష్మీవ్రతాలు మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. వెదురుపాక విజయదుర్గాపీఠంలో అమ్మవారికి వేకువజామునుంచి పంచద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం వెండికవచ అలంకరణ జరిపి లక్ష అష్టోత్తరాలతో సామూహిక కుంకుమ పూజలు చేశారు. పీఠాధిపతి గాడ్ భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ వరలక్ష్మి వ్రతం ఆచరిస్తే సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, లక్ష్మీకటాక్షం లభిస్తాయన్నారు. వాడవాడలా తమ ఇళ్ల వద్ద మహిళలతో వినాయకపూజ, గౌరీ పూజ, వరలక్ష్మి అమ్మవారికి అష్టోత్తర సహస్రనామాలతో సామూహిక కుంకుమ, పుష్పార్చనలు, నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన జరిపారు. అనంతరం పురోహితులు వరలక్ష్మి వ్రత కథ విశిష్టతను భక్తులకు వివరించారు. పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

తేనెటీగల దాడిలో వృద్ధుడికి గాయాలు

మారేడుమిల్లి: తేనెటీగలు దాడి చేసిన ఘటనలో వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని వేటుకూరుకు చెందిన కదల సంజీవరెడ్డి చేను పనికి వెళ్లి వస్తుండగా శుక్రవారం సాయంత్రం తేనెటీగలు దాడి చేసి గాయపరిచాయి. స్థానిక పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.


గాయపడిన సంజీవరెడ్డి

విద్యుదాఘాతానికి లైన్‌మన్ మృతి

ఐ.పోలవరం: విధి నిర్వహణలో ఉన్న లైన్‌మన్ విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. ఐ.పోలవరం మండలం కేశనకుర్రు గ్రామానికి చెందిన వెన్నా సూరిబాబు (35) శుక్రవారం ఈ ప్రమాదంలో మృతిచెందాడు. కేశనకుర్రులో ట్రాన్స్‌ఫార్మర్ మారుస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై సూరిబాబు మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించినట్టు ఎస్ఐ టి.క్రాంతికుమార్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయవరం: రాయవరం, పసలపూడి, చెల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని శుక్రవారం ఏఈ కె.రామచంద్రరావు తెలిపారు. సాంకేతిక మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చెల్లూరు, వెంటూరు, పసలపూడి, కుర్మాపురం, కురకాళ్లపల్లి గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు.

పురుగులమందు తాగి వృద్ధుడి మృతి

ఆత్రేయపురం: పురుగులమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన కళ్లెం చంద్రయ్య(70) అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబ బాధలు తాళలేక శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రజాక్‌ను విచారిస్తున్న ప్రకాష్‌నగర్ పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ: ఒక ప్రైవేట్ చిట్‌ఫండ్, ఇన్సూరెన్సు కంపెనీ ఏజెంట్‌నంటూ రాజమహేంద్రవరంలో ఉద్యోగులు, వ్యాపారుల నుంచి లక్షలాది రూపాయలు వసూళ్లు చేసి మోసం చేసిన తుమ్మలావకు చెందిన రజాక్‌ని ప్రకాష్‌నగర్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. గతంలో రజాక్‌పై బాధితులు నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అప్పట్లో ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నాటకీయ పరిణామాల మధ్య రజాక్ అర్బన్ ఎస్పీ కార్యాలయం వద్ద పురుగులమందు తాగి తనను ఒక వ్యక్తి మోసం చేశాడని చెప్పాడు. అతడిని ఆస్పత్రికి తరలించారు. కోలుకున్నాకా నేరుగా కోర్టులో లొంగిపోయాడు. కోర్టు అనుమతి తీసుకున్న పోలీసులు నిందితుడు రజాక్‌ను శుక్రవారం కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టారు.

పంటబోదెలోకి తిరగబడ్డ కారు: ముగ్గురికి గాయాలు


పంటబోదెలో తిరగబడ్డ కారు

రాజోలు: శివకోడు శ్మశానవాటిక సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలైనట్టు స్థానికులు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన వి.దుర్గాప్రసాద్, లక్ష్మి, కిరణ్ మారుతీకారులో ఐ.పోలవరం మండలం మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయానికి దర్శనానికి వెళ్లారు. స్వామిని దర్శించుకుని మురమళ్ల నుంచి భీమవరానికి కారులో రాజోలు మీదుగా శివకోడు వెళ్తుండగా శ్మశానవాటిక వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా కారు బ్రేకులు పడకపోవడంతో జాతీయ రహదారి 216 పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి పంటబోదెలోకి తిరగబడింది. విద్యుత్‌స్తంభాన్ని వేగంగా కారు ఢీకొట్టడంతో ఒరిగిపోయి కరెంటు తీగలు తెగిపడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ట్రాఫిక్ స్తంభించింది. స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో ఆ ముగ్గురిని రాజోలు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజోలు: శివకోడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాటిపాకకు చెందిన దంగేటి ఏసురాజు(37) శుక్రవారం మృతిచెందినట్టు ఎస్ఐ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. చింతలపల్లి నుంచి శివకోడు మీదుగా పల్సర్ బైక్‌పై ఏసురాజు వస్తున్నాడు. శివకోడు కాపు కల్యాణమండపం సమీపానికి వచ్చేసరికి ఏసురాజును గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డుపక్కన పడిపోయాడు. ఏసురాజుకు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఏసురాజుది రోడ్డుప్రమాదం కాదని, ఎవరో హత్యచేసి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు ఏసురాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడు చిన్నాన్న ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని లక్ష్మణరావు తెలిపారు.


మృతుడు ఏసురాజు

జగన్‌ను సమాజం నుంచి వెలివేయాలి

గుడా చైర్మన్ గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఒక సీనియర్ ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలని బహిరంగసభలో వ్యాఖ్యానించిన ప్రతిపక్షనేత జగన్‌ను ఈ సమాజం నుంచి వెలివేయాలని గుడా చైర్మన్ గన్నికృష్ణ అన్నారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గన్నికృష్ణ మాట్లాడుతూ నంద్యాల బహిరంగ సభలో ప్రతిపక్ష నేత జగన్ మాట్లాడిన తీరు అతడి స్వభావాన్ని బహిర్గతపరచిందని, కనీసం ప్రజాస్వామ్య విలువలు, పెద్దల పట్ల గౌరవం లేని ఇటువంటి ప్రతిపక్ష నేత మన రాష్ట్రంలో ఉండడం దౌర్భాగ్యమన్నారు. అలిపిరి ఘటన తరువాత ఆ తరహా హత్యాయత్నానికి కుట్ర జరుగుతుందనే అనుమానాలు జగన్ వ్యాఖ్యల వల్ల తమకు కలుగుతున్నాయన్నారు. జగన్‌పై వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వారితో కుమ్మక్కై, కుట్రలు పన్నడం, కులాలు, మతాలను రెచ్చగొట్టడం వంటివి చేస్తున్న జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ బెజవాడ రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ రెడ్డి మణి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు రొబ్బి విజయశేఖర్, లీగల్‌సెల్ నాయకులు రాచపల్లి ప్రసాద్, టీడీపీ నాయకులు అరిగెల బాబూ నాగేంద్రప్రసాద్, జూలా మదన్, కరుటూరి అభిషేక్, శెట్టి జగదీష్, గొరెల రమణ, మళ్ళా వెంకట్రాజు పాల్గొన్నారు.


జగన్‌పై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

రేపు మానసిక సమస్యల పరిష్కారంలో సైకాలజిస్టులకు శిక్షణ



దేవీచౌక్ (రాజమహేంద్రవరం): మానసిక సమస్యల పరిష్కారంపై సైకాలజిస్టులకు వృత్తి నైపుణ్యాలలో జాతీయ స్థాయి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నో కమలాకర్ తెలిపారు. శుక్రవారం మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సైకాలజిస్టులు కూడా పాల్గొంటారన్నారు. హైదరాబాద్ ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్య పరిశోధనాలయానికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ చెన్నంశెట్టి వెంకట సుబ్బయ్యతోపాటు తాను కూడా స్వయంగా సైకాలజిస్ట్‌లకు శిక్షణ ఇస్తానన్నారు. వివిధ రూపాల్లో ఎదురవుతున్న ఒత్తిడిల మూలంగా మానసిక సమస్యలకు గురవుతున్న ప్రజలకు ఏ విధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలో ఆచరణాత్మకంగా శిక్షణ నిర్వహిస్తామన్నారు. దీనికి సైకాలజీ, సెక్సాలజీ, సైకో థెరపీ, సైక్రియాట్రిక్ సోషల్ వర్క్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్, డిప్లొమా పూర్తి చేసినవారు, చేస్తున్నవారు కూడా హాజరు కావచ్చన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించే సంస్థ సేవకులకు కూడా ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనే అవకాశం ఇస్తామన్నారు. సంఘ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ విజయరావు జనార్దనం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌వీ రమణ, రాష్ట్ర కోశాధికారి తెలికిచర్ల సుధాకర్, జాతీయ కోశాధికారి నల్లిసన్ షైన్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారన్నారు. శిక్షణలో పాల్గొనాలనుకునే వారు హోటల్ ఐలాపురం, గాంధీనగర్ విజయవాడ, చిరునామాలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 93900 44031, 93900 44032 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

ముద్రగడను మరోసారి అడ్డుకున్న పోలీసులు

కంచాలను గరిటెలతో మోగిస్తూ నిరసన ● సంఘీభావం తెలిపిన పలువురు నేతలు



కిర్లంపూడిలో కంచాలను గరిటెలతో కొడుతున్న ముద్రగడ

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం శుక్రవారం ఉదయం 9గంటలకు పాదయాత్ర ప్రారంభించి ఇంటి గేటు వద్దకు వచ్చేసరికి పోలీసులు మళ్లీ అడ్డుకున్నారు. ఓడీఎస్ రవి శంకర్‌రెడ్డి, ఏఎస్పీ నయీమ్ అప్పటికే ముద్రగడ ఇంటిగేటు ముందు సిబ్బందితో పహారాలో ఉండగా ముద్రగడను అడ్డుకుని పాదయాత్ర చేయడానికి అనుమతిలేదని చెప్పారు. ముద్రగడ పోలీసులతో మాట్లాడుతూ తాము పాదయాత్ర చేపట్టింది చంద్రబాబు ఆస్తులు దోచుకోవడానికి కాదని తమ కాపు జాతి కోసం పోరాటం చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రోడ్డెక్కితే అనుమతించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు 2014లోపాదయాత్ర చేశారు మరి ఆయన అనుమతులు తీసుకున్న కాపీలు ఇస్తే దాని ప్రకారం అనుమతులు తీసుకుంటామని ముద్రగడ చెప్పారు. పోలీసుల వద్ద నుంచి ఎటువంటి సమాధానాలు రాకపోవడంతో ముద్రగడ వెనుదిరిగి ఇంట్లోకి వెళ్లిపోయారు. అనంతరం కాపుల ఆకలికేకలు ప్రభుత్వానికి తెలిసేలా ఉదయం 11గంటలకు ముద్రగడ తన అనుచరులతో కలిసి కంచాలను గరిటెలతో మోగిస్తూ నిరసన తెలిపారు. మరోప్రక్క కిర్లంపూడి గ్రామంలో పోలీసు బందోబస్తు కొనసాగుతూనే ఉంది. పలువురు కోనసీమ కాపు నాయకులు ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో వచ్చి పాదయాత్రకు మద్దతు తెలపడంతో ముద్రగడ ఆనందం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అడుగుతున్నామే తప్ప గొంతెమ్మకోర్కెలు కోరడం లేదన్నారు. పాదయాత్రలో పాల్గొనేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధంగా ఉండాలని రిజర్వేషన్ సాధించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ముద్రగడ పిలుపునిచ్చారు.

మాజీ కేంద్రమంత్రి పళ్లంరాజు మద్దతు

కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను శుక్రవారం కేంద్ర మాజీమంత్రి ఎంఎం పళ్లంరాజు కలిసి నిరవధిక పాదయాత్రకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పళ్లంరాజు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ముద్రగడ నిరవధిక పాదయాత్రకు అనుమతివ్వకపోవడం సరైనది కాదని విమర్శించారు. చంద్రబాబు 2014ఎన్నికల్లో కాపులను బీసీల్లో చేరుస్తామని ఇచ్చిన హామీ మేరకు మాత్రమే చేయదలచిన పాదయాత్రను అడ్డుకోవడం సమంజసంగాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కాపు ఉద్యమానికి పూర్తి మద్దతు తెలుపుతుందని పళ్లంరాజు స్పష్టం చేశారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ, కాంగ్రెస్‌పార్టీ నేతలున్నారు.

పాదయాత్ర అడ్డుకోవడంతో మౌనదీక్ష

కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన ఛలో అమరావతి పాదయాత్రను శుక్రవారం కూడా అడ్డుకోవడంతో ముద్రగడ మౌనదీక్ష చేపట్టారు. ఆయనకు మద్దతివ్వడానికి వచ్చిన వారందరిని సైగలతో పలకరించారు.



తన నివాసంలో అనుచరులతో ముద్రగడ



అమలాపురంలో శుక్రవారం నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న కాపు నేతలు నల్లా విష్ణుమూర్తి, పవన్

కాపులను బీసీల్లో చేర్చడం తగదు

కలెక్టరేట్ వద్ద బీసీ నేతల నిరాహార దీక్ష



కలెక్టరేట్ వద్ద దీక్ష చేపట్టిన బీసీ ఉద్యమ నాయకులు


కలెక్టరేట్: కాపులను బీసీ జాబితాలో చేర్చవద్దంటూ బీసీ సంఘాల నేతలు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్ర బీసీ ఉద్యమ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావుతో పాటు రాష్ట్ర బీసీ జేఏసీ అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్, నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం కాపులను బీసీలో చేర్చే విషయంలో అనుమతులు ఇవ్వడంపై, బీసీలు ఆందోళన చేస్తుంటే దరఖాస్తు చేసుకున్నా అనుమతి ఇవ్వకపోవడంపై ద్వంద వైఖరి అనుసరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపులను బీసీ జాబితాలో చేరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అన్ని కులాల్లోను పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల మెజారిటీ ఓటర్లు గతఎన్నికల్లో ఓట్లు వేస్తేనే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. తద్వారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల సంక్షేమాన్ని సమాన ప్రాతిపదికన చూడకుండా కేవలం కాపు సామాజికవర్గానికి ప్రధాన పదవులు ఇవ్వడం, పెద్దపీట వేస్తూ రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వ నేతలు ప్రకటనలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాపులను బీసీ జాబితాలో చేరిస్తే బీసీ వర్గాలకు చెందిన పేదవారు అన్యాయం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు అన్యాయం జరగకుండా కాపులను బీసీ జాబితాలోకి చేరుస్తామని చేస్తున్న ప్రకటనలపై స్పష్టత ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు.

మామ చేతిలో హతం



హత్యకు గురైన సత్యనారాయణ

కోటనందూరు: అల్లుడుని హత్యచేసిన మామ ఉదంతం కోటనందూరు మండలం కేఏ మల్లవరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో సింగంపల్లి బుల్లబ్బాయి ఇంట్లో అల్లుడు అడిగర్ల సత్యనారాయణ నివాసం ఉంటున్నాడు. సత్యనారాయణ టైలరింగ్ చేసుకుంటూ సంపాదించిన డబ్బులతో తరుచు మద్యం సేవించి భార్య, మామ, పిల్లలను వేదిస్తున్నాడు. మద్యానికి బానిసై నిత్యం వేదిస్తున్న నేపథ్యంలో గురువారం కూడా మద్యానికి డబ్బులు ఇవ్వమని చితకబాదడంతో మామ విసుగెత్తి పోయాడు. శుక్రవారం ఉదయం మద్యం తాగి పడుకున్న సత్యనారాయణ(75)ను అదునుచూసి బాధ నుంచి విముక్తి పొందాలనే ఉద్దేశ్యంతో మామ బుల్లబ్బాయి ఇంట్లో ఉన్న కత్తితో దాడిచేశాడు. దీంతో అల్లుడు సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. సత్యనారాయణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీఆర్‌ఏ లక్ష్మి ఫిర్యాదు మేరకు సీఐ చెన్నకేశవరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎస్ఐ బి.శంకర్‌రావు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.



ప్రతిభకు కొలమానం

● కాకినాడకు జిమ్నాస్టిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, జూడో అకాడమీలు మంజూరు

● నేడు, రేపు జిల్లా క్రీడామైదానంలో రాష్ట్రస్థాయి అకాడమీలకు ఎంపికలు

కాకినాడ స్పోర్ట్స్

ఎంత ఖరీదైన వజ్రమైనా దొరికినప్పుడు రాయిలాగే కనిపిస్తుంది.దానిని గుర్తించి సానబట్టినప్పుడే అందరి దృష్టినీ ఆకర్షించి విలువైన వస్తువుగా మారుతుంది. అలాగే క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహాన్ని అందించి సానబట్టినప్పుడే మేటి క్రీడాకారులుగా తయారవుతారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణిస్తారు. రాష్ట్ర క్రీడల విభాగం శాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఇప్పుడు అదే పనిలో నిమగ్నమయింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి అకాడమీలను ఏర్పాటుచేసి విద్య, వసతితో కూడిన శిక్షణ అందించి మేటి క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ఈ అకాడమీల ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా కాకినాడలోని జిల్లా క్రీడా మైదానానికి జిమ్నాస్టిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, జూడో అకాడమీలు మంజూరయ్యాయి. వీటిలో ప్రవేశాలకు జిల్లాస్థాయిలో ఆయా జిల్లాలలో ఎంపికలు ఇప్పటికే పూర్తయ్యాయి. రాష్ట్రస్థాయి ఎంపికలు శనివారం, ఆదివారాల్లో కాకినాడలో నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులను గుర్తించడం కోసం కొన్ని బ్యాటరీ పరీక్షలు నిర్వహిస్తారు. నెల్లూరులో ప్రారంభం కానున్న అథ్లెటిక్స్ అకాడమీ ఎంపికలు కూడా కాకినాడ జిల్లా క్రీడా మైదానంలోనే జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 139 మంది హాజరుకానున్నారు. బ్యాటరీ పరీక్షల్లో వీరు చూపిన ప్రతిభ ఆధారంగా ఒక్కో క్రీడా విభాగంలో 20 మంది చొప్పున మొత్తం 80 మందిని నూతనంగా ఏర్పాటు కానున్న అకాడమీలకు ఎంపిక చేయనున్నారు. వివరాలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) సయ్యద్‌సాహెబ్ శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.





ఎంపికలు జరిగేదిలా....

శనివారం ఉదయం రిజిస్ట్రేషన్ చేసి మెడికల్ పరీక్షలు నిర్వహించి వయసు ధ్రువీకరణ పత్రాలను సరిచూస్తారు. తర్వాత ఎత్తు,బరువు కొలుస్తారు. మధ్యాహ్నం 30 మీటర్ల పరుగు, వెర్టికల్ జంప్, 6 ఇంటు 10 షటిల్ రన్, మినీ బాస్కెట్‌బాల్ త్రో, 800మీటర్ల పరుగు నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం, మధ్యాహ్నం స్కిల్ టెస్ట్, ఫిజియోలాజికల్,త్రోపోమెట్రికల్, యాప్టిట్యూడ్ పరీక్షలు ఉంటాయి.

స్కోర్స్ వివరాలు

దేహదారుఢ్యానికి 6 పాయింట్లు, సంబంధిత ఆటకు, సామర్థ్యపరీక్షకు 15, ఆటలో ప్రత్యేక నైపుణ్యానికి 9 పాయింట్లుకు కలిపి మొత్తం 30 పాయింట్లకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో దేహ ధారుడ్యానికి కనీసం 3, ఆటకు 9, ప్రత్యేక నైపుణ్యంలో 3 కలిపి మొత్తం కనీసం 15 పాయింట్లు సాధించిన వారిని అర్హులుగా అకాడమీలకు ఎంపిక చేస్తారు. ఇందులో దేహధారుఢ్యం, ఆట పరీక్షల్లో అందరూ తప్పనిసరిగా పాల్గొనాల్సిందే.

30 మీటర్ల పరుగు (ఫ్లైయింగ్ స్టార్ట్).. క్రీడాకారుని వేగం కొలిచేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. వీటి నిర్వహణకు ఎలక్ట్రానిక్ స్టాప్‌వాచ్, ఫ్లాగ్‌పోల్, మెజరింగ్ టేప్, జారుగా లేని మైదానం అవసరం. ఈ పరీక్షలో పాల్గొనే క్రీడాకారులు స్పైక్ బూట్లు వాడరాదు. 30 మీటర్ల దూరం పరుగులో క్రీడాకారుడు గమ్యం చేరుకున్న సమయాన్ని స్టాప్ వాచ్ ద్వారా కొలిచి మొదటి 3 స్థానాలకు ఎంపిక చేస్తారు.

వెర్టికల్ జంప్ పరీక్ష... అరికాళ్లలో బలాన్ని కొలిచేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. మెజరింగ్ టేప్, బెంచ్, చైర్, చాక్ పౌడర్, డస్టర్ ఈ పరీక్షకు అవసరమైన సామగ్రి. క్రీడాకారుడు గోడ పక్కన వర్టికల్ పొజిషన్‌లో ఉండి చేయి చాపి గోడ మీద గీసిన మార్కింగ్‌ను తాకడానికి ప్రయత్నిస్తాడు. మూడు జంప్‌లలో అత్యధికంగా ఏమార్కును తాకితే దానిని క్రీడాకారుని సామర్థ్యంగా గుర్తిస్తారు.

6 ఇంటు 10 మీటర్ల షటిల్ రన్ పరీక్ష

అథ్లెట్ సామర్థ్యం కొలవడానికి ఈ పరీక్ష నిర్వహిస్తారు. స్టాప్‌వాచ్, లైమ్‌పౌడర్ అవసరమైన సామగ్రి. క్రీడాకారుడు ప్రారంభ లైన్ నుంచి పరుగెత్తి అవతలవైపు లైన్‌ను చేతితో తాకి మరలా ప్రారంభ లైన్‌కు చేరుకుంటాడు. ఇలా 5-6సార్లు చేస్తాడు.ఇందులో తక్కువ సమయంలో రన్ పూర్తి చేసిన సమయాన్ని బట్టి పాయింట్లు గుర్తిస్తారు.


బాల్‌త్రో పరీక్ష... క్రీడాకారుని నడుం, ఛాతీ భాగంలో సామర్థ్యాన్ని కొలుస్తారు. మినీ బాస్కెట్‌బాల్, మెజరింగ్ టేప్, వన్ మీటర్ డయామీటర్ సర్కిల్ అవసరం. దీనిలో క్రీడాకారుడు సర్కిల్‌లో మధ్యలో కూర్చుని రెండుకాళ్లు చాచి రెండు చేతులతో బంతి పట్టుకుని కూర్చునే విసురుతాడు. సర్కిల్ సెంటర్ నుంచి హారిజంటల్‌గా బంతి చేరిన దూరం టేపుతో కొలిచి పాయింట్లు కేటాయిస్తారు.

800 మీటర్ల పరుగు పరీక్ష... ఈ పరీక్షలో క్రీడాకారుని మొత్తం సామర్థ్యం కొలుస్తారు. 400 మీటర్ల ట్రాక్, స్టాప్ వాచ్, విజిల్ అవసరం. 400 మీటర్ల ట్రాక్‌లో రెండు రౌండ్లు క్రీడాకారుడు ఒక్కడే పరిగెత్తుతాడు. రెండు రౌండ్లు పూర్తిచేసిన సమయాన్ని గుర్తించి పాయింట్లు కేటాయిస్తారు. వీటితో పాటు అథ్లెటిక్స్‌లో స్ప్రింట్స్, హర్డిల్స్, రిలే, మిడిల్ లాంగ్ డిస్టెన్స్, జంప్స్, త్రోస్, కంబైన్డ్ ఈవెంట్స్, రేస్ వాకింగ్‌లో ప్రత్యేక నైపుణ్యం పరీక్షలు నిర్వహిస్తారు.

జిమ్నాసిక్స్ విభాగంలో... 20 మీటర్ల స్ప్రింట్, మోడిఫైడ్ పులప్స్, సపోర్ట్ డిప్, హోల్డ్‌ఇన్ హ్యాండ్‌స్టాండ్, ఫ్లెక్సాన్ లెగ్ అప్ ఆన్ అప్పర్‌బాడీ, బ్రిడ్జప్, స్ప్లి సిట్ పరీక్షలు నిర్వహిస్తారు.

జూడో విభాగంలో... రోలింగ్ బోత్ సైడ్స్, రోలింగ్ విత్ స్ట్రెచ్ బోత్‌సైడ్, కార్ట్‌వీల్ రెండువైపులా, హ్యాండ్‌స్టాండ్ రోల్ రెండువైపులా, మైమ్యాన్‌రీ యూకేమీ, యుకోయూకేమీ పరీక్షలు నిర్వహిస్తారు. దీంతో పాటు కంబైన్డ్ టెక్నిక్, మ్యాట్ పరీక్షలు నిర్వహిస్తారు.

వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో... ఫ్రంట్ ప్రెస్, బ్యాక్ స్క్వాడ్, డెట్‌లిఫ్ట్ పరీక్షలు 44 కిలోల బరువు నుంచి 75 కిలోలు పైబడిన విభాగంలో నిర్వహిస్తారు.



మండపేటలో..



కాకినాడ బాల త్రిపుర సుందరీ అమ్మవారి దేవాలయం



రామచంద్రపురంలో..

ఓం వరలక్ష్మీ.. నమోస్తుతే!

జిల్లాలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు..ఆలయాలు కిటకిట



అమ్మా! కరుణగల తల్లివి.. మమ్మల్ని దీవించు (కాకినాడలో)




బంగారు చీరలో బాల త్రిపుర సుందరీ అమ్మవారు

కరెన్సీతో (అమ్మవారు) కళకళ



ధవళేశ్వరంలో..




ఏలేశ్వరంలో వాసవీ మాత ఆలయంలో..



అనపర్తి ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో...




కరపలో రూ.500 నోట్లతో అమ్మవారికి అలంకరణ



కడియంలో..



రాయవరం వెదురుపాక విజయదుర్గ అమ్మవారు



అన్నవరంలో వనదుర్గ (సరస్వతీదేవి అలంకరణలో)



మండపేట బూరుగుంట మహాలక్ష్మి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారు



గృహలక్ష్మి

ఏజెన్సీ అడ్డతీగలలో ఒక ఇంట్లో ప్రత్యేక అలంకరణ



అంతర్వేది నరసింహస్వామి ఆలయంలో వ్రతాలు



సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో వాయినాలు ఇచ్చుకుంటున్న మహిళలు



రాజమహేంద్రవరం వేంకటేశ్వరనగర్‌లో మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం



బిక్కవోలు గోలింగేశ్వరస్వామి ఆలయంలో వ్రతాలు





పిఠాపురం పాదగయ క్షేత్రంలో రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లు



పాదగయకు.. వరలక్ష్మీ శోభ

పిఠాపురం: పట్టణంలో పాదగయ క్షేత్రానికి వరలక్ష్మి శోభ చేకూరింది. తెల్లవారుజాము నుంచి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు పూజలు నిర్వహించారు. దక్షిణకాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వర స్వామి సన్నిధిలో వెలసిన రాజారాజేశ్వరీదేవి, అష్టాదశ శక్తిపీఠాల్లో దశమశక్తి పీఠాధిపతి అయిన పుర్హూతికాఅమ్మవార్ల ఆలయాలు శుక్రవారం వరలక్ష్మి వత్ర పూజల సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు అత్యంత పవిత్రంగా వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. వ్రతాన్ని ఆచరించే భక్తులు పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఇళ్ల వద్ద వ్రతాలు ఆచరించే వారు స్నానాలు చేసి తిరిగి గృహాలకు వెళ్లారు. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. రాజరాజేశ్వరీదేవి, పుర్హూతికాఅమ్మవార్లకు కుంకుమపూజలు, ప్రత్యేక అర్చనలు జరిగాయి. పుష్పార్చన చేశారు. రాత్రి వరకూ భక్తుల రద్దీ కొనసాగింది. పాదగయకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలుగకుండా ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, ఈవో చందక దారబాబుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

11న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

పాదగయ క్షేత్రంలో ఈనెల 11న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఆలయ ధర్మకర్తల మండలి, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2,100 మంది మహిళలకు వ్రతాల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. మూడు బ్యాచ్‌లుగా వ్రతాలు నిర్వహిస్తారు. ఇందుకు ముందురోజు అంటే 10వ తేదీ మధ్యాహ్నం నుంచి బార్ కోడెడ్ టోకెన్లు జారీ చేయనున్నారు.



పిఠాపురం పాదగయ క్షేత్రంలో వరలక్ష్మి వ్రతపూజలు

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special


1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
   ఎ) EHWYST బి) WEYHTS
   సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
   ఎ) LHLEQK బి) LQLKHE
   సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
   ఎ) GZOGMV బి) GMVOZG
   సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
   ఎ) IPPQT బి) IPTQP
   సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
   ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
   ఎ) CHUSPNL బి) HNCPLHU
   సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
   ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
   ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
   ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
   ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు
11. 6, 7, 16, 51, ---------
   ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
   ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
   ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
   ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
   ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
   ఎ) abbcdd బి) adbcbd
   సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
   ఎ) cbaab బి) aabbc
   సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
   ఎ) bcdbcc బి) bbcccd
   సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
   అన్ని రాష్ట్రాలు దేశాలు
   సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
   2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
   3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
   4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
   ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
   సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
   కొన్ని నిమిషాలు గంటలు
   సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
   2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
   3. కొన్ని గంటలు నిమిషాలు
   4. అన్ని సెకన్లు గంటలు
   ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
   సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు
21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



   ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



   ఎ) 8 బి) 9 సి) 10 డి) 11


23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి

23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
   ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
   సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) A మామగారు C బి) D భర్త C
   సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) A కోడలు C బి) C భార్య B
   సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
   సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) D కోడలు B బి) C అత్తగారు A
   సి) C తండ్రి D డి) D తండ్రి C
31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
   ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
   1. Honey 2. Heart 3. Home
   4. Health 5. Help
   ఎ) Help బి) Home
   సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
   ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
   ఎ) JaNuaRy బి)JANuary
   సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
   ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
   ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



   ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
   ఎ) నవంబరు బి) అక్టోబరు
   సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ 2) సి 3) బి 4) సి 5) ఎ 6) సి 7) ఎ 8) సి 9) ఎ 10) బి 11) ఎ 12) బి 13) ఎ 14) బి 15) సి 16) బి 17) ఎ 18) సి 19) ఎ 20) సి 21) బి 22) బి 23) డి 24) సి 25) బి 26) ఎ 27) సి 28) ఎ 29) సి 30) ఎ 31) బి 32) బి 33) సి 34) ఎ 35) బి 36) సి 37) బి 38) డి 39) సి 40) ఎ 41) బి 42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థొరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా

7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిటాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు

26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101.5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా

35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపోడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డెవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుగాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
1) ఎ	9) సి	18) ఎ	28) ఎ	38) డి	48) డి
2) డి	10) ఎ	19) సి	29) సి	39) బి	49) డి
3) సి	11) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
4) డి	12) బి	21) బి	31) బి	41) బి	51) డి
5) బి	13) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
6) బి	14) బి	23) డి	33) బి	43) సి	53) డి
7) ఎ	15) ఎ	24) సి	34) సి	44) ఎ	54) ఎ
8) బి	16) సి	25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

హౌసింగ్ గ్రామసభలు

ప్రత్తిపాడు: గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు శుక్రవారం మండలంలోని పెదశంకర్లపూడి, చినశంకర్లపూడి, లంపకలోవ, బవురువాక గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీడీవో వి.రామకృష్ణ, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభల్లో ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం లబ్ధిదారుల ఎంపిక అవగాహన సదస్సులు నిర్వహించి పథకం లక్ష్యాలు వివరించారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదలకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమలు అమలు చేస్తున్నదని వాటిని పేద వర్గాలు వాటిని ఉపయోగించుకుని లబ్ధిపొందాలన్నారు.



పళ్లంరాజును కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రత్తిపాడు: కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజును శుక్రవారం ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభంను కలిసేందుకు వచ్చిన ఆయన్ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్నాలకోట శ్రీను ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిశార. ప్రత్తిపాడు ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పళ్లంరాజు దృష్టికి వారు తెచ్చారు.



రౌతులపూడిలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



ప్రత్తిపాడులో ఆలయం వద్ద బారులుతీరిన మహిళలు



ఏలేశ్వరం వాసవీ మాత ఆలయంలో కుంకుమ పూజలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

రౌతులపూడి: మండల గ్రామాల్లో శ్రావణ మాసం సందడి నెలకొంది. రెండో శుక్రవారం కావడంతో రౌతులపూడి దుర్గాదేవి ఆలయానికి బారిగా భక్తులు చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. చాలామంది మహిళలు గృహాల్లోనే పూజలు నిర్వహించుకున్నారు. దుర్గాదేవి అమ్మవారి ఆలయాల్లో ఉదయం సాయంత్రం ఆలయ ఆవరణలో కుంకుమపూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా శ్రీనివా సావర్తక సంఘం సభ్యులు ఏర్పాట్లు చేశారు.

ప్రత్తిపాడు: మండలంలో శ్రావణ శుక్రవారాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రత్తిపాడు, ధర్మవరం, ఏలూరు, శరభవరం తదితర గ్రామాల్లోని కనకదుర్గమ్మ ఆలయాలతో పాటు అష్టలక్ష్మి ఆలయాలు కిటకిటలాడాయి.

ఏలేశ్వరం: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద వాసవీ ప్లాటినం కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు, వరలక్ష్మిదేవీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. లింగంపర్తి గ్రామంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, పట్టణంలోని తోటవీధి, నర్సీపట్నంరోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్సు, యర్రవరం ధనలక్ష్మి, దుర్గాదేవి ఆలయాలు వద్ద తెల్లవారుజాము నుంచే కిటకిటలాడాయి. ఈ సందర్భంగా విశేషార్చనలు, లలిత, విష్ణు సహస్రనామ, దేవీ భాగవత పారాయణ పఠనాలు, భజనలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు.



సమావేశం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

జగన్‌కు మతి భ్రమించింది

శంఖవరం: ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడంపై టీడీపీ నాయకులు విరుచుకుపడ్డారు. జగన్‌కు మతి భ్రమించిందని అందువల్లే ఇలా మాట్లాడుతున్నారని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పర్వత రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్ అన్నారు. జగన్ మాటలు చూస్తుంటే ఆయన వెనుక సంఘ విద్రోహ శక్తులున్నాయని అనుమానం కలుగుతోందన్నారు. ఏలేశ్వరం వైస్ ఎంపీపీ కొప్పుల బాబ్జి పార్టీని వీడటం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త పర్వత రాజబాబు, జిల్లా కార్యదర్శి సూతి బూరయ్య, మాజీ ఎంపీపీ బి.ఈశ్వరావు, కర్రి సుబ్బారావు, రామారావు, పగడాల బాబ్జి, రాంబాబు పోలం చిన్న తదితరులు ఉన్నారు.



ప్రత్తిపాడులో కాపు ఉద్యమకారులను వెనక్కి పంపించి వేస్తున్న దృశ్యం



రౌతులపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలి

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో శుక్రవారం ర్యాలీగా వెళుతున్న కాపు ఉద్యమకారులను పోలీసులు వెనక్కి పంపించివేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన కాపు జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, చక్కపల్లి సత్తిబాబు తదితరులు బైక్ ర్యాలీగా ధర్మవరం నుంచి కిర్లంపూడి బయలుదేరారు. వీరు ర్యాలీని ప్రత్తిపాడు అంబేద్కర్ కళామందిర్ సెంటర్ వద్ద పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించివేశారు.

కొనసాగుతున్న బందోబస్తు: మండలంలో పోలీసు బందోబస్తు శుక్రవారం కూడా కొనసాగింది. ప్రత్తిపాడులోని అల్లూరి సీతారామరాజు, ఫారెస్టు చెక్‌పోస్టు, సంతోషిమాత, అంబేద్కర్ కళామందిర్ సెంటర్ వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ధర్మవరం గ్రామంలోని పలు సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు కొనసాగింది.

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో శుక్రవారం రాత్రి కాపు యువత ఆధ్వర్యంలో మహిళలు, కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా వీరు ఈర్యాలీ నిర్వహించారు. ధర్మవరం పురవీధుల గుండా ఈబీసీ కాలనీ వద్ద ఈ కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో ధర్మవరం కాపు జేఏసీ నాయకులు చక్కపల్లి సత్తిబాబు, జువ్వల చినబాబు, సానా నూకరాజు నాయుడు, మహిళలు పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలి

రౌతులపూడి: ములగపూడి గ్రామంలో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జేఏసీ మండల నాయకులు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్రకమంలో ఎన్. కూటన్న, మాచివెల్తి శివ, గాది సత్తిబాబు, టి.రమణ, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

చేతికి సంకెళ్లు ధరించి రాస్తారోకో

ఏలేశ్వరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఉద్యమానికి మద్దతుగా శుక్రవారం ఏలేశ్వరంలో కాపు సంఘాల నేతలు ఆందోళన చేపట్టారు. కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు గోపు వెంకట్రావు, మాజీ ఎంపీపీ, ముద్రగడ బావమరిది గొల్లపల్లి కాశీ తదితరుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాపు సంఘాల నేతలు ముందుగా పట్టణంలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో చిక్కాల లక్ష్మణరావు, వీరంరెడ్డి దొరబాబు, నిమ్మకాయల గంగరాజు, గోపు శ్రీనివాసరావు, అడ్డుకొండ తాతాజీ, పిడుగు క్రాంతికుమార్, దాడిశెట్టి చిన్న, రాయి చంటి, ముద్రగడ వీరేంద్ర, బాదం ఆనందకుమార్ తదితర కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో చేతికి సంకెళ్లు ధరించి రాస్తారోకో చేస్తున్న కాపు సంఘం నేతలు



కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పర్వత ప్రసాద్

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

శంఖవరం: వైసీపీ ముందస్తు ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పర్వత ప్రసాద్ కోరారు. శుక్రవారం మండలంలో బూత్ లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం అయ్యేలా కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్ర్యకమం లో కూనిశెట్టి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	గౌతమ్ నందా

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



ప్రత్తిపాడు ధర్మవరంలో కొవ్వొత్తుల ర్యాలీ దృశ్యం



ఏలేశ్వరంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు సంఘం నేతలు

జగన్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

గోకవరం: ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడికి వైసీపీ అధినేత జగన్ నుంచి ప్రాణహాని ఉందని భావిస్తూ టీడీపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీఎంను నడిరోడ్డుపై కాల్చి చంపినా ఫర్వాలేదని వ్యాఖ్యానించిన జగన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ పలువురు టీడీపీ నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి మరింత రక్షణ కల్పించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసినవారిలో టీడీపీ మండలాధ్యక్షుడు దొడ్డా విజయ్, నాయకులు మంగరాతి రాము, ఉంగరాల రాము, పోసిన ప్రసాద్ తదితరులు ఉన్నారు.



కొత్త కార్యవర్గం ఇదే..

ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక

జగ్గంపేట: స్థానిక ఆటో యూనియన్ ఓనర్స్, వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక శుక్రవారం జరిగింది. జగ్గంపేట-గోనేడ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో యూనియన్ గౌరవాధ్యక్షుడిగా ఎం.పవ న్ కుమార్, అధ్యక్షుడిగా కె.వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా కె.సుబ్బారావు, కార్యదర్శిగా పి.శ్రీను, సహాయకార్యదర్శిగా ఎం.ఆనంద్, కోశాధికారిగా ఎం.నాగు, కె.వీరబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె.వెంకన్న ఎన్నికయ్యారు. కార్యవర్గ నాయకులు మాట్లాడుతూ ఆటోవృత్తిపై చాలా మంది కార్మికులు బతుకుతున్నారని, వారందరికీ తాము పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు. పోలీసు నియమాలకు అనుగుణంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా నడుచుకుంటామన్నారు. ఆటో ముందుసీటులో ప్యాసింజర్లను ఎక్కించుకోకుండా ఆటోలు నడుపుతామన్నారు. అనంతరం కార్యవర్గ నాయకులను పలువురు అభినందించారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా: నవీన్‌కుమార్





నెహ్రూ ఫౌండేషన్‌కు చెక్కును అందిస్తున్న శివరామకృష్ణ, మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ నవీన్‌కుమార్

కిర్లంపూడి: జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తానని జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలెంలో ప్రభుత్వ పాఠశాలకు జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ ద్వారా బెంచీలు అందజేశారు. సర్పంచ్ ఆళ్ల వరలక్ష్మి అధ్యక్షతన జడ్పీటీసీ వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నవీన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలలు దీటుగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి ఎమ్మెల్యే నెహ్రూ అండదండలతో ఫౌండేషన్ ప్రారంభించామన్నారు. జగ్గంపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్తి స్థాయిలో, కిర్లంపూడిలో 70శాతం కల్పించామని పూర్తైన తరువాత గండేపల్లి మండలంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పాలెం గ్రామానికి చెందిన మజ్జూరి శివరామకృష్ణ కుటుంబీకులు రూ.50వేల చెక్కును జ్యోతుల ఫౌండేషన్‌కు అందించడం, సోమవరానికి చెందిన మంచికంటి శ్రీనివాస్ వికలాంగుల రాకపోకలు కోసం ఆటో ఏర్పాటుచేయడం హర్షణీయమ న్నారు. జడ్పీ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను సిమెంట్ రోడ్లుగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తాగునీటికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, జడ్పీ నిధులతో ఫిల్టర్‌వాటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కంచుమర్తి రామలక్ష్మిరాఘవ, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అనుకుల శ్రీకాంత్, ఆళ్ల నూకరాజు, టీడీపీ అధ్యక్షుడు చదరం చంటిబాబు, నీలం శ్రీను, పి.సూరిబాబు, పలికెల గంగరాజు, కుర్ల చినబాబు, తూము కుమార్, అడబాల సుబ్బారాయుడు తదితరులు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న చిత్రం

4వ రాష్ట్రస్థాయి ఒలింపిక్ గేమ్స్ ఖోఖోలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తాళ్ళరేవులో నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి ఒలింపిక్ గేమ్స్ ఖోఖో పోటీల్లో రన్నర్స్‌గా నిలిచారని ఆ సంస్థ వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎం.కిరణ్‌కుమార్, జి.వెంకటేష్, ఎన్.శివకుమార్, ఎం.దుర్గారావు, జి.దినేష్, జె.చైతన్య, ఎం.మణికంఠ గెలుపొందారన్నారు. ఎం.కిరణ్‌కుమార్, జి.వెంకటేష్, ఎం.దుర్గారావు ఈనెల 25 నుంచి 27వరకు మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని సతీష్‌రెడ్డి చెప్పారు. వారిని ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ టికె రామకృష్ణారావు, ప్రొఫెసర్ ఆదిరెడ్డి రమేష్ అభినందించారు.

అభివృద్ధి ఎక్కడ జరిగింది

ప్రశ్నించిన వైసీపీ మహిళా కార్యకర్తలు



ఆందోళన వ్యక్తం చేస్తున్న మహిళలు

గోకవరం: ఎక్కడా జరగని అభివృద్ధి జగ్గంపేట నియోజకవర్గంలో జరిగిందంటున్నారు.. ఏ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేశారో చూపించడంటూ వైసీపీకి చెందిన పలువురు మహిళా కార్యకర్తలు టీడీపీ నాయకులపై ధ్వజమెత్తారు. వైసీపీ జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీనువాస్‌ను టీడీపీ నాయకులు విమర్శించడాన్ని వారు ఖండించారు. గోకవరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ మహిళా కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వైసీపీ నుంచి నెగ్గి టీడీపీలో పదవులు అనుభవిస్తున్న సంగతి వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. టీడీపీలో సరైన నాయకుడు లేకే తమ పార్టీ నుంచి గెలిపొందిన నెహ్రూను అద్దెకు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ పాటి అభివృద్ధి జరిగిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలను పరిష్కరిస్తే మంచిదన్నారు. ఏళ్ళ తరబడి వాగ్దానాలు చేస్తున్న డిగ్రీ కళాశాల, అగ్నిమాపక కేంద్ర ఏర్పాటు, ప్రభుత్వాసుపత్రిలో 50 పడకలు వంటి సమస్యలపై అధికార పార్టీ నాయకులు దృష్టి సారించాలన్నారు. ఎన్నికలు వస్తే ఎవరు ఏ స్థాయి అనేది తెలిసిపోతుందని సవాల్ విసిరారు. టీడీపీ నాయకుల వలె తమ నాయకులు నమ్మినవారిని నట్టేటముంచి పార్టీలను ఫిరాయించి డబ్బులు దోచుకోవడం లేదని విమర్శించారు. ఏజెన్సీ టైగర్‌గా పిలవబడిన ముత్యాల రాయుడు తనయుడు ముత్యాల శ్రీనువాస్‌ను విమర్శించే స్థాయికి టీడీపీ నాయకుల ఇంకా రాలేదని వారు మండిపడ్డారు. సమావేశంలో ఏనుగపల్లి శుభలక్ష్మి, తేలు ఈశ్వరి, పెదపాటి బాపనమ్మ, మాదే కుమారి, మచ్చాలక్ష్మి, చిక్కుల గన్నిమ్మ, ఆండ్ర లక్ష్మి, ఏనుగుపల్లి వరలక్ష్మి, వల్లూరి అంజియ్య తదితరులు పాల్గొన్నారు.







కిర్లంపూడి, గండేపల్లిలో ప్రత్యేక పూజలు చేస్తున్న చిత్రాలు

ఘనంగా వరలక్ష్మి వ్రతం

జగ్గంపేట/గండేపల్లి/కిర్లంపూడి/గోకవరం: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని వరలక్ష్మిదేవి వ్రతాన్ని మహిళలు ఘనంగా చేసుకున్నారు. ముగ్గులు, తోరణాలతో ఇళ్లను అలంకరించుకున్నారు. పువ్వులు, పండ్లు ఇతర వస్తువులు, రూపు, చీర కొనుగోలుచేసి అమ్మవారి వ్రతాన్ని ఆచరించారు. పిండివంటలు వండి వైభవంగా వ్రతమాచరించారు. వ్రత కథ చదువుకుని ముత్తయిదువులకు తాంబూలం సమర్పించారు. సాయంత్రం దేవాలయాల్లో పూజలు చేశారు. ఇళ్లన్నీ ఆధ్యాత్మికతతో సందడిగా మారాయి. గోకవరంలోని దేవీచౌక్ ఆలయం, తంటికొండలోని శివాలయం, గుమ్మళ్ళదొడ్డిలోని రమాసత్యనారాయణ స్వామి ఆలయం, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



కిర్లంపూడిలో వ్రత మాచరిస్తున్న మహిళలు

• సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్-1	ఫిదా
స్క్రీన్-2	దర్శకుడు
రాజవేణి	ప్రేమలీల పెళ్లిగోల
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	గౌతమ్‌నంద


బ్యాంకు ఏర్పాటు కోసం కేంద్ర మంత్రికి ఎంపీ వినతి

కిర్లంపూడి: కిర్లంపూడిలో జాతీయ హైవే బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరుతూ కాకినాడ ఎంపీ తోట నరసింహం కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్‌ను దిల్లీలో కలిసి వినతిపత్రం అందించారు. కిర్లంపూడిలో ఆంధ్రాబ్యాంక్ ఒకటే ఉండడం వల్ల మారు మూల గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకు లావాదేవీల రద్దీని తట్టుకునేందుకు ఓ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మంత్రి మేఘ్వాల్ సానుకూలంగా స్పందించి సం బంధిత బ్యాంకు సీఎండీలతో సర్వే చేసి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. వినతిపై వెం టనే మంత్రి స్పందించడంతో ఎంపీ తోట హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ వెంట చదలవాడ బాబి(రాజ్‌కుమార్) తదితరులు ఉన్నారు.



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎంపీ


దారి కనుక్కోండి




సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్క్. దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్క్' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



బెల్టుషాపులను నిషేధిస్తాం

పీపుల్స్ ఫస్ట్ యాప్, టోల్‌ఫ్రీ నెంబర్లను ప్రజలు ఉపయోగించాలి

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బత్తిన అరుణారావు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బెల్టు షాపులను నిషేధిస్తామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బత్తిన అరుణారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన జిల్లాలోని 64 మండలాల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా బెల్టుషాపులపై దాడులు... ఎన్ని కేసులు నమోదు చేశారు... ఎంత మందిని అరెస్టు చేశారు... వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల రెండో తేదీన సీఎం ఎక్సైజ్ కమిషనర్, డైరెక్టర్లతో సమీక్షించి బెల్టుషాపుల నిషేధంపై ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో జూలై 19 నుంచి ఇప్పటివరకు 159 కేసులు పెట్టి, 158 మందిని అరెస్టు చేశామన్నారు. 448 లీటర్ల మద్యం, 3 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. బెల్టుషాపులకు సహకరిస్తున్న 8 బ్రాందీ షాపులను గుర్తించి వాటి లైసెన్స్ రద్దు చేసినట్టు తెలిపారు. దీంతో జిల్లాలో సుమారు 95 శాతం బెల్టుషాపులను నియంత్రించినట్టు తెలిపారు. ఇంకా ఐదు శాతం మాత్రమే నియంత్రించాల్సి ఉందన్నారు. ఏజెన్సీ మండలాలైన వై.రామవరం, రంపచోడవరం, మారేడుమిల్లితో పాటు విలీన మండలాల్లో దాడులకు కొంచెం ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. వాటిని కూడా అదిగమిస్తామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 534 బ్రాందీ షాపులకు, 44 బార్లకు లైసెన్స్‌లు ఇచ్చినట్టు తెలిపారు. ఇంకా 50 బ్రాందీ షాపులకు, పది బార్లకు లైసెన్స్‌లు ఇవ్వాల్సి ఉందన్నారు.

ప్రజలు కూడా సహకరించాలి

జిల్లాను బెల్టుషాపురహితంగా మార్చాలంటే ప్రజలు కూడా సహకరించాలని కోరారు. శాఖాపరంగా పీపుల్స్ ఫస్ట్ యాప్, టోల్‌ఫ్రీ నెంబర్ 1800 425 4868లను ఉపయోగించి సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేయాలని కోరారు. ఏపీ ఎన్‌ఫోర్స్‌మెంట్ 9440902258, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీస్ 0884-237 3374 నెంబర్లకు కూడా ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

కాకినాడ క్రైం: ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురైన ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి... స్థానిక టూటౌన్ కొత్తపేట మార్కెట్ కామేశ్వరీనగర్‌కు చెందిన బాకి రమేష్ (23) ప్లంబింగ్ పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. అతడికి తండ్రి అప్పారావు, తల్లి, సోదరి ఉన్నారు. రమేష్ విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం సంతచెరువు సెంటర్లోని కనకదుర్గమ్మ గుడి ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న భవనంలో పనికి వెళ్లాడు. అక్కడ భవనాన్ని తడిపేందుకు ఏర్పాటుచేసిన మోటారు పంపుసెట్ మరమ్మతుకు గురైంది. రమేష్ దానిని బాగు చేసేందుకు జోర్ తెరుస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రవహించి షాక్‌కు గురయ్యాడు. దీనిని గమనించిన తోటి ప్లంబర్లు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 సిబ్బంది అక్కడికి చేరుకుని రమేష్‌ను పరీక్షించి మృతి చెందినట్టు ధ్రువీకరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ సంఘటనా స్థలం వద్ద ప్లంబర్ల యూనియన్ సభ్యులు, మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లిస్తానని భవన నిర్మాణ కాంట్రాక్టరు చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జీజీహెచ్ మార్చురీకి తరలించారు. త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ వి.దుర్గారావ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విద్యుదాఘాతంతో మృతి చెందిన రమేష్ (ఇన్‌సెట్‌లో) పాతచిత్రం

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

రేపు జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలి

కాకినాడ క్రైం: జిల్లాలో ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్ సెలక్షన్ సివిల్, ఏఆర్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 6వ తేదీ ఉదయం 8 గంటలకు కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి హాజరు కావాలని ఎస్పీ విశాల్ కోరారు. అభ్యర్థులకు శిక్షణ నియామక ఉత్తర్వులు, గుర్తింపు కార్డులు ఇచ్చి సంబంధిత శిక్షణ కేంద్రాలకు బస్సుల్లో పంపిస్తామన్నారు. ఇందుకు వారి కుటుంబ సభ్యులు, స్నేహితులను అనుమతించమన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో పోలీస్ కానిస్టేబుల్స్ సెలక్షన్‌లో పాల్గొని జిల్లాకు ఎంపికైన అభ్యర్థులు కూడా హాజరు కావాలన్నారు.

జిల్లాలో 2,88,897 మందికి ఎంఆర్ టీకాలు

కలెక్టరేట్: జిల్లాలో ఇప్పటివరకు 2,88,897 మంది పిల్లలకు మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) టీకాలను వేసి 94 శాతం పూర్తి చేశామని డీఎంహెచ్‌ఓ కె.చంద్రయ్య తెలిపారు. జిల్లాలో ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు 3,05,839 మంది పిల్లలకు ఈ టీకా వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2,38,331 మందికి, గ్రామీణ ప్రాంతాల్లో 23,400 మందికి, ఏజెన్సీలో 27,166 మంది పిల్లలకు టీకాలు వేశామన్నారు.

'వనం-మనం'లో కోటీ 8 లక్షల మొక్కలు

కలెక్టరేట్: జిల్లాలో వనం-మనం కార్యక్రమం ద్వారా శుక్రవారం నాటికి ఒక కోటీ ఎనిమిది లక్షల మొక్కలు నాటారు. శుక్రవారం జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లోని 36 ప్రాంతాల్లో 9383 మొక్కలు నాటారు. ఇందులో 329 మంది పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడాకారుల ఎంపిక

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా జిమ్నాస్టిక్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన జిల్లా స్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు సంఘ కార్యదర్శి శ్రీరామరాజు శుక్రవారం తెలిపారు. జిల్లా క్రీడా మైదానంలోని జిమ్నాస్టిక్స్ హాలులో మధ్యాహ్నం 3 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయన్నారు. అండర్-10, 12, 14 విభాగాల్లో జూనియర్స్, సీనియర్స్ బాలుర విభాగంలో ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లోనూ, బాలికల విభాగంలో అండర్-10, 12 జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లోనూ, రిథమిక్ జిమ్నాస్టిక్స్‌లో అండర్-8, 10,12,14 జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఎంపికైన జట్టు ఈ నెల 11 నుంచి 13 వరకు కాకినాడలో జరిగే అంతర్ జిల్లాల జిమ్నాస్టిక్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికలకు హాజరు కావాలని, వివరాలకు 9247893878 నెంబరులో సంప్రదించాలని కోరారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవానికి ఎంట్రీల గడువు పొడిగింపు

కాకినాడ సిటీ: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం-2017 పోటీలకు ఎంట్రీల గడువును ఈ నెల 8వ తేదీ వరకు పొడిగించినట్టు సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 98490 76758, 89773 53470 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రాష్ట్రంలో 12 వ్యసన విముక్తి

పునరావాస కేంద్రాలు

ఎంపీ పండుల రవీంద్రబాబు

అమలాపురం (ఆంధ్రజ్యోతి): 2016-17 సంవత్సరానికి రాష్ట్రంలో రూ.1.52 కోట్లతో 12 వ్యసన విముక్తి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు తెలిపారు. తాగుడు, ఇతర వ్యసనాలకు బానిసలుగా మారిన నిరుపేదలకు పునరావాసంపైన, వారిని వ్యసన విముక్తులను చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మద్యానికి బానిసలైన వారిని విముక్తులను చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై లోక్‌సభలో రవీంద్రబాబు పలు ప్రశ్నలను లేవనెత్తగా, ప్రభుత్వం విముక్తి పునరావాస కేంద్రాల గురించి ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా 433 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్టు ప్రకటించింది. దేశవ్యాప్తంగా దళిత, గిరిజనుల్లో తాగుడుకు బానిసలైన వ్యక్తుల అలవాట్లను మాన్పించడమే కాక వారిని సన్మార్గంలో నడిచే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు ఎన్‌జీవోలు, స్థానిక సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలకు ప్రభుత్వ మార్గదర్శకాలను జారీ చేసిందని ఎంపీ రవీంద్రబాబు తెలిపారు.

84 మంది శిక్షణకు ఎంపిక

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం అర్బన్ జిల్లాకు ఎంపికైన ఎస్‌సీటీపీసీఎస్- 2016 (సివిల్, ఏఆర్) స్త్రీ, పురుష అభ్యర్థులు 84 మందిని శిక్షణ కేంద్రాలకు పంపిస్తున్నామని వారు 6వ తేదీ ఉదయం 8 గంటలకు అర్బన్ జిల్లా నూతన కార్యాలయానికి హాజరుకావాలని ఎస్పీ రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జీజీపీ సాంబశివరావు ఉత్తర్వుల మేరకు 84 మందికి శిక్షణ నియామక ఉత్తర్వులు, గుర్తింపు కార్డులు, కిట్లు అందజేసి వారిని సంబంధిత శిక్షణ కేంద్రాలకు పంపిస్తామని సకాలంలో అభ్యర్థులు హాజరుకావాలని ఎస్పీ కోరారు.

రేపు పద్మశాలీ సంక్షేమ సంఘ సమావేశం


భానుగుడి (కాకినాడ): నగరంలోని మసీదు సెంటరు సమీపంలో గల సుందర్‌ప్లాజా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో ఈ నెల 6వ తేదీన పట్టణ పద్మశాలీ సంక్షేమ సంఘం అత్యవసర సమావేశం జరుగుతుందని సంఘ అధ్యక్షుడు పొన్నగంటి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఎన్నికల గురించి చర్చిస్తామని పేర్కొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.



మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్నేక్స్ లేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.



మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్‌మెంట్లపై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కోర్టు ఆదేశాల మేరకు
నష్టపరిహారం

పురుషోత్తపట్నం ప్రాజెక్టు పనులు పరిశీలించిన కలెక్టర్ కార్తికేయ మిశ్రా



సీతానగరం డిగ్రీ కళాశాల వద్ద అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ మిశ్రా

సీతానగరం: కోర్టును ఆశ్రయించిన పురుషోత్తపట్నం ప్రాజెక్టు భూసేకరణ రైతులకు కోర్టు ఆదేశాల మేరకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. శుక్రవారం ఆయన సీతానగరం లోని ప్రభుత్వ డిగ్రీ కాళాశాలలో ఏర్పాటుచేసిన హెలీ ప్యాడ్‌ను, పురుషోత్తపట్నంలో జరుగుతున్న పురుషోత్త పట్నం ప్రాజెక్టు పనులను పరిశీలించి సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషోత్తపట్నం ప్రాజెక్టు భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు 2013చట్టం అనుసరించి నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని నష్టపరిహారం సరిపోదని కోర్టును ఆశ్రయించిన రైతులకు కోర్టు ఆదేశాల మేరకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఈనెల 15న రెండు పంపుల ద్వారా నీరు విడుదల చేయనున్నామన్నారు. ఈసందర్భంగా ఏసీ సుగుణాకరరావు మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ వల్ల వ్యవసాయానికి ఆటంకం వచ్చినందున ఎకరాకు రూ.పదివేలు చొప్పున రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి అవకాశం ఉందన్నారు. ఈనెల 7న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉందని సబ్‌కలెక్టర్, రాజమండ్రి కమిషనర్ విజయరామరాజు తెలిపారు. ఉదయం 10:55కు సీతానగరం డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా పురుషోత్తపట్నం చేరుకుని పురుషోత్తపట్నం ప్రాజెక్టుపై సమీక్షించిన అనంతరం 12:15 నిముషాలకు బయలుదేరి పోలవరం చేరుకుంటారని ఆయన తెలిపారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

మహిళాభివృద్ధికి
పాటుపడదాం

వారి పథకాలను అమలు చేయడంలో జిల్లాను ముందంజలో నిలపాలి

రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహించాలి

డీఆర్‌డీఏ సమీక్షలో కలెక్టర్ కార్తికేయమిశ్రా

కలెక్టరేట్: సమ్మిళిత గ్రామీణాభివృద్ధి పథకం జిల్లా అంత టా అమలుచేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులకు సూచించారు. మహిళాభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయడంలో జిల్లాను ముందంజలో నిలపాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ అమలుచేస్తున్న కార్యక్రమాలను ఆయన సమీక్షించారు. ఈపథకాన్ని జిల్లాలో కాట్రేనికోన, రౌతులపూడి, కోటనందూరు మండలాల్లో అమలుచేస్తున్నారన్నారు. ఈపథకం కింద ఈ మండలాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లనిర్మాణానికి మండలానికి రూ.30లక్షలు చొప్పున విడుదల చేశామన్నారు. జిల్లాలో ఈ ఏడాది 52,920 స్వయంసహాయక సంఘాలకు రూ.1223 కోట్లు రుణ సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటివరకు 4828గ్రూపులకు రూ.176కోట్లు అందించారన్నారు. బ్యాంకు లింకేజీని వేగవంతంచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాలో స్త్రీనిధి పథకం అమలును సమీక్షిస్తూ ఈఏడాది రూ.80.67కోట్లు లక్ష్యంకాగా రూ.25.22కోట్లు రుణాలుగా అందజేశామన్నారు. ఇదే నిధినుంచి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ.76కోట్లు, ఉపాధి పథకం కింద రూ.6.50కోట్లు మొత్తం రూ.12.27 కోట్లు అడ్వాన్స్‌గా అందజేశామన్నారు. వీటిలో రూ.8.11కోట్లు తిరిగి రికవరీ చేశామన్నారు. జీడి తోటలు, మేకలు, గొర్రెల యూనిట్లు, ఫిషింగ్ యూనిట్లు ఏర్పాటులో రైతు ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించాలన్నారు. చంద్రన్న బీమా పథకం కింద వచ్చే క్లైయిమ్‌ల అప్‌లోడింగ్ 98 శాతం ఉండాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలకు రుణాలు అందించడంలో జిల్లా మూడోస్థానంలో ఉందన్నారు. ఈకార్యక్రమంలో జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఏపీడీ కుమార్, డీపీఎంలు, ఏసీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుధాకర్‌కు ఆర్యవైశ్యుల సత్కారం



డాక్టర్ సుధాకర్‌ను సన్మానిస్తున్న వైశ్యులు

ఆలమూరు: అమెరికాలోని హార్వర్డు యూనివర్సిటీ ప్రొఫెసర్లు శ్రీకాకుళం కిడ్నీ బాధితుల పరిస్థితిపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన ప్రొఫసర్ సబ్బిశెట్టి సుధాకర్‌ను ఆలమూరులో ఆర్యవైశ్య సంఘం ఘనంగా సన్మానించింది. కిడ్నీ బాధితులపై అధ్యయనం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆహ్వానం మేరకు వచ్చిన వైద్యుల బృందంలో సుధాకర్ ప్రథముడు. ఈయన సూచనలపై పలు అంశాలపై కిడ్నీ బాధితుల పెరుగుదలపై వివరాల సేకరణ జరుగుతుంది. ఆలమూరుకు చెందిన సుధాకర్ హార్వర్డు యూనివర్సిటీలో కిడ్నీ, క్యాన్సర్ వ్యాధుల నిపుణుడి గా మంచి గుర్తింపు పొందారు. దీంతో ఆయనను ఆంధ్రాకు ఆహ్వానించామని పలువురు వక్తలు సుధాకర్ సేవలను కొనియాడారు.ఈసందర్భంగా ఆయనను ఆర్యవైశ్య సంఘం నాయకులు కొండూరి మాణిక్యాలరావు, వెత్సా నరసింహమూర్తి, సబ్బిశెట్టి రామనాథం, కంచర్ల కామేశ్వరరావు, వెత్సా సత్తిబాబు, బొడ్డు గుప్తా, సబ్బిశెట్టి నాగేశ్వరరావు తదితరులు ఘనంగా సత్కరించారు.

పడమటి సంధ్యా రాగం..

క్లిక్ క్లిక్



మండపేట మండలం బూరుగుంట చెరువు పార్కు వద్ద మంగళవారం సాయంత్రం భానుడు అస్తమిస్తూ కనువిందు చేశాడు. ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న ఈ దృశ్యంతో పలువురి మనసు పులకించింది.



సుబ్బారావు కుమారులతో సినీ దర్శకుడు వంశీ

తొండంగిలో సినీదర్శకుడు వంశీ సందడి

తొండంగి అర్బన్: తొండంగి మండలంలో సినీ దర్శకుడు వంశీ శుక్రవారం సందడి చేశారు. కొత్తపల్లిలోని స్టేజి ఆరిస్టు కోట్నీ సుబ్బారావు ఇంటికి వచ్చి ఆయన కుటుంబసభ్యులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. సుబ్బారావుపై వంశీ గతంలో ఓ వార పత్రికలో రంగులరాట్నం సీరియల్ రాసిన విషయం విధితమే. అది పూర్తిస్థాయిలో పాఠకాదరణ పొందడంతో త్వరలో దీన్ని టెలీకాస్ట్ చేయాలన్న ఉద్దేశ్యంతో కొత్తపల్లి వచ్చినట్లు చెప్పారు. సుబ్బారావు కుమారులు కోట్నీ నాగేశ్వరరావు, ప్రసాద్‌లను కలిసి వారి తండ్రి సుబ్బారావు జీవిత విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురితో ఫొటోలు దిగారు.

లొకేషన్ పరిశీలనకు వచ్చిన సినిమా డైరెక్టర్ వంశీ

తుని: తుని పరిసర ప్రాంతాల్లో తాను నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి లొకేషన్ పరిశీలన నిమిత్తం సినిమా డైరెక్టర్ వంశీ తుని పరిసరాల్లో శుక్రవారం పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మిత్రులను కలిశారు. పట్టణంలో ముబారక్ హోటల్‌లో బిర్యాని తిన్నారు. అనంతరం రవితేజ లాడ్జిలో కొంత సమయం విశ్రాంతి తీసుకుని పయనమయ్యారు.

భీమేశ్వరాలయంలో తెలంగాణ సీఎం ప్రత్యేక కార్యదర్శి

ద్రాక్షారామ: ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని శుక్రవారం తెలంగాణా సీఎం కెసీఆర్ ప్రత్యేక కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం బేడా మండపంలో వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు.

7న భీమేశ్వరాలయం మూసివేత

చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని ఈనెల 7న ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని మధ్యాహ్నం 12.30నుంచి మూసివేస్తామని ఈవో పీవీ చలపతిరావు తెలిపారు. సోమవారం ఉదయం 5.30 నుంచి 11గంటల వరకు స్వామివారికి పూజలు, అభిషేకాలు జరిపించుకోవచ్చునన్నారు. తిరిగి 8న ఉదయం 8:30 గంటలకు ఆలయం తిరిగి తెరుస్తామన్నారు.



పూజలు చేస్తున్న సీఎం ప్రత్యేక కార్యదర్శి

రుణాల మంజూరు ప్రక్రియలను
నెలాఖరుకు పూర్తిచేయండి

బ్యాంకర్లను ఆదేశించిన కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: 2017-18 సంవత్సరానికి వివిధ సంక్షేమ కార్పొరేషన్‌ల లబ్ధిదారుల ఎంపిక, రుణాల మంజూరు ప్రక్రియలను ఆగస్టు నెలాఖరుకు పూర్తిచేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులు, బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కోర్టుహాలులో కలెక్టర్ కార్తికేయమిశ్రా సంక్షేమ కార్పొరేషన్ల ఈడీలు, వివిధ బ్యాంకు ల కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల లబ్ధిదారుల ఎంపిక, రుణాల మంజూరు అంశంపై సమీక్షించారు. ఆయన మాట్లాడు తూ 2017-18 సంవత్సరానికి ఆయా కార్పొరేషన్‌ల లబ్ధిదారుల ఎంపికకు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఈనెల 4 నుంచి 11వరకు, గ్రామీణ ప్రాంతాల్లో 16 నుంచి 24వరకూ బ్యాంకు బ్రాంచీ ల వారీగా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

బ్యాంకర్ల నిరాశక్త ధోరణి పట్ల తీవ్ర ఆవేదనకు లోనైన కలెక్టర్ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో 2016-17 సంవత్సరానికి జిల్లాలో సంక్షేమ కార్పొరేషన్ల రుణాల కల్పనలో బ్యాంకులు తీవ్ర నిరాశ కలిగించాయని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆవేదన వ్యక్తం చేశారు. 2016-17 రుణ లక్ష్యసాధనకు చివరి అంకంగా గత వారంలో అన్ని బ్యాంకులు గరిష్ట స్థాయిలో సంక్షేమ కార్పొరేషన్ రుణాలను మంజూరుచేసి జిల్లాలను రాష్ట్ర స్థాయిలో కనీసం రెండు, మూడు స్థానాల్లో నిలపాలని కలెక్టర్ గత నెల 28న నిర్వహించిన వారంతపు సమీక్షలో బ్యాంకర్లను కోరారు. అయితే గత వారంలో అన్ని బ్యాంకులు కలిపి జిల్లా వ్యాప్తంగా ఉన్న 783బ్రాంచీల్లో కేవలం 35 మంది ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు మాత్రమే రుణాలు కల్పించడం పట్ల కలెక్టర్ తీవ్ర నిరాశకు లోనయ్యారు. అలాగే 2017-18 సంవత్సరానికి లబ్ధిదారుల ఎంపిక కార్యాచరణ, షెడ్యూల్ రూపొందించేందుకు మున్సిపల్ కమిషనర్లు గురువారం నిర్వహించిన సమన్వ య సమావేశాలకు 28మంది బ్రాంచి మేనేజర్లు హాజరుకాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ 28 మంది బ్రాంచి మేనేజర్లను శనివా రం తమ వద్ద హాజరు పరచాలని ఎల్‌డీఎంను, ఆయా బ్యాంకుల కోఆర్డినేటర్లను కలెక్టర్ ఆదేశించా రు. సమావేశంలో ఎల్‌డీఎం సుబ్రహ్మణ్యం, నాబార్డు ఏజీఎం ప్రసా ద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డేవిడ్‌రాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ జ్యోతి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ శాస్త్రి వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అమలాపురం టౌన్: అమలాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ లైన్‌లో వివిధ పనుల నిమిత్తం శనివారం ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని ఏఈ పి.సత్యశేఖర్ తెలిపారు. బాలయోగి ఘాట్ దగ్గర నుంచి పేరూరు వైజంక్షన్ వరకు, భూపయ్య అగ్రహారం, వడ్డిగూడెం, ముస్లింవీధి, ముమ్మిడివరం గేట్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. సబ్‌స్టేషన్‌తోపాటు హెచ్‌టీ లైన్ల పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

పెయ్యల రమాదేవి, సర్పంచ్, ఉప్పలగుప్తం

● **గ్రామంలో తాగునీటి సమస్య ఏ స్థాయిలో ఉంది?**
శివారు ప్రాంతాలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

● **జనాభాకు సరిపడా ఓవర్‌హెడ్ ట్యాంకులున్నాయా?**
గ్రామంలో ఎస్సీ ఏరియా ఎక్కువగా ఉన్నందున ప్రస్తుతం ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకులు సరిపోవడంలేదు.

● **సమస్య పరిష్కారానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా?**
ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గ్రామంలో తాగునీటి ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించారు. త్వరలోనే మంజూరయ్యే అవకాశముంది.

● **ఉప్పలగుప్తం**

కామనగరువు పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డివిజినల్ ఇంజనీర్ రమేష్

అమలాపురం రూరల్: కామనగరువు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు నిమిత్తం శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు డివిజనల్ ఇంజనీర్ ఎన్.రమేష్ తెలిపారు. కామనగరువు సబ్‌స్టేషన్ పరిధిలోని భట్నవిల్లి, ఎ.వేమవరం, కామనగరువు, నల్లమిల్లి, జనుపల్లి, సమనస, రంగాపురం, సవరప్పాలెం, వన్నెచింతలపూడి, చిందాడగరువు గ్రామాలకు, అమలాపురం టౌన్ సెక్షన్ పరిధిలో ఎర్రవంతెన, హౌసింగ్‌బోర్డుకాలనీ, గాంధీనగర్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని రమేష్ కోరారు.

● **సినిమా గైడ్**

అమలాపురం
శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 గౌతమ్‌నంద
స్క్రీన్-2 బాహుబలి-2
గణపతి వైశాఖం
రమా నిన్నుకోరి
శేఖర్ స్క్రీన్-1 నక్షత్రం
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత ఇదేం దెయ్యం
వెంకటరామా జాబ్ హరిమేట్ సజేల్
వెంకటరమణ ఫిదా

స్ఫూర్తి యోగా సంస్థ కృషి ఆదర్శనీయం

అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అల్లవరం: గోడిలంక భవిత కేంద్రానికి అండగా నిలుస్తామని, సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న స్ఫూర్తి యోగా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు, జడ్పీటీసీ వేగిరాజు ప్రవీణ కృషి ఆదర్శనీయమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. గోడిలంక భవిత కేంద్రంలో శుక్రవారం సేవాసంస్థ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం జడ్పీటీసీ ప్రవీణ, భర్త ప్రసాదరాజు, వేగిరాజు వెంకట్రాజుల ఆధ్వర్యంలో భవిత కేంద్రానికి రౌండ్‌టేబుల్ కుర్చీలు, కంచాలు ఇవ్వగా, ఎమ్మెల్యే అందజేశారు. దివ్యాంగులకు అన్నివిధాలా సహాయ సహకారాలు ఉంటాయని జడ్పీటీసీ ప్రవీణ అన్నారు. జడ్పీటీసీ ప్రవీణకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో కె.కిరణ్‌బాబు, రుద్రరాజు సూర్యనారాయణరాజు, రుద్రరాజు బాబు, దెందుకూరి సత్తిబాబురాజు, అల్లూరి చినసత్యనారాయణరాజు, రుద్రరాజు నాగరాజు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




భవిత కేంద్రంలో దివ్యాంగులకు కంచాలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

'కోనసీమ జిల్లాను ఏర్పాటుచేయాలి'

అమలాపురం టౌన్: ప్రతి పార్లమెంటు స్థానాన్ని జిల్లాగా ఏర్పాటుచేస్తామని వైసీపీ అధినేత జగన్ ప్రకటన చేయడం పట్ల దగాపడ్డ చర్మకారుల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఈతకోట తుక్కేశ్వరరావు హర్షం ప్రకటించారు. రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లా అయిన తూర్పుగోదావరిలో అమలాపురం పార్లమెంటుస్థానాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఎన్నో ఏళ్లగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు తుక్కేశ్వరరావు తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్లమెంటు స్థానాలను జిల్లాగా ప్రకటిస్తానని జగన్ హామీనివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కోనసీమ ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుచేసి అంబేద్కర్ పేరుపెట్టాలని ఆయన కోరారు.

విజయలక్ష్మికి పీహెచ్‌డీ ప్రదానం

అమలాపురం టౌన్: ఇంజనీరింగ్ మేథమెటిక్స్ అప్లైడ్ విభాగంలో రెలిటివిటీ అండ్ కాస్మాలజీ అనే అంశంపై గోకరకొండ విజయలక్ష్మి సమర్పించిన పరిశోధనాపత్రానికి ఆంధ్రాయూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రకటించింది. విశాఖపట్నంలో నిర్వహించిన యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో వైస్‌చాన్సలర్ జి.నాగేశ్వరరావు విజయలక్ష్మికి పీహెచ్‌డీ ప్రదానంచేశారు. విజయలక్ష్మిని కళా వెంకట్రావు సహకార సంఘ అధ్యక్షుడు గోకరకొండ విజయరామారావు, నంగవరం మాజీసర్పంచ్ జున్నూరి శ్రీహరిరావు, ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్రరావు, జి.కరుణశ్రీ, గోకరకొండ శ్రీ కాంత్, ఫణిధర్ అభినందించారు.



విజయలక్ష్మికి పీహెచ్‌డీ అందజేస్తున్న ఏయూ వీసీ

శ్రీ భువనేశ్వరిదేవికి అష్టద్రవ్య అభిషేకాలు

అమలాపురం రూరల్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని బండారులంక త్ర్యయంబకేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజాభిషేకాలు నిర్వహించారు. చింతా వీర్రాజు, పణిదీప్తి దంపతులు భువనేశ్వరి అమ్మవారికి అష్టద్రవ్య అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పురోహితుడు గుమ్మిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు జరిగాయి. అనంతరం అమ్మవారిని రూ.500 నోట్లతో అలంకరించారు. సామూహిక కుంకుమపూజలు జరిగాయి. లక్కీడ్రా విజేతలకు అమ్మవారి పాదాలచెంతన ఉంచిన చీర, జాకెట్టు, పసుపు, కుంకుమ గాజులను వీర్రాజు అందజేశారు. భక్తులకు లడ్డూ ప్రసాదం పంపిణీచేశారు. సాయంత్రం అఖండ దీపారాధన నిర్వహించారు. కార్యక్రమంలో పీవీ కన్నా, చింతా శంకరమూర్తి, పుత్సల వరదరాజులు, పిచ్చిక శ్యామ్ పాల్గొన్నారు.



అమ్మవారికి అష్టద్రవ్య అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు

'నాయుడి సేవలు అభినందనీయం'

అమలాపురం రూరల్: నడిపూడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా ఎనిమిదేళ్లగా విశేష సేవలందించి, విద్యాభివృద్ధికి పాటుపడ్డ సంధ్యాల జీవీఎస్‌కే నాయుడి సేవలు అభినందనీయమని జడ్పీటీసీ అధికారి వెంకటలక్ష్మి కొనియాడారు. ఇటీవల నందంపూడి పాఠశాలకు బదిలీ అయిన నాయుడుకు వీడ్కోలు సన్మానసభ శుక్రవారం పాఠశాల ఆవరణలో సర్పంచ్ బొక్కా ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సన్మానసభలో విద్యాభివృద్ధికి నాయుడు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భైరిశెట్టి సాయిబాబు, ఎస్ఎంసీ చైర్మన్ కుడుపూడి శ్రీలక్ష్మి, ఉపసర్పంచ్ ఆర్.సాంబశివరావు, వైస్‌చైర్మన్ ఎ.సత్యనారాయణ, ఉపాధ్యాయులు బీవీ సుబ్బారావు, యెరుబండి శారద, కె.గంగాభవాని, నల్లా శ్రీనివాసరావు, కె.ప్రసాదరావు, ఎ.బాబ్జి పాల్గొన్నారు.



నడిపూడిలో ప్రధానోపాధ్యాయుడు నాయుడుకు పౌరసన్మానం

పల్స్‌సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక

అమలాపురం రూరల్: 2016 సంవత్సరంలో నిర్వహించిన పల్స్‌సర్వే ఆధారంగా గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఎ.వేమవరం పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, ఇందుపల్లిలో ఎంపీడీవో ఎ.శారారాణి, ఈదరపల్లిలో ఈవోపీఆర్‌డీ జి.శివరామకృష్ణయ్య, గున్నేపల్లి అగ్రహారంలో హౌసింగ్ ఏఈ బి.సువర్ణరాజులు గ్రామసభలు నిర్వహించారు. సర్వే డేటా ఆధారంగా గృహనిర్మాణాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి గ్రామసభల ద్వారా ఆమోదం పొందుతున్నట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహిస్తున్న అధికారులు

సుదూర ప్రాంతాలకు పందుల తరలింపు

అమలాపురం టౌన్: పురపాలకసంఘం ఆధ్వర్యంలో పందుల నిర్మూలన కార్యక్రమం రెండవ రోజు శనివారం జరిగింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో 150కి పైగా పందులను చెన్నై నుంచి వచ్చిన బృందం పట్టుకుని వాహనాల్లోకి ఎక్కించింది. వాటిని చెన్నై తరలించుకుపోతున్నట్టు వారు చెప్పారు. పందుల యజమానులు వాటిని భద్రం చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ఎక్కడైనా పందులు కనిపిస్తే సుదూర ప్రాంతాలకు ప్రత్యేక వాహనాల ద్వారా పంపించివేస్తామని మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజులు తెలిపారు.



పందులను వలలో బంధిస్తున్న చెన్నై బృందం

7నుంచి ఎంఆర్ టీకా

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఈ నెల 7వ తేదీ నుంచి మీజిల్స్-రూబెల్లా టీకా కార్యక్రమం ప్రారంభించనున్నట్టు వైద్యాధికారిణి కేవై దేవీకుమారి తెలిపారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరూ మీజిల్స్-రూబెల్లా వ్యాధులు రాకుండా ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. విద్యావంతులు, విద్యార్థులు ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కోరారు.



పాదయాత్రను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం

- నల్ల జెండాలతో కాపుల నిరసన
- మోటార్ సైకిల్‌ర్యాలీ
- ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

అమలాపురం టౌన్: కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన చలో అమరావతి పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం అమలాపురంలో కాపులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. న్యాయవ్యవస్థను అవహేళన చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, రాష్ట్ర జేఏసీ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా కాపులకు కల్పించిన బీసీ హక్కులను పునరుద్ధరించాలని కోరడం నేరమా? అని కల్వకొలను తాతాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయమని డిమాండ్ చేస్తూ అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.



అమలాపురం ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న కల్వకొలను తాతాజీ తదితరులు

నిరంకుశపాలనకు నిదర్శనం

కోర్టులు నోటీసులు జారీచేసినప్పటికీ పోలీసులు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడాన్ని కాపు రిజర్వేషన్ పోరాటసమితి జాయింట్ కన్వీనర్ నల్లా పవన్ ఖండించారు. గాంధేయమార్గంలో పాదయాత్రలు నిర్వహిస్తుంటే పోలీసులు వెంట రావడం, అడ్డుకోవడం నిరంకుశపాలనకు నిదర్శనమన్నారు. ముద్రగడకు మద్దతుగా నల్లా విష్ణుమూర్తితో కలిసి నల్లజెండాలుచేతబూని నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాచిరాజు వీధి,రవణం వీధి, నల్లావీధి మీదుగా పాదయాత్ర నిర్వహించి గండువీధిలో కాపునేత నల్లా సూర్యచంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముద్రగడకు మద్దతుగా నినాదాలుచేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ బసవా సూర్యచంద్రరావు, నల్లా సంజయ్, మామిడిపల్లి రాము, బండారు రామ్మోహనరావు, గండు రాజు, కోనసీమ చాంబర్ ఆఫ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సలాది నాగేశ్వరరావు, మామిడిపల్లి సాయి, సుంకర సుధ, గోకరకొండ లోకేశ్వరరావు, శిరంగు వీరబాబు, వాండ్రపు లక్ష్మణరావు, గుర్రాల వీరబాబు, చేగుళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అల్లవరంలో చెవిలో పువ్వులు, భజనతో నిరసన తెలుపుతున్న కాపులు

రిజర్వేషన్ల పునరుద్ధరణకై ర్యాలీ

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో మోబర్లీపేట నుంచి మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కాపు యువకులపై అన్యాయంగా కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేయడాన్ని తాతాజీ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం కాపుల పట్ల వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమన్నారు. మోటార్‌సైకిల్ ర్యాలీ పట్టణ పురవీధుల మీదుగా ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుంది. ప్రభుత్వం పంథా మార్చుకోకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కాపు నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు, యాళ్ల బాబి, గండు రాజు, యేడిదశ్రీను, వర్రే శేషు, అరళ్లపల్లి ముత్యం, పినిశెట్టి భాను, కల్వకొలను బాబి, సుంకర పెదకాపు, వీరంశెట్టి సతీష్, కందుల శివ, కల్వకొలను ఉమ, నల్లా చిన్న, సాధనాల మురళి, జక్కంపూడి బాలాజీ, కొమ్మూరి త్రిమూర్తులు, మానే శ్రీను, సుంకర వెంకన్నబాబు, సలాది చక్రి పాల్గొన్నారు.



అమలాపురంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ తదితరులు

చెవి పువ్వులతో కాపుల నిరసన

అల్లవరం: కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించేందుకు మంచి బుద్ధి కల్పించాలని, చంద్రబాబు ఇచ్చిన హామీ అమలులో జాప్యానికి నిరసనగా అల్లవరంలో శుక్రవారం కాపు జేఏసీ నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అల్లవరం రామాలయం, సాయిబాబా ఆలయ ఆవరణలో చెవిలో పువ్వులు పెట్టుకుని భజన పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ముద్రగడను స్తుతిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాటలతో భజన చేశారు. మండల కాపు జేఏసీ కన్వీనర్ చిట్నీడి శ్రీనివాస్, కంకిపాటి సుబ్బన్న, వంగా దొరయ్యానాయుడు, మాకిరెడ్డి సత్తిబాబు, బసవా ఆనంద్, సుంకర సత్యనారాయణ, బొరుసు మాచరయ్య, కొల్లాటి రాము, తోరం రమేష్, కొల్లాటి గిరి, కంకిపాటి నాగేశ్వరరావు, దాసం రాంబాబు పాల్గొన్నారు.

రూ.7.02 కోట్ల సీఎస్‌ఆర్ నిధులు

అమలాపురం ఎంపీ రవీంద్ర బాబు

అమలాపురం టౌన్: అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు సీఎస్‌ఆర్ నిధుల గురించి పార్లమెంటులో ప్రస్తావించగా, కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల మంత్రి ధర్మేంద్రప్రదాన్ స్పందించారు. ఆయిల్ ఇండియా సంస్థ సీఎస్‌ఆర్ నిధుల ద్వారా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఎంపీ కోరారు. అమలాపురం డివిజన్ పరిధిలో 2012-13 సంవత్సరం నుంచి 2016-17 సంవత్సరం వరకు రోడ్ల నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సౌకర్యం, విద్య, సామాజిక కార్యక్రమాల నిమిత్తం రూ.7.02 కోట్లు ఖర్చుచేసినట్టు ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు.

గృహనిర్మాణ సంసిద్ధులపై ప్రత్యేక సర్వే

ఉప్పలగుప్తం: పక్కా ఇళ్లు లేనివారు నిర్మాణాలకు ఎంత మంది సిద్ధంగా ఉన్నారనే అంశంపై ప్రస్తుతం గ్రామాలవారీగా సర్వే నిర్వహిస్తున్నారు. గతంలో జరిగిన పల్స్‌సర్వేలో మండలంలో ఇళ్లు లేనివారి సంఖ్య 6,608గా గుర్తించారు. ఇప్పుడు గ్రామాలవారీగా బృందాలు ఇళ్లు లేనివారి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. దీనితోపాటు ఇళ్లు లేనివారిలో ప్రస్తుతం ఎంతమంది ఇళ్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారనే దానిపై లెక్కలు వేస్తున్నారు. శుక్రవారం గొల్లవిల్లి పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ సలాది సుబ్బారావు అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. పల్స్‌సర్వే ప్రకారం ఇంకా గ్రామంలో 518 మందికి గృహాల అవసరముంది. అయితే వీరిలో ఎంతమందికి సొంత స్థలాలున్నాయి, ఎంతమంది గృహనిర్మాణాలకు సిద్ధంగా ఉన్నారు, ఎంతమందికి ఇళ్లస్థలాలు కేటాయించాలన్న అంశాలపై చర్చించారు. సమావేశంలో గృహనిర్మాణ సంస్థ సహాయక ఇంజనీరు ఎన్.ప్రసాదరావు, సర్పంచ్ అరిగెల నానాజీ, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, గ్రామరెవెన్యూ అధికారి నాగులపల్లి పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.



పక్కాగృహాలు లేనివారి వివరాలను సమీక్షిస్తున్న తహసీల్దార్ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు

విద్యార్థులకు విశ్లేషణాత్మక బోధన

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

ఉప్పలగుప్తం: విద్యాబోధన విశ్లేషణాత్మకంగా జరిగినప్పుడే విద్యార్థులు పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గొల్లవిల్లి ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులతో కొద్దిసేపు సమావేశమయ్యారు. ఇటీవల బదిలీలపై వచ్చిన పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కలిసి పరిచయం చేసుకున్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అమలు జరుగుతున్న తీరుపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయులను ఆయా పాఠ్యాంశాలపై వివరణ కోరారు. ఇంగ్లీష్ మీడియం బోధనలో 3ఉపాధ్యాయులు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. దీనిపై ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో దీనికి సంబంధించి శిక్షణ తీసుకున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు సేవాభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరంగు రాజా, సర్పంచ్ అరిగెల నానాజీ, ఎస్ఎంసీ చైర్మన్ పిల్లా నాగమణి, హెచ్‌ఎం గరిమెళ్ల స్వామిప్రసాద్ పాల్గొన్నారు.



గొల్లవిల్లి ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

7న కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ

అమలాపురం టౌన్: రాజమహేంద్రవరం ఓఎన్జీసీ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్స్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఉచిత శిక్షణ ఇస్తున్న అమలాపురం కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు ఈనెల 7న సర్టిఫికెట్లను అందజేయనున్నారు. స్థానిక కూచిమంచి అగ్రహారంలోని రోటరీ కల్యాణమండపంలో 7వ తేదీ జరిగే కార్యక్రమానికి ఓఎన్జీసీ జీఎం ఎ.బాలాజీ, ఆర్డీవో జి.గణేష్‌కుమార్, హెచ్‌ఆర్ డిప్యూటీ జీఎం ఎన్.ఆనంద్, ఏరియా మేనేజర్ బీకేవీ రామలింగేశ్వరరావు, హెచ్‌ఆర్ ఛీఫ్ మేనేజర్ జాన్‌వెస్లీ, ఎగ్జిక్యూటివ్ ఎ.శ్వేత హాజరవుతారన్నారు. ఓఎన్జీసీ సామాజిక సేవాకార్యక్రమాల్లో భాగంగా అమలాపురం కేంద్రంగా ఏటా వందలాది మంది వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటుగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటుగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కెర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



పాదయాత్రను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం

- నల్ల జెండాలతో కాపుల నిరసన
- మోటార్ సైకిల్‌ర్యాలీ
- ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

అమలాపురం టౌన్: కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన చలో అమరావతి పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం అమలాపురంలో కాపులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. న్యాయవ్యవస్థను అవహేళన చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, రాష్ట్ర జేఏసీ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా కాపులకు కల్పించిన బీసీ హక్కులను పునరుద్ధరించాలని కోరడం నేరమా? అని కల్వకొలను తాతాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయమని డిమాండ్ చేస్తూ అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.

నిరంకుశపాలనకు నిదర్శనం

కోర్టులు నోటీసులు జారీచేసినప్పటికీ పోలీసులు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడాన్ని కాపు రిజర్వేషన్ పోరాటసమితి జాయింట్ కన్వీనర్ నల్లా పవన్ ఖండించారు. గాంధేయమార్గంలో పాదయాత్రలు నిర్వహిస్తుంటే పోలీసులు వెంట రావడం, అడ్డుకోవడం నిరంకుశపాలనకు నిదర్శనమన్నారు. ముద్రగడకు మద్దతుగా నల్లా విష్ణుమూర్తితో కలిసి నల్లజెండాలుచేతబూని నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాచిరాజు వీధి,రవణం వీధి, నల్లావీధి మీదుగా పాదయాత్ర నిర్వహించి గండువీధిలో కాపునేత నల్లా సూర్యచంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముద్రగడకు మద్దతుగా నినాదాలుచేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ బసవా సూర్యచంద్రరావు, నల్లా సంజయ్, మామిడిపల్లి రాము, బండారు రామ్మోహనరావు, గండు రాజు, కోనసీమ చాంబర్ ఆఫ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సలాది నాగేశ్వరరావు, మామిడిపల్లి సాయి, సుంకర సుధ, గోకరకొండ లోకేశ్వరరావు, శిరంగు వీరబాబు, వాండ్రపు లక్ష్మణరావు, గుర్రాల వీరబాబు, చేగుళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అల్లవరంలో చెవిలో పువ్వులు, భజనతో నిరసన తెలుపుతున్న కాపులు



అమలాపురం ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న కల్వకొలను తాతాజీ తదితరులు

రిజర్వేషన్ల పునరుద్ధరణకై ర్యాలీ

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో మోబర్లీపేట నుంచి మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కాపు యువకులపై అన్యాయంగా కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేయడాన్ని తాతాజీ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం కాపుల పట్ల వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమన్నారు. మోటార్‌సైకిల్ ర్యాలీ పట్టణ పురవీధుల మీదుగా ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుంది. ప్రభుత్వం పంథా మార్చుకోకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కాపు నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు, యాళ్ల బాబి, గండు రాజు, యేడిదశ్రీను, వర్రే శేషు, అరళ్లపల్లి ముత్యం, పినిశెట్టి భాను, కల్వకొలను బాబి, సుంకర పెదకాపు, వీరంశెట్టి సతీష్, కందుల శివ, కల్వకొలను ఉమ, నల్లా చిన్న, సాధనాల మురళి, జక్కంపూడి బాలాజీ, కొమ్మూరి త్రిమూర్తులు, మానే శ్రీను, సుంకర వెంకన్నబాబు, సలాది చక్రి పాల్గొన్నారు.



అమలాపురంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ తదితరులు

చెవి పువ్వులతో కాపుల నిరసన

అల్లవరం: కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించేందుకు మంచి బుద్ధి కల్పించాలని, చంద్రబాబు ఇచ్చిన హామీ అమలులో జాప్యానికి నిరసనగా అల్లవరంలో శుక్రవారం కాపు జేఏసీ నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అల్లవరం రామాలయం, సాయిబాబా ఆలయ ఆవరణలో చెవిలో పువ్వులు పెట్టుకుని భజన పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ముద్రగడను స్తుతిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాటలతో భజన చేశారు. మండల కాపు జేఏసీ కన్వీనర్ చిట్నీడి శ్రీనివాస్, కంకిపాటి సుబ్బన్న, వంగా దొరయ్యనాయుడు, మాకిరెడ్డి సత్తిబాబు, బసవా ఆనంద్, సుంకర సత్యనారాయణ, బొరుసు మాచరయ్య, కొల్లాటి రాము, తోరం రమేష్, కొల్లాటి గిరి, కంకిపాటి నాగేశ్వరరావు, దాసం రాంబాబు పాల్గొన్నారు.

రూ.7.02 కోట్ల సీఎస్‌ఆర్ నిధులు

అమలాపురం ఎంపీ రవీంద్ర బాబు

అమలాపురం టౌన్: అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు సీఎస్ఆర్ నిధుల గురించి పార్లమెంటులో ప్రస్తావించగా, కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల మంత్రి ధర్మేంద్రప్రదాన్ స్పందించారు. ఆయిల్ ఇండియా సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఎంపీ కోరారు. అమలాపురం డివిజన్ పరిధిలో 2012-13 సంవత్సరం నుంచి 2016-17 సంవత్సరం వరకు రోడ్ల నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సౌకర్యం, విద్య, సామాజిక కార్యక్రమాల నిమిత్తం రూ.7.02 కోట్లు ఖర్చుచేసినట్టు ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు.

గృహనిర్మాణ సంసిద్ధులపై ప్రత్యేక సర్వే

ఉప్పలగుప్తం: పక్కా ఇళ్లు లేనివారు నిర్మాణాలకు ఎంత మంది సిద్ధంగా ఉన్నారనే అంశంపై ప్రస్తుతం గ్రామాలవారీగా సర్వే నిర్వహిస్తున్నారు. గతంలో జరిగిన పల్స్‌సర్వేలో మండలంలో ఇళ్లు లేనివారి సంఖ్య 6,608గా గుర్తించారు. ఇప్పుడు గ్రామాలవారీగా బృందాలు ఇళ్లు లేనివారి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. దీనితోపాటు ఇళ్లు లేనివారిలో ప్రస్తుతం ఎంతమంది ఇళ్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారనే దానిపై లెక్కలు వేస్తున్నారు. శుక్రవారం గొల్లవిల్లి పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ సలాది సుబ్బారావు అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. పల్స్‌సర్వే ప్రకారం ఇంకా గ్రామంలో 518 మందికి గృహాల అవసరముంది. అయితే వీరిలో ఎంతమందికి సొంత స్థలాలున్నాయి, ఎంతమంది గృహనిర్మాణాలకు సిద్ధంగా ఉన్నారు, ఎంతమందికి ఇళ్లస్థలాలు కేటాయించాలన్న అంశాలపై చర్చించారు. సమావేశంలో గృహనిర్మాణ సంస్థ సహాయక ఇంజనీరు ఎన్.ప్రసాదరావు, సర్పంచ్ అరిగెల నానాజీ, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, గ్రామరెవెన్యూ అధికారి నాగులపల్లి పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.



పక్కాగృహాలు లేనివారి వివరాలను సమీక్షిస్తున్న తహసీల్దార్ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు

విద్యార్థులకు విశ్లేషణాత్మక బోధన

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

ఉప్పలగుప్తం: విద్యాబోధన విశ్లేషణాత్మకంగా జరిగినప్పుడే విద్యార్థులు పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గొల్లవిల్లి ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులతో కొద్దిసేపు సమావేశమయ్యారు. ఇటీవల బదిలీలపై వచ్చిన పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కలిసి పరిచయం చేసుకున్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అమ లు జరుగుతున్న తీరుపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయులను ఆయా పాఠ్యాంశాలపై వివరణ కోరారు. ఇంగ్లీష్ మీడియం బోధనలో 3ఉపాధ్యాయులు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. దీనిపై ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో దీనికి సంబంధించి శిక్షణ తీసుకున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు సేవాభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరంగు రాజా, సర్పంచ్ అరిగెల నానాజీ, ఎస్ఎంసీ చైర్మన్ పిల్లా నాగమణి, హెచ్‌ఎం గరిమెళ్ల స్వామిప్రసాద్ పాల్గొన్నారు.



గొల్లవిల్లి ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

7న కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ

అమలాపురం టౌన్: రాజమహేంద్రవరం ఓఎన్జీసీ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్స్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఉచిత శిక్షణ ఇస్తున్న అమలాపురం కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు ఈనెల 7న సర్టిఫికెట్లను అందజేయనున్నారు. స్థానిక కూచిమంచి అగ్రహారంలోని రోటరీ కల్యాణమండపంలో 7వ తేదీ జరిగే కార్యక్రమానికి ఓఎన్జీసీ జీఎం ఎ.బాలాజీ, ఆర్డీవో జి.గణేష్‌కుమార్, హెచ్‌ఆర్ డిప్యూటీ జీఎం ఎన్.ఆనంద్, ఏరియా మేనేజర్ బీకేవీ రామలింగేశ్వరరావు, హెచ్‌ఆర్ ఛీఫ్ మేనేజర్ జాన్‌వెస్లీ, ఎగ్జిక్యూటివ్ ఎ.శ్వేత హాజరవుతారన్నారు. ఓఎన్జీసీ సామాజిక సేవాకార్యక్రమాల్లో భాగంగా అమలాపురం కేంద్రంగా ఏటా వందలాది మంది వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటుగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటుగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కెర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



గంగమ్మకు ప్రత్యేక పూజలు

బిక్కవోలు: శ్రావణ శుక్రవారం సందర్భంగా బిక్కవోలులోని గోదావరి కాలువలో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పుణ్య స్నానాలాచరించి పసుపు, కుంకుమ, పువ్వులను కాలువలో వేసి పూజలు జరిపారు. ఉదయం తెల్లవారు జాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు గంగమ్మకు పూజలు చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 30లక్షల మంజూరు

రంగంపేట:మండల పరిధిలోని సుబద్రంపేట గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్యేక అబివృద్ది నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కలిపి రూ.30 లక్షల నిధులు కేటాయించినట్టు ఎమ్మెల్యే ఎన్. రామకృష్ణారెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ పి.నళినీ కాంత్ తెలిపారు. ఎస్సీ ఏరియాలో ఒక రోడ్డు , ఓసి ఏరియాలో మరో రోడ్డు వేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే గ్రాంటు నుంచి రూ.1.5 లక్షలు అందించగా మరో రూ 13.5 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మంజూరైనట్టు తెలిపారు. తమ గ్రామానికి నిధులు మంజూరు చేయటంపై సర్పంచ్ ఎ.కృష్ణ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఙ

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు



బిక్కవోలు లక్ష్మీనారాయణస్వామిని దర్శిస్తున్న భక్తులు

అనపర్తి: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలను శుక్రవారం మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని అమ్మవారి ఆల యాలు భక్తులతో కిటకిటలాడాయి. అనపర్తిలోని ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని కొత్త నోట్లతో ధనరూపిణీగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక గాంధీనగర్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు బారులు తీరారు. ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు యలమంచిలి శేఖర్, సతీష్‌శర్మల నేతృత్వంలో సామూహిక లలిత సహస్ర నామపారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల రద్దీ

బిక్కవోలు: మండలంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం భక్తి శద్ధలతో నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని దేవీ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బిక్కవోలు క్షేత్రపాలకులైన లక్ష్మీనారాయనస్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం, ఊలపల్లి కనకదుర్గ ఆలయం, కొమరిపాలెం దుర్గాదేవి ఆలయాలల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.



అనపర్తిలోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

సామూహిక కుంకుమ పూజలు



బిక్కవోలులో దుర్గమ్మకు గ్రామోత్సవం

బిక్కవోలు: గ్రామంలోని ఓం శక్తి సత్సంగం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా గోలింగేశ్వరస్వామి ఆలయంలో దుర్గమ్మకు సామూహిక కుంకుమ పూజలు జరిపారు. ముందుగా దుర్గమ్మను రథంపై ఉంచి గ్రామోత్సవం జరిపారు. ఆలయంలో దుర్గమ్మకు లక్ష కుంకుమార్చన జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సత్సంగ సభ్యులు వంగా వీర్రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

టీడీపీ పాలనలోనే బీసీల అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి

అనపర్తి : వెనుకబడిన తరగతుల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి అన్నారు. అనపర్తి మం డలం మహేంద్రవాడ గ్రామంలో రూ. 8లక్షల నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవన నిర్మాణ పనులకు గ్రామానికి చెందిన తేతల సూర్యనారాయణరెడ్డి సూర్యమాధురి, ఉప సర్పంచ్ తేతలి అబ్బ్బాస్ రెడ్డి సత్యవతి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ, పొలమూరు నీటి సంఘం అధ్యక్షుడు తేతలి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం



అయ్యలూరులో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

నంద్యాల ఎన్నికల్లో

అనపర్తి ఎమ్మెల్యే ప్రచారం

అనపర్తి : నంద్యాల నియోజకవర్గంలో త్వరలో జరుగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయాన్ని కోరుతూ శుక్రవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అయ్యలూరులో ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాలలో తెలుగుదేశం పార్టీకి విశేష ఆదరణ లభిస్తోందని, ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ద్వారంపూడి సూరారెడ్డి, టీడీపీ కార్యదర్శి మామిడిశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

' అన్న అమృతహస్తం' సద్వినియోగం చేసుకోండి

అనపర్తి : గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ కోసమే అన్న అమృతహస్తం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్టు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మహేంద్రవాడలో అన్న అమృతహస్తం పథకాన్ని ప్రారంభించారు. సర్పంచ్ అన్న పూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా మహిళలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేస్తారని అన్నారు. ఈ సందర్భంగా 25 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి చీర, సారెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి నారాయణరెడ్డి, పొలమూరు నీటి సంఘం అధ్యక్షుడు తేతలి సత్తిరెడ్డి, ఉప సర్పంచ్ తేతలి అబ్బ్బాస్‌రెడ్డి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణాంజలి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అన్న అమృతహస్తం పథకాన్ని ప్రారంభిస్తున్న మూలారెడ్డి



ఎంపీడీవో సేవలు అభినందనీయం

ఆలమూరు: ఆలమూరు ఎంపీడీవో నాతి బుజ్జి సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఆలమూరులో శుక్రవారం స్థానికి సహకార సంఘం కార్యాలయంలో ఆమె జన్మదినం సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గందం బంగారుబాబు, ఆలమూరు ఎఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు, సహకార సంఘం అధ్యక్షుడు వంటిపల్లి సతీష్‌కుమార్, నాయకులు సలాది నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ ఫిదా
సత్యగౌరి గౌతమ్‌నందా

' సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

వైఎస్ జగన్‌ను కఠినంగా శిక్షించాలి'

అనపర్తి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు శుక్రవారం అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.రజనీకుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కర్రి వెంకటరామారెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన అలిపిరి ఘటన జరిగిన నేపథ్యంలో జగన్ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా జగన్ వ్యాఖ్యలు చేయడం జగన్మోహనరెడ్డికి తగదని అన్నారు. ముఖ్యమంత్రిపై కుట్ర పన్నే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదానరెడ్డి, తేతలి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ రజనీకుమార్‌కు ఫిర్యాదు అందజేస్తున్న టీడీపీ నాయకులు



మడికి గ్రామసభలో పాల్గొన్న నాయకులు, అధికారులు

'గృహనిర్మాణాలు ప్రారంభించాలి'

ఆలమూరు: రాష్ట్రప్రభుత్వం అందజేస్తోన్న గృహనిర్మాణ లబ్ధిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పలువురు నాయకులు, అధికారులు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక కోసం శుక్రవారం ఆలమూరు మండలం మడికి, ఆలమూరు, చొప్పెల్ల, చెముడులంక, జొన్నాడ, మూలస్థానం సర్పంచ్‌లు గుత్తుల సీతామహాలక్ష్మి, గందం బంగారుబాబు, మెర్ల సత్యవతిగోపాలస్వామి, బుడిగ వీరవెంకట్రావు, చాపల రూతియ్య, యరంశెట్టి వెంకయమ్మల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈసభలలో ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, తహసీల్దార్ కె.పద్మావతి, ఎంపీడీవో నాతి బుజ్జి, ఈవోపీఆర్డీ పి.బొజ్జిరాజు, గృహనిర్మాణశాఖ ఏఈ ఎస్.జేజుబాబు పాల్గొన్నారు. లబ్ధిదారులు త్వరిత గతిని నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు.

★★★★★★

ఆంధ్రజ్యోతి

6

గోదావరి సిటీ

శనివారం 5/8/2017

ఆంధ్రజ్యోతి సిటీ ప్లస్



క్వాలిటీ కంట్రోల్.. ఏం చేస్తోంది?



నగరంలో చిన్నపాటి వర్షానికే ఛిద్రమైన రహదారి

రెండేళ్లకే ఛిద్రమౌతున్న రోడ్లు... బయటపడుతున్న నాణ్యత

ప్రజాధనం దుర్వినియోగానికి బాధ్యులెవరు? నాణ్యత బాధ్యత వారిదే...

నగరంలో పుష్కరాల నిధులతో వేసిన రోడ్ల నాణ్యత ఇప్పుడిప్పుడే బయట పడుతోంది. ప్రమాణాలు పాటించకపోతే కొత్తలో సూపర్‌గా కని పించినా తర్వాత ప్రమాదాలకు నెలవుగా మారతాయి. ప్రజల దైనందిన జీవనంలో ప్రతిరోజు ఉపయోగంలో ఉండే రోడ్లు, డ్రైన్లు వంటివి పాడైతే ఆ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. మౌలిక సదుపాయాల కల్పన ఎంత ముఖ్యమో వాటిలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. లేకుంటే ప్రజాధనం అనవసరంగా అనుకున్న దాని కంటే రెట్టింపు ఖర్చవుతుంది. పనులు చేసినప్పుడు నాణ్యత తగ్గించడం ఒక నష్ట మైతే, మళ్లీ ఆ పనులు చేయడానికి వెచ్చించే వ్యయం మరో నష్టం.

● రెండేళ్లలో ఛిద్రం

2015, జూలైలో జరిగిన గోదావరి మహాపుష్కరాలకు నగరానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చింది. ఆ మేరకు అభివృద్ధి, మౌలిక అవసరాల పనులు కూడా చేపట్టారు. నిధుల కొరత లేకపోవడంతో పనులు చకచకా లాగించే శారు. కేటాయించిన నిధుల్లో స్వల్ప మొత్తం మినహా ఆ సమయంలో బిల్లులు కూడా అంతే వేగంగా చెల్లించారు. కోట్లాది రూపాయలతో ఆర్‌అండ్‌బీ, నగర పాలక సంస్థల ఆధ్వర్యంలో ప్రధాన రోడ్లతోపాటుగా ఓ మోస్తరు రోడ్లు కూడా నిర్మించారు. జేఎన్ రోడ్, కంబాలచెరువు సమీపంలో చెరుకూరి స్వర్ణాంజలి, తిలక్‌రోడ్, రైల్వేస్టేషన్‌రోడ్, లాలాచెరువు రోడ్, తదితర రహదారులు అస్ఫాల్ట్ (తారు) రోడ్లు వేశారు. కాని వాటిలో సరైన నాణ్యతా ప్రమాణాలు పాటిం చడం లేదని అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. అవి ఇపుడు నిజమయ్యాయి. ఈ రహదారులన్నీ పై లేయర్(ఎస్‌డీబీసీ) లేచిపోవడంతోపాటు గోతులమ యంగా మారిపోయాయి. ఈ లేయర్‌లో ఉపయోగించే 10ఎంఎం స్టోన్ (సాదా) చిప్స్ అస్తవ్యస్తంగా రోడ్లపై ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ లేయర్ 25 ఎంఎంతో వేస్తారు. ఇది పాడైతే అసలు రోడ్డు 50 ఎంఎంతో వేసిన బీఎం లేయర్ పోతుంది.



నగరంలో మరో రహదారి దుస్థితి

● చిన్నపాటి వర్షాలకే ఇలా..

ఈ ఏడాది వర్షాకాలం సీజన్ మొదలై పూర్తిగా వర్షాలు పడిన సందర్భం లేవనే చెప్పవచ్చు. అల్పపీడన ప్రభావంతో మూడు నాలుగు రోజులు వర్షాలు కురవడం ఆ పై పదిరోజులు విరామం ఈపాటి వర్షాలకే రోడ్లపై లేయర్ లేచిపోయిందంటే నాణ్యతా ప్రమాణాలపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

● నాణ్యత చూస్తున్నారా...?

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించకుంటే కోట్లాది ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరవుతుంది. నాణ్యతా ప్రమాణాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయడా

● అసలు సరంజామా ఉందా?

క్వాలిటీ కంట్రోల్ సంస్థ వద్ద ఎగ్రిమెంట్ ప్రకారం ల్యాబ్, దానిలో పరీక్ష లకు సంబంధించిన పరికరాలు, తారు, సీసీ రోడ్లకు పని జరుగుతున్న సమయంలో అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించే పరికరాలు ఉండాలి. అవి ఎంతవరకూ ఉన్నాయో అధికారులు పరిశీలించాల్సి ఉంది. అర్హతలు కలి గిన సిబ్బంది కూడా ఉండాలి. పనిచేసే సమయంలో కంకర, సిమెంట్ వంటి వాటిని వీరు ఎప్పటికప్పుడు ధృవీకరించాల్సి ఉంటుంది. తారురోడ్లు వేసే సమయంలో తారు శాతం తెలుసుకోవడానికి పని వద్ద చేసే బెంజీన్ పరీక్ష కూడా చేస్తున్నట్టు ఎక్కడా కనబడడం లేదు. ఎంతో కొంత ఫైన్ వేస్తే సరిపోతుంది అన్న విధంగా ఉండడం వల్లే ఖర్చుపెట్టిన వ్యయానికి తగిన విధంగా పనులు ఉండడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

● సామర్థ్యం ఉందా?

గతం కంటే ప్రస్తుతం నగరపాలక సంస్థ కోట్లాది రూపాయలతో చాలా అభివృద్ధి పనులు నిర్వహిస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై గట్టిగానే దృష్టిసారించారు. ఇన్నింటిని తనిఖీ, పరీక్షలు చేసే సామర్థ్యం క్వాలిటీ కంట్రోల్ సంస్థ వద్ద ఎంతవరకుంగా ఉందనే దానిపై అను మానాలు వ్యక్తమౌతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది. లేకుంటే స్వల్ప కాలం తర్వాత ధ్వంసమయ్యే పనులతో ప్రజల నుంచి వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుంది. ఇది ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెచ్చే అవకాశం లేకపోలేదు.

నికి ఆర్‌అండ్‌బీలో ప్రత్యేక విభాగం ఉంటే నగరపాలక సంస్థలో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సంస్థ ఉంది. దీనికి నగరపాలక సంస్థ లక్షలాది రూపా యలు చెల్లిస్తుంది. అయినా నాణ్యతా ప్రమాణాల్లో లోపాలు ఎందుకు వస్తు న్నాయనే ప్రశ్నలు నగరవాసుల్లో రేకెత్తుతున్నాయి. సదరు సంస్థ కచ్చిత త్వంతో నాణ్యతా పరీక్షలు చేస్తే ఇపుడు రెండేళ్లకే రోడ్లు పాడయ్యే పరిస్థితి ఎందుకు వస్తుందని అంటున్నారు. నామమాత్రంగా ఫైన్‌లు విధించి సరిపెడు తున్నట్టుగా ప్రజల నుంచి వినిపిస్తోంది. ఈ తీరు నగరపాలక సంస్థకు నష్టం కొండంత అయితే ఫైన్ పావలా అన్నట్టు ఉందంటున్నారు. నాణ్యత కాగితా లపై కచ్చితంగా ఉంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు అవి ఎంతవరకు కచ్చి తమైనవో బహిర్గతం చేస్తున్నాయి.

-దేవీచౌక్(రాజమహేంద్రవరం)

పిల్లల మేధస్సుకు పదును పెట్టే ఎగ్జిబిషన్

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



ట్రిక్‌ఆర్ట్‌సెల్ఫీలో కలాంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న గోరంట్ల

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ప్రస్తుతం ఉన్న విద్యావిధానానికి వాస్త వికతను జోడించే విధంగా మానవుని మరో సృష్టి రోబోటిక్ విధానమని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. స్థానిక వీఎల్‌పురం జంక్షన్ సమీపంలో మార్గాని ఎస్టేట్స్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్‌లూమ్, హ్యాండీక్రాఫ్ట్, ఫన్‌ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన రోబోటిక్ జంతువులు సహజత్వానికి దగ్గరగా ఉండి వాస్తవంగా మనకళ్లముందు తిరు గుతున్న అనుభూతిని కలిగిస్తున్నాయన్నారు. రోబోటిక్ సాంకేతికతతో పనిచేస్తున్న వీటి ద్వారా విద్యార్థులు తమ మేధస్సును మెరుగుపరచుకునేం దుకు ఉపయోగపడతాయన్నారు. వీటితోపాటు ట్రిక్‌ఆర్ట్‌సెల్ఫీషో అనేది కళాకా రుడి ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ఈ ఎగ్జిబిషన్ పిల్లల మెదడుకు, మేధస్సుకు పదును పెట్టేవిధంగా ఉందని చెప్పారు. నిర్వాహకులు రాజశేఖర రెడ్డి, కె.సత్య మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే 15ఏళ్లగా భారీస్థాయిలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక అంశంతో నగరవాసులను అలరిస్తున్నామని తెలిపారు. దానిలో భాగంగా ఈ ఏడాది దేశంలోనే మొదటిగా రోబోటిక్ యానిమల్ షోను భారీ జంతువనమా నాలతో ఉంచామన్నారు. ట్రిక్‌ఆర్ట్‌సెల్ఫీషో కూడా ఎంతగానో ఆకర్షిస్తుందని చెప్పారు. వీటితోపాటు 100కుపైగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో వస్త్రాలు, అలం కార తదితర వస్తువులు, పలురకాల తినుబండారాలు అందుబాటులో ఉంచా మన్నారు. చిన్నారులు కేరింతలు వేసేలా వాటర్ బోటింగ్, స్నో వరల్డ్, జెయిం ట్‌వీల్ వంటి ఎమ్యూజ్‌మెంట్‌రైడ్స్ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయ న్నారు. నగర వాసులకు, పిల్లలకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచే గొప్పవేదికగా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇది సందర్శకులకు పూర్తిస్థాయి వినోదాన్ని పంచుతుందని, దానిలో ఎలాంటి సందేహం లేదన్నారు. కార్యక్ర మంలో నగర బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

13న గాంధీభవన్‌లో శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

భానుగుడి: శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీన గాంధీభవన్‌లో శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించనున్నారు. ది గోదావరి కళా కౌముది ఫౌండేషన్ అధ్యక్షుడు బాజీబోయిన వెంకటేశ్‌నాయుడు ఆధ్వర్యంలో 1 నుంచి 5వ తరగతి వరకు జూనియర్స్ 6 నుంచి 10వ తరగతి వరకు సీనియర్స్‌గా పోటీలు నిర్వహిస్తారు. పాల్గొనే వారు పద్యం కానీ, శ్లోకం కానీ చెప్పి దాని తాత్పర్యం చెప్పాల్సి ఉంటుంది. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఇతర వివరాలకు 98669 31117, 9154012485 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.



పి.వెంకటాపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

పి.వెంకటాపురం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం పి.వెంకటాపురంలో రూ.27 లక్షల 14వ ఆర్థిక సంఘం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పి.వెంకటాపురంలో సీసీ రోడ్ల నిర్మాణం 100 శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. అనంతరం పండూరు రక్షిత నీటి పథకం పనులను ఎమ్మెల్యే పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ పుల్ల సుధాచందు, జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతీచలపతి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ప్రకాష్ గౌడ్, వైస్ ఎంపీపీ కర్రి గోపాలకృష్ణ, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, పలువురు జన్మభూమి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య

భానుగుడి: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య పేర్కొన్నారు. శాంతినగర్‌లో గల ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 డివిజన్లలోనూ పార్టీ బలంగా ఉందన్నారు. అన్ని డివిజన్లలోనూ నాయకులు, కార్యకర్తలు ఉన్నారన్నారు. అన్ని డివిజన్లలో పోటీకి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారన్నారు. మెజారిటీ స్థానాలు గెలుపొంది మేయర్ పదవిని కైవసం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. చైనా వస్తువులను ప్రజలెవ్వరూ వినియోగించరాదని కోరుతున్నామన్నారు. మన దేశంలో వ్యాపారాలు చేసి లాభాలు సంపాదించి మన దేశం పైకి దండెత్తడానికి చైనా కుటిల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కోట్లాది రూపాయల దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నగర శాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్ మాట్లాడుతూ 50 డివిజన్లలోనూ పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో కవికొండల భీమశంకర్, చిక్కా రమేష్, చిట్నీడి శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ గంగాధర్, పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాలకొండయ్య





ఆసుపత్రిలో రోగికి పండ్లు అందజేస్తున్న ఎన్‌ఆర్ కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రంగసామి జన్మదినం

యానాం: పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి, ఎన్‌ఆర్ కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.రంగసామి 68వ జన్మదినాన్ని యానాంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యానాం శాఖ అధ్యక్షుడు వెలగా రాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తిరుకోటి భైరవస్వామి, ధూళిపూడి సత్తిరాజు ఆధ్వర్యంలో సర్కిల్ ది యానాంలో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో కోశాధికారి కాపగంటి రాంబాబు, రీజెన్సీ కార్మిక నాయకులు విల్సన్, దుగుదుర్తి శ్రీహరి, గుత్తుల జయరామారావు, బుజ్జి, సుబ్బన్న, రాయుడు, వెంకటరావు, నారాయణ, రాజేశ్వరి, చెల్లాయమ్మ, నాగేశ్వరరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా రంగసామి అభిమానులు అంబేద్కర్ సర్కిల్ వద్ద సుమారు 68 కిలోల కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. తిరుకోటి భైరవస్వామి, మల్లాడి శామ్యూల్, దుగుదుర్తి శ్రీహరి, గుత్తుల జయరామారావు ఆధ్వర్యంలో అభిమానులకు కేక్ పంచారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ మల్లికార్జున

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు

గొల్లప్రోలు: పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయం పక్కన వెనుక భాగంలో పీహెచ్‌సీకి చేర్చి నగర పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలకు కేటాయించిన స్థలాలను ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఇక్కడ 30 సెంట్ల వంతున కార్యాలయాలకు స్థలం అవసరమని ప్రతిపాదించారు. తహసీల్దారు కార్యాలయానికి ప్రతిపాదించిన స్థలం భవన నిర్మాణానికి అనువుగా లేదని జేసీ అభిప్రాయపడ్డారు. దీనితో ప్రత్యామ్నాయంగా ఇతర స్థలాలతో పాటు పాపయ్యచావిడి వీధి సమీపంలో తొలగించి మరుగుదొడ్డి స్థలాన్ని పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయం సమీపంలో స్థలానికి ముంపు బెడద ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయాలను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అదే సమయంలో నగర పంచాయతీ కార్యాలయానికి సంబంధించి కేటాయించిన స్థలం భవన నిర్మాణానికి అనువుగా ఉంటుందని గుర్తించారు. నగర పంచాయతీ కార్యాలయానికి రూ.50 లక్షలు, తహసీల్దారు కార్యాలయ భవనానికి రూ.60 లక్షలు కేటాయించారు. అనంతరం అధికారులతో ప్రతిపాదనలపై సమీక్షించారు. జేసీ వెంట కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు, గొల్లప్రోలు తహసీల్దారు వై.జయ, కమిషనరు సత్యనారాయణమూర్తి, హౌసింగ్ ఈఈ ఆది సుబ్రహ్మణ్యం, డీఈ కేవీ సత్యనారాయణ, ఏఈలు సత్యనారాయణ, సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

కాకినాడ పోర్ట్ ఏరియాలో అమ్మోనియా లీక్?


నాగమల్లితోట జంక్షన్: కాకినాడ పోర్ట్ ఏరియాలో శుక్రవారం షిప్ నుంచి దిగుమతి చేస్తుండగా అమ్మోనియా లీక్ అయినట్లు ప్రచారం సాగింది. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయితే దీనిపై ఎటువంటి సమాచారం లభ్యం కాలేదు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌రెడ్డిని సంప్రదించగా కాకినాడ పోర్ట్ ఏరియాలో ఎటువంటి అమ్మోనియా లీక్ జరగలేదని తెలిపారు. అమ్మోనియా లీక్ అంశంపై కోరమండల్ కర్మాగారంలో శుక్రవారం మాక్‌డ్రిల్ నిర్వహించామే తప్ప ఎటువంటి లీక్ సంఘటనలు జరగలేదని తెలిపారు.

వాకలపూడిలో ఎక్సైజ్ కమిటీ సమావేశం

వాకలపూడి (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి అధ్యక్షతన ఎక్సైజ్ గ్రామ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. తర్వాత నిర్వహించే 19వ తేదీ సమావేశానికల్లా వాకలపూడిలోని బెల్ట్ షాపులను గుర్తించి కమిటీకి తెలపాలని ఎంపీడీవోకు సూచించారు. కమిటీ సభ్యులైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రత్నం, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ జగ్గారావు, కె.లక్ష్మి, గౌస్య, దుర్గ, కన్వీనర్, వీఆర్వో మహ్మద్‌రాజా పాల్గొన్నారు.

కరప గ్రూపు దేవస్థానాల

ఈవోగా సత్యనారాయణమూర్తి



కరప: కరప గ్రూపు దేవస్థానాల కార్యనిర్వాహక కార్యదర్శిగా వడ్డాది సత్యనారాయణమూర్తి నియమితులయ్యారు. ప్రస్తుత ఈవో మొర్తా మురళీవీరభద్రరావు గ్రేడ్-1 ఈవోగా పదోన్నతిపై పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం సమీపంలోని బండి ముత్యాలమ్మ ఆలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పుట్టకొండ గ్రూపు దేవస్థానాల ఈవోగా పని చేస్తున్న సత్యనారాయణను నియమిస్తూ ఆ శాఖ ఉప కమిషనరు డీఎల్‌వీ రమేష్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా వడ్డాది శుక్రవారం వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు అర్చకులు విలపర్తి భాస్కరకుమారస్వామి, పెద్దింటి అనంతాచార్యులు ఆశీర్వచనాలు అందజేశారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ దేగల సతీష్‌కుమార్, మాజీ చైర్మన్ సాంబశివరావు, గొర్రిపూడి సత్రం ఈవో చీమలకొండ వెంకటరమణమూర్తి, వార్డెన్ మూర్తి తదితరులు వడ్డాదిని అభినందించారు.

కోరమాండల్ కర్మాగారంలో మాక్‌డ్రిల్

నాగమల్లితోట జంక్షన్: జిల్లాలోని పరిశ్రమల్లో భద్రతపై దృష్టిపెట్టిన పర్యవేక్షణ ప్రత్యేక కమిటీ శుక్రవారం కోరమాండల్ కర్మాగారాన్ని సందర్శించింది. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎంవీ శివకుమారరెడ్డి ఆధ్వర్యంలోని బృందం అమ్మోనియా లీక్ అంశాన్ని ఎంచుకుంది. ఈ అంశంపై సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. కార్మికులకు సంబంధించిన భద్రతా చర్యల కోసం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మాక్‌డ్రిల్‌కు సంబంధించి అధికారులు సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. కోరమాండల్ యూనిట్ హెడ్ ఎం.జ్ఞానసుందరం కంపెనీ యాజమాన్యం భద్రత పట్ల తీసుకుంటున్న వివిధ చర్యలను పర్యవేక్షణ కమిటీకి తెలియజేశారు. అనంతరం సమీక్షా సమావేశం నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అధికారులు, పర్యవేక్షణ విభాగం అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, ఎన్‌ఎఫ్‌సీఎల్ అగ్నిమాపక విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలి

నాగమల్లితోట జంక్షన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2017-18 సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఏ ఐటీఐలో చేరాలనుకుంటున్నారో ఆ ఐటీఐలో 15వ తేదీలోపు దరఖాస్తు అందజేయాలన్నారు. ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 17వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఒరిజనల్ సర్టిఫికెట్లతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. ప్రైవేట్ ఐటీఐలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 18వ తేదీన కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు.



ఫణేశ్వరరావుకు నియామక పత్రం అందజేస్తున్న కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

సొంత గూటికి ఫణేశ్వరరావు

కాంగ్రెస్‌లో తిరిగి చేరిక... ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడిగా నియామకం

కార్పొరేషన్: కాంగ్రెస్‌లో ఉండే స్వేచ్ఛా వాతావరణం మిగతా పార్టీల్లో ఉండదని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు పేర్కొన్నారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి బీజేపీలో చేరిన సబ్బతి ఫణేశ్వరరావు శుక్రవారం తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. పళ్లంరాజు సమక్షంలో ఆయన పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా ఫణేశ్వరరావును ఆంధ్ర, తెలంగాణ ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని పళ్లంరాజు అందజేశారు. ఈ సందర్భంగా పళ్లంరాజు మాట్లాడుతూ కార్మిక సమస్యలపై గతంలో మాదిరిగా ఉద్యమించాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ మాట్లాడుతూ ఫణేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందించారన్నారు. ఎన్నికల అనంతరం కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఆయన బీజేపీలో చేరినా ఇమడలేక తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారన్నారు. ఫణేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు మాతృ సంస్థ అని, సొంతింటికి వచ్చినంత ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, నాయకులు మచ్చా అప్పాజీ, బోనం భాస్కర్, టి.విలియంహేరీ, మట్టా ప్రసాద్, జవ్వాద్ ఆలీ, పంతం నెహ్రూ, ఆకుల వెంకటరమణ, కంభం రాజబాబు, తూము బన్ను, రోకళ్ల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.





జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు, త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

జగన్ వ్యాఖ్యలపై...

భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

కాకినాడ సిటీ: నంద్యాల సభలో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి సీఎం చంద్రబాబునాయుడుని కాల్చి చంపాలని చేసిన ప్రకటనపై జిల్లాలో టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. శుక్రవారం కాకినాడలో పెద్ద మసీదు వద్ద జగన్ దిష్టిబొమ్మను టీడీపీ నాయకులు దహనం చేసి ఆందోళన చేపట్టారు. వెంటనే జగన్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుపై పరుష వ్యాఖ్యలు చేసిన జగన్‌ను అరెస్టు చేయాలని త్రీటౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే ఊరుకోబోమని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గ్రంధి బాబ్జీ హెచ్చరించారు. సుమారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న సీఎం చంద్రబాబుపై జగన్ పరుష భావజాలాన్ని ప్రదర్శిస్తే సభ్య సమాజం ఊరుకోదన్నారు. రాజకీయంలో వ్యక్తిగత విలువలు అవసరమన్నారు. నైతిక విలువలు, తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని అవినీతి కార్యకలాపాలకు అక్రమార్జనకు దిగిన జగన్‌కు చంద్రబాబును విమర్శించే హక్కు లేదని పేర్కొన్నారు. జగన్ తక్షణం క్షమాపణ చెప్పాలని టీడీపీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు గదుల సాయిబాబు డిమాండ్ చేశారు. ఆందోళనలో టీడీపీ నాయకులు నున్సం హదేవర విశ్వనాథం, ఎంఏ సయీద్, గుత్తుల రమణ, చవ్వాకుల రాంబాబు, సంగాడి నందం, యాళ్ళ పట్టాభి ఈవీ నాయుడు, బచ్చు శేఖర్, వాసిరెడ్డి రాంబాబు, ప్రశాంతి, రాము, చింతలపూడి రవి, అరదాడి శివ తదితరులు పాల్గొన్నారు.



కంచాలపై గరిటెలతో వాయిస్తూ నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కాపులను బీసీల్లో చేర్చే హామీ నిలబెట్టుకోవాలి

కార్పొరేషన్: కాపులను బీసీల్లో చేర్చే హామీని టీడీపీ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం లచ్చిరాజు వీధిలో కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ మంజునాథ కమిషన్ గడువు ముగిసినా నివేదిక ఇవ్వకుండా పొడిగిస్తూ వస్తున్నారన్నారు. మంత్రులు ఇదిగో ఇచ్చేస్తామంటున్నారని, మంజునాథ కమిషన్ నివేదిక ప్రకారం చేరుస్తారా, ప్రభుత్వం సొంతంగా నిర్ణం తీసుకుంటుందా అని వెల్లడించాలన్నారు. కాపులకు రాజకీయ రిజర్వేషన్ అవసరం లేదని, కేవలం విద్య, ఉద్యోగాల్లో అవకాశాల కోసమే బీసీ రిజర్వేషన్ కల్పించాలన్నారు. దీనిపై ముద్రగడ పద్మనాభం తలపెట్టిన పాదయాత్రకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. పాదయాత్ర ఎప్పుడు నిర్వహించినా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అండగా నిలుస్తారన్నారు. పాదయాత్ర నిలుపుదల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వం వృథా చేస్తున్నదన్నారు. కిర్లంపూడిలో పోలీసు, పారా మిలటరీ బలగాలను ఏర్పాటు చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదన్నారు. ప్రభుత్వం అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆందోళనలో పీసీసీ కార్యదర్శి తూము బన్ను, నాయకులు మత్సా అప్పాజీ, ఆకుల వెంకటరమణ, రోకళ్ల సత్తిరాజు, బోనం భాస్కర్, మట్టా ప్రసాద్, ఫిరంగు శ్రీనివాస్, జవ్వాద్ ఆలీ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఆనంద్	నక్షత్రం
అంజని	ఇదేం దెయ్యం
గీత్	జబ్ మేరీ మీట్ సిజల్ (హిందీ)
సంగీత్	గౌతమ్‌నంద
దేవిస్ప్రీన్1	గౌతమ్‌నంద
దేవిస్ప్రీన్ 2	ఫిదా
దేవిస్ప్రీన్ 3	జబ్ మేరీ మీట్ సిజల్ (హిందీ)
శ్రీప్రియ	వశం
పద్మప్రియ	డీజే దువ్వాడ జగన్నాథం
సీ1	దర్శకుడు
సీ2	నక్షత్రం
మయూరి	నక్షత్రం
సత్యగౌరి	వాయర్ (ఇంగ్లీషు)
తిరుమల	నిన్ను కోరి
వీర్‌కమల్	అమీతుమీ
లక్ష్మీ	నక్షత్రం

జీజీహెచ్ పారిశుధ్య కార్మికుల ధర్నా

పాతబస్టాండ్ సెంటర్: బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ కాకినాడ జీజీహెచ్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ అనుబంధ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న ఆందోళన శుక్రవారం నాల్గవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సీహెచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ చాలా కాలంగా జీజీహెచ్‌లో సేవలందిస్తున్న తాము సక్రమంగా రాని అరకొర వేతనాలతో రోగులకు సేవలందిస్తున్నామన్నారు. మూడు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఆగస్టు నుంచి ప్రారంభమయ్యే నూతన శానిటేషన్ విధానంలో బకాయి వేతనాల చెల్లింపు, జీతాల పెంపుపై కాంట్రాక్టరుతో అంగీకార పత్రం రాయించుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తమ డిమాండ్లను ఈ నెల 10వ తేదీలోపు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఆందోళనలో శేషు, రమేష్, వీవీఎస్ కుమార్, లక్ష్మీప్రియ, శారద, మంగతాయారు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



జీజీహెచ్ ఆవరణలో ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కాకినాడ రూరల్‌లో పూర్తయిన ఉపాధ్యాయుల బదిలీలు

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండల పరిధిలో ఉపాధ్యాయుల బదిలీ పూర్తయిందని మండల విద్యాశాఖాధికారి ఎల్.గణేష్ బాబు తెలిపారు. 83 మంది ఎస్జీటీలు, 8 మంది పీఎస్ హెచ్‌ఎంలుగా బదిలీపై వచ్చారన్నారు. మండలం నుంచి వివిధ క్యాడర్లకు చెందిన 66 మంది ఉపాధ్యాయులు ఇతర మండలాలకు బదిలీ అయ్యారన్నారు. వారిలో లాంగ్వేజ్ పండిట్, పీఎస్ హెచ్‌ఎంలుగా ముగ్గురు, 62 మంది ఎస్జీటీలు ఉన్నారన్నారు. 24 మంది ఉపాధ్యాయులు ఇదే మండలంలో వివిధ చోట్లకు సర్దుబాటు అయ్యారన్నారు.




నడకుదురు, కరపలలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

వరలక్ష్మీ వ్రత శోభ

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కరప: శ్రావణ మాసంలో రెండో శుక్రవారం కావడంతో మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కరప, పెనుగుదురు, నడకుదురు, అరట్లకట్ట, వేళంగి, గొర్రిపూడి, వేములవాడ, వాకాడ, సిరిపురం, విజయరాయుడుపాలెం, గురజానపల్లి, పెద్దాపురప్పాడు, కొంగోడు, జడ్.బావారం, కొరుపల్లి గ్రామాల్లో దుర్గాదేవి, సంతోషిమాత, శివాలయాలు ఉదయం నుంచీ భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మికత నెలకొంది. శ్రావణమాసంలో రెండో శుక్రవారానికి ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా ప్రతీ ఇంట మహిళలు భక్తితో వరలక్ష్మీదేవి వ్రతాలను ఆచరించారు. అనంతరం సమీపంలోని ఆలయాలకు వెళ్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. కరప వేణుగోపాలస్వామి ఆలయంలో అమ్మవారిని రూ.2.50 లక్షల కరెన్సీతో అలంకరించి భక్తుల దర్శనానికి అనుమతి ఇచ్చారు. కరప గ్రామానికి చెందిన గొల్లపల్లి గంగారావు కుటుంబసభ్యులు అమ్మవారికి ఆరు గ్రాములతో చేయించిన బంగారు నేత్రాలు, బొట్టును ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ డీహెచ్‌వీ సాంబశివరావుకు అందజేయగా వాటిని అమ్మవారికి అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు పెద్దింటి అనంతాచార్యులు, సూర్యనారాయణ, గోపాలకృష్ణలు స్వామి, అమ్మవార్లకు పూజాధికాలు నిర్వహించారు. నడకుదురు శివాలయంలో సమరతసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. గ్రామంలోని వందలాది మంది మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించి ప్రసాదం స్వీకరించారు. ఆయా గ్రామాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, సమరత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ బుద్దాల వీర వెంకట సత్యనారాయణ, ముమ్మిడి పెదకాపు, దేవాదాయ శాఖ సిబ్బంది దేవిశెట్టి రామారావు, చీర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




కరపలో అమ్మవారికి బంగారు నేత్రాలు, బొట్టు బహూకరిస్తున్న గంగారావు కుటుంబసభ్యులు

సీఎంపై జగన్ వ్యాఖ్యలు అర్థరహితం

గొల్లప్రోలు: రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, అవి ఆయన ఫ్యాక్షన్ లక్షణాలను తెలుపుతున్నాయని టీడీపీ నాయకులు అన్నారు. గొల్లప్రోలులో శుక్రవారం సాయంత్రం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో చంద్రబాబు ప్రజాభిమానం పొందుతున్నారని చెప్పారు. ఇది సహించలేకే జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ బాటలోనే రోజా నడుస్తున్నదని విమర్శించారు. వీరు తమ తీరు మార్చుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ గొల్లప్రోలు పట్టణ శాఖ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, నీటి సంఘం అధ్యక్షుడు కడారి బాబ్జీ, కేదారశెట్టి నానాజీ పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణ దరఖాస్తుల పరిశీలన

కరప: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను శుక్రవారం అధికారులు పరిశీలించారు. కరప మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు ఆధ్వర్యంలో వచ్చిన దరఖాస్తులను విభజించారు. మండల గ్రామాల నుంచి పలువురు యువతీ, యువకులు కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం రెండు, ఎస్టీ రుణాల కోసం రెండు, ఎస్సీ రుణాల కోసం 60, బీసీ రుణాల కోసం 167, ఓసీ కార్పొరేషన్ రుణాల కోసం 142 దరఖాస్తులు వచ్చాయని ఆయన చెప్పారు. వీటిని ఆయా బ్యాంకులకు పంపిస్తామని, మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం ఎంపిక చేసిన జాబితాను ఆయా కార్పొరేషన్లకు పంపిస్తామన్నారు. పరిశీలనలో జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీడీవో భీమశంకరరావు

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	గౌతమ్‌నంద
శ్రీవీరేశ్వర	నక్షత్రం
సత్య (నీలపల్లి)	దర్శకుడు
దేవీమహల్(తాళ్లరేవు)	నక్షత్రం

యానాం సమాచారం





యానాంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం

యానాం: యానాం శివారు దరియాలతిప్ప-గిరియాంపేట మార్గమధ్యలో ఉన్న బాలకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అర్చకుడు శర్మ నేతృత్వంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమ, విశేష పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. యానాంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లను నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరింపజేసి విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రెండో శుక్రవారం కావడంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



ప్రత్యేక అలంకరణలో బాలకనకదుర్గ అమ్మవారు



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధనరావు

మహిళా సాధికారతపై చర్చ

యానాం: మహిళా సాధికారత, మహిళా పారిశ్రామికవేత్తలు ఎదుర్కొనే సవాళ్లపై ఎస్ఆర్‌కే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రూసా సహకారంతో శుక్రవారం ఉదయం చర్చా వేదిక నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ జయరాజ్ డేనియల్ తెలిపారు. ఇందులో యానాం చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు, జగ్గంపేట ప్రభుత్వ కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ షేక్ దర్గామదీనా, ఎస్‌బీఐ యానాం శాఖ మేనేజరు కళ్యాణి ప్రసంగించారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి వరుగు భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

యానాం: యానాం శివారు దరియాలతిప్పలో కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) నిర్వహించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు దరఖాస్తు ఫారాల కోసం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 14వ తేదీలోగా సమర్పించాలని కోరారు.



వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

ఆత్రేయపురం: వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని డీఎల్‌పీవో డీవై నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్రేయపురం మండలం తాడిపూడి, వసంతవాడ, అంకంపాలెంలో ఆయన పర్యటించారు. మూసుకుపోయిన డ్రెయినేజీలను శుభ్రంచేసే కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు అపారిశుధ్య నిర్మూలనా చర్యలు చేపట్టి బ్లీచింగ్ నిర్వహించాలన్నారు. కార్యదర్శులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, గంగాధరరెడ్డి, శివ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఇరిగేషన్ అతిథి గృహం

ఆత్రేయపురం: డెల్టాకు ఆయువుపట్టుగా ఉన్న లొల్ల లాకుల వద్ద ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఇరిగేషన్ అతిథి గృహం శిథిలావస్థకు చేరింది. లొల్ల లాకుల వ్యవస్థను పటిష్టపరిచేందుకు ఇరిగేషన్ అధికారుల బృందం తరచూ రావడంతో అతిథి గృహం ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఈ అతిథి గృహం నుంచే పనులను పర్యవేక్షించేవారు. మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులు ఇరిగేషన్ అతిథి గృహంలో బస చేసేవారు. నీటి సంఘ సమావేశాలు ఇరిగేషన్ అధికారుల సమీక్షలు ఇక్కడి నుంచి నిర్వహించేవారు. గత కొన్నేళ్ల నుంచి ఇరిగేషన్ అతిథిగృహం శిథిలస్థితికి చేరుకుంది. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. మందుబాబులు ఈ అతిథి గృహంలో పార్టీలు నిర్వహిస్తున్నారు. అధికార యంత్రాంగం దృష్టిసారించి అతిథిగృహాన్ని ఆధునికీకరించాలని రైతులు కోరుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



లొల్ల లాకులవద్ద శిథిలస్థితిలో ఇరిగేషన్ అతిథి గృహం

• మినీ ఇంటర్వ్యూ



18వేల హెక్టారులలో వరినాట్లు పూర్తి

సీహెచ్‌కెవి.చౌదరి, ఏడీఏ, ఆలమూరు

●ఈ ఏడాది సార్వాలో సబ్‌డివిజన్‌లో వరిసాగు ఎంత జరుగుతుంది?

ఆలమూరు, మండపేట, కపిలేశ్వరపురం మండలాల పరిధిలో 18వేల హెక్టారులలో వరిసాగు జరుగుతుంది. వరి నాట్లు నూరు శాతం పూర్తి చేశారు. దీనిలో ఏడువేల హెక్టారులలో వెదజల్లు పద్ధతి ద్వారా సాగు జరుగుతుంది.

●సార్వా సాగుకు ఎరువులు అందుబాటులో ఉన్నాయా?

సబ్ డివిజన్ పరిధిలో వరిసాగుకు ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. ఎటువంటి ఇబ్బంది లేదు.

●మట్టి నమూనా ఫలితాలు రైతులకు అందించారా?

సబ్ డివిజన్ పరిధిలో 6900 మట్టి నమూనాలు సేకరించాము. వాటి ఆదారంగానే ఎరువులు ఉపయోగించాలని రైతులకు సూచనలు ఇస్తున్నాం.

●మట్టి నమూనాలలో ఉన్న లోపాల రైతులకు నివారణకు చర్యలు ఏమిటీ?

మట్టి నమూనాలలో లోపాలు ఉన్న రైతులకు నూరుశాతం రాయితీపై జింక్, బోరాన్, జిప్సమ్‌లను అందించాం.

●ఆలమూరు

ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో భక్తజనం పోటెత్తారు. వాడపల్లి పుష్కరఘాట్ వద్ద మహిళలు పుణ్యస్నానాలాచరించి దీపాలంకరణ నిర్వహించారు. ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు బారులు తీరారు. మూల నక్షత్రం సందర్భంగా జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయాల్లో శ్రావణ సందడి నెలకొంది.

శ్రావణ శోభ

రావులపాలెం రూరల్: వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గృహాల్లోని దేవుని మందిరాలవద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. రావులపాలెం మండలంలోని ఆలయాల్లో భక్తులు పోటెత్తారు.

ప్రత్యేక పూజలు

కొత్త పేట: శ్రావణ శుక్రవారాన్ని మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక భాష్యం స్కూలులో చిన్నారుల సమక్షంలో ఉపాధ్యాయులు స్కూలు ప్రాంగణంలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. భాష్యం విద్యార్థినిని వరలక్ష్మి అమ్మవారి వేషధారణ నిర్వహించారు. ఈసందర్భంగా భాష్యం డైరెక్టర్ రామకృష్ణ, జోనల్ అధికారి గోవిందరాజులు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జేవీ పాల్గొన్నారు.



ఈతకోట కనకదుర్గ ఆలయంలో పూర్ణాలంకరణలో అమ్మవారు



భాష్యం స్కూలులో జరిగిన వరలక్ష్మి వేషధారణలో విద్యార్థిని

ఇసుక అక్రమార్కులపై కఠిన చర్యలు:ఎస్‌ఐ



ఆత్రేయపురం పోలీస్‌స్టేషన్ వద్ద సీజ్‌చేసిన ఇసుకలారీ

ఆత్రేయపురం రాత్రివేళల్లో గుట్టుచప్పుడుకాకుండా గోదావరిలో ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి వెలిచేరులో అక్రమంగా తరలిస్తున్న ఇసుకలారీని సీజ్‌చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమాలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. లారీలు సీజ్ చేసి, కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపారు. అవసరానికి మించి ఇసుక కనిపిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

కాపుల ఆందోళన

ఆత్రేయపురం: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ శుక్రవారం ర్యాలిలో పాదయాత్ర నిర్వహించారు. ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండు చేశారు. కంచం, గరిటెలతో డప్పులు వాయిస్తూ రాత్రి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక రంగా విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో తాడాల పండు, మెర్ల నాగేశ్వరరావు, బందెల వీరన్న, ముత్యాల నాని, అంబటి నాగన్న, పిడతా సత్తిబాబు, అడపా కేశవమూర్తి, రంకిరెడ్డి శ్రీను, ఉంగరాల అబ్బులు, ఎ.వాసు తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్థూపం వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ప్రశిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి రాష్ట్ర నలుమూలలనుంచి వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. అమరవీరుల స్థూపం వద్ద పాదరక్షలు విడిచివెళ్లడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. ఆలయంలో శునకాలు అలజడి సృష్టిస్తున్నాయి. ఈ మేరకు వెంకన్న ఆలయంలో సమస్యల తిష్ఠ అనే శీర్షికన గురువారం వార్తా కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు సమస్యలపై దృష్టి సారించారు. అమరవీరుల స్థూపాన్ని శుభ్రం చేయించి ఇక్కడ పాదరక్షలు నిలపరాదు అనే బోర్డును ఏర్పాటుచేశారు. సమస్యలు ఏర్పడకుండా సిబ్బందిని నియమిస్తునట్లు తెలిపారు. ఆలయాల్లో శునకాలు రాకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

జగన్ క్షమాపణ చెప్పాలి: బండారు

కొత్త పేట: ప్రతిపక్ష వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యను వెనక్కు తీసుకుని భేషరతుగా క్షమాపణ చెప్పాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు డిమాండు చేశారు. శుక్రవారం వాడపాలెంలో జగన్ వ్యాఖ్యలకు నిరసనగా నల్లరిబ్బన్లను కళ్లకు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ తన చేతికానితనాన్ని కప్పి పుచ్చుకోవడానికే ఇలాంటి అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముత్యాల బాబ్జీ, సయ్యపురాజు జనార్దనరాజు, బండారు సంజీవ్, బూశి భాస్కరరావు, బండారు వీరబాబు, గుబ్బల మూర్తి, చీకట్ల అబ్బు, ఆణె లక్ష్మి, మైగాపుల గురవయ్య, త్రిమూర్తులు, విళ్ల వీరమారుతీప్రసాద్, గొర్రెల పటేల్, పడాల సత్యనారాయణరెడ్డి, ఉమా వంగా, నక్కా సూరిబాబు, మల్లేశ్వర దుర్గారావు, చాగంటి నాగరాజు పాల్గొన్నారు.



వాడపాలెంలో నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నేతలు

ఉపాధి వేతనాలు ఇప్పించండి

కొత్త పేట: ఉపాధి కూలీల వేతనాలు త్వరితగతిన ఇప్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మార్పు చైతన్యసంస్థ మండల కన్వీనర్ బీర మహేష్ కోరారు. ఉపాధి కూలీలకు పనులు చేసినా కూలీ డబ్బులు పడడం లేదని బ్యాంకు ఖాతాకు ఆధార్‌లింకు అవ్వలేదని చెప్తున్నారని వాపోయారు. తమ సంస్థ జరిపిన సర్వేప్రకారం మండలంలో సుమారు 1500మంది పనులు చేసినా జీతాలు పడలేదని, ఆన్‌లైన్‌లో మాత్రం ఆధార్‌లింకు అవనట్టు చూపెడుతుందని, కానీ అందరి ఖాతాలకు ఆధార్‌లింకు చేయించుకున్నారన్నారు. అధికారులు చొరవచూపి వారికి న్యాయంచేయాలని కోరారు.

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రావులపాలెం రూరల్: నంద్యాల బహిరంగ సభలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటుచేస్తానని వైసీపీ అధినేత జగన్ ప్రకటించడం అభినందనీయమని ఆర్యవైశ్యసంఘ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీసత్యవేణి అన్నారు. రావులపాలెంలోని వైసీపీ కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అన్ని వర్గాలకు కార్పొరేషన్లు ఉన్నాయని, ఆర్యవైశ్యుల్లో కూడా పేదలున్నారని, వారికి కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా స్పందించిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

ముద్రగడకు పలువురు సంఘీభావం

రావులపాలెం రూరల్: గోపాలపురానికి చెందిన కాపు జేఏసీ నాయకులు శుక్రవారం కిర్లంపూడి పయనమై వెళ్లారు. ఈసందర్భంగా కాపు పోరాట ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం స్వగృహంలో ముద్రగడను ఆయనతోపాటు ఉన్న కాపుపోరాటసమితి నాయకుడు ఆకుల రామకృష్ణను కలిసి సంఘీభావం తెలిపారు. ముద్రగడ పాదయాత్ర వెంట తామంతా ఉంటామని వారన్నారు.

జగన్‌ను విమర్శించేస్థాయి టీడీపీకి లేదు

రావులపాలెం రూరల్:

వైసీపీ అధినేత జగన్‌ను విమర్శించే స్థాయి టీడీపీకి లేదని జడ్పీ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల సభ విజయవంతమవడంతో ఓటమి భయంతో మతిభ్రమించి జగన్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపింది టీడీపీయేనన్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

ఆత్రేయపురం: రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కొత్తపేట రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పేరవరంలో విత్తన పథకం తొలి దశ శిక్షణా కేంద్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలందించారు. విస్తరణాధికారులు మృదుల, అశోక్‌బాబు, కె.అశ్వినీకుమారి పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహాలు

ఆత్రేయపురం: గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపికచేసి, గృహనిర్మాణాలు చేపడతామని అంకంపాలెం సర్పంచ్ కరుటూరి నరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్రేయపురం మండలం అంకం పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గృహ నిర్మాణ గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఎల్‌పీవో డీవై నారాయణ, హౌసింగ్ ఏఈ పరబ్రహ్మం, డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరుటూరి వరప్రసాద్, కార్యదర్శి హిమబిందు పాల్గొన్నారు.



• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	గౌతమ్‌నందా
అక్షర-2	నక్షత్రం
పద్మశ్రీ	దర్శకుడు
వెంకటేశ్వర	ఫిదా

చెట్లు తొలగింపు వేలం ఖరారు

కపిలేశ్వరపురం: మండలంలోని వాకతిప్ప ప్రాథమిక పాఠశాలలో ఉన్న క్యాగరేన దూలం, యూకలిప్టస్ చెట్లు తొలగింపునకు, పీహెచ్‌సీలో తెల్లమద్దిచెట్టు, వంటచెరకు తొలగింపునకు శుక్రవారం మండలపరిషత్ అధికారులు నిర్వహించిన వేలం ఖరారైంది. ప్రాథమిక పాఠశాలలో చెట్ల తొలగింపునకు ప్రభుత్వ ధర రూ.1,278కి గాను రూ.1,500కు, పీహెచ్‌సీలో చెట్ల తొలగింపునకు ప్రభుత్వ ధర రూ.5,843కి గాను రూ.6వేలుకు గ్రామానికి చెందిన తడా రామకృష్ణ వేలం దక్కించుకున్నట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుత్తుల ఆదిలక్ష్మి, మండలపరిషత్ సీనియర్ అసిస్టెంట్ త్యాగరాజు, ఫార్మాసిస్ట్ పద్మలత, కార్యదర్శి శివచక్రవర్తి, పాటదారులు పాల్గొన్నారు.



బస్‌పాస్‌ల దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

బస్‌పాస్‌ల కోసం వికలాంగుల దరఖాస్తు

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్‌పాస్‌ల కోసం వికలాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఆర్టీసీ డిపోకు చెందిన సిబ్బంది ఇల్లూరి సూరిబాబు, కొండేటి సత్యనారాయణ మాట్లాడుతూ బస్‌పాస్‌ల కోసం 16 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. అర్హులైన వారందరికీ బస్‌పాస్‌లు అందజేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టా షణ్ముఖ శ్రీనివాస్, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేతా..ఫ్యాక్షన్ నాయకుడా?

వైఎస్.జగన్‌పై ఎమ్మెల్యే వేగుళ్ల మండిపాటు

మండపేట: ఫ్యాక్షన్ కుటుంబానికి చెందిన ప్రతిపక్షనేత వైఎస్‌జగన్ సీఎంపై వ్యాఖ్యలు ఆయన అహంకారానికి అద్దం పడుతున్నాయని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. జగన్ ఏ నాడు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం మండపేటలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే జగన్‌పై 12 కేసులు ఉన్నాయన్నారు. హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్న జగన్ తీరును ప్రజలు గమనిస్తున్నారని వేగుళ్ల అన్నారు. అధికారం కోసమే జగన్ కలలు కట్టున్నారని, అవి కల్లలుగా మిగిలిపోతాయన్నారు. వారానికోసారి జైలుకు వెళ్లి వచ్చే జగన్‌కు సీఎం గురించి మాట్లాడే హక్కులేదన్నారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎంని ప్రజలు అభిమానిస్తుంటే అది చూడలేని జగన్ లేనిపోని ఆరోపణలు చేసి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. తక్షణమే ప్రతిపక్షనేత జగన్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ఆయన జోస్యం చెప్పారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారే తప్ప ఫ్యాక్షన్‌పాలన కాదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పాలనతో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల



అంగరలో గ్రామసభ నిర్వహిస్తున్న చిత్రం

'హౌసింగ్' జాబితాపై గ్రామసభలు

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో హౌసింగ్ లబ్ధిదారుల జాబితాపై శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. అంగర, పడమరఖండ్రిక, టేకి గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద గృహనిర్మాణాల కోసం ఎంపిక చేసిన జాబితాలో అర్హులను గుర్తించేందుకు ఈ గ్రామసభలు నిర్వహించినట్టు ఆశాఖ డీఈ చంద్రశేఖర్ తెలిపారు. అంగరలో 1,117 మంది, పడమరఖండ్రికలో 430 మంది, టేకిలో 798 మంది పేర్లను పరిశీలించి అర్హుల తుది జాబితాను తయారుచేయనున్నట్టు వివరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బట్టా షణ్ముఖశ్రీనివాస్, గంటి వీరవేణి, హౌసింగ్ ఏఈ ప్రేమనాద్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, సతీష్‌కుమార్, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై చర్యలు తీసుకోండి: టీడీపీ

మండపేట: కర్నూలు జిల్లా నంద్యాల ఉపఎన్నికను పురస్కరించుకుని సీఎం నారా చంద్రబాబునాయుడిపై వైసీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండపేటలో శుక్రవారం సీఐ ఎం.గీతారామకృష్ణకు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రిపై బహిరంగ సభలో చంపాలంటూ చేసిన వ్యాఖ్యలు జగన్ నేరప్రవృత్తికి నిలువుటద్దంగా నిలుస్తుందన్నారు. ఫ్యాక్షన్ కుటుంబానికి చెందిన జగన్‌కు అధికారదాహమే కనిపిస్తోందని అను మానం కలుగుతుందన్నారు. హత్యా రాజకీయాలు, అవినీతి జగన్‌కు వెన్నతో పెట్టిన విద్యని నాయకులు ఆరోపించారు. అనుభవం కలిగిన సీఎం రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుంటే ప్రభుత్వంపై బురద చల్లి లబ్ధిపొందాలని చూడడమే తప్ప ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరించిన జగన్‌పై తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఫిర్యాదును సీఐ చెప్పారు. జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ టీడీపీ మండలాధ్యక్షుడు యరగతపు బాబ్జి, ఎంపీపీ గోసాల సుజాతప్రసాద్, జడ్పీటీసీ పిల్లి మీనా, ద్వారపూడి సర్పంచ్ తొర్లపాటి ఉషశ్రీలాజర్, మంతిన శ్రీను, చిట్టిబాబు, గజ్జారపు రామకృష్ణచౌదరి, పిల్లా పద్మ, మండపేట రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జగన్ ఉన్మాదిలా ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పట్టణాధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, కౌన్సిలర్లు చుండ్రు సుబ్బారావు చౌదరి, మందపల్లి దొరబాబు, అత్తిలి సత్యనారాయణ, నాయకులు కరీంఖాదరీ, పాలచర్ల దత్తాత్రేయ చౌదరి, గెడ్డం కాశీబాబు, వేముల శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.



ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు



'చెట్లతోనే మానవ మనుగడ'

రాయవరం: మానవ మనుగడ చెట్లతోనే ముడిపడి ఉందని చెట్లను సంరక్షించుకోవడంతోపాటు ప్రతిఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని ఉపసర్పంచ్ సబ్బెళ్ల కాశీ ఈశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మాచవరం గ్రామంలో మొక్కలనాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపఉర్పంచ్ మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణను ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా చేపట్టాలన్నారు. అనంతరం సత్తి భామిరెడ్డి వితరణతో ఇచ్చిన సుమారు 500 మొక్కలను పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక చెరువుగట్లు, ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కర్రి వెంకటరామకృష్ణారెడ్డి(కృష్ణ), పంచాయతీ కార్యదర్శి కొల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రతిపేదవాడికి ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

రాయవరం: ప్రతిపేదవాడికి ఇళ్లు నిర్మించడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని వెదురుపాక సర్పంచ్ కె.సత్యప్రభ అన్నారు. శుక్రవారం మండలంలోని వెదురుపాక పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పల్లేటి వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. ఇళ్లులేని ప్రతిఒక్కరికి సొంతింటికలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం గృహనిర్మాణరుణం కోసం మంజూరు చేసుకున్నవారిలో అర్హులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

'ఇన్‌స్పైయిర్'కు 15 మంది ఆదిత్య విద్యార్థుల ఎంపిక

మండపేట: మండపేట ఆదిత్య జూనియర్‌కాలేజికి చెందిన 15 మంది విద్యార్థులు కేంద్రం అందించే ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ సుబ్బిరెడ్డి తెలిపారు. ఇంటర్ సెకండ్‌ఇయర్‌లో అత్యధిక మార్కులు సాధించిన తమ విద్యార్థులకు ఏడాదికి రూ.80 వేలు వంతున ఐదేళ్లపాటు ఉపకారవేతనాలు అందిస్తారని ఆయన తెలిపారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థులు అధికంగా స్కాలర్‌షిప్‌లకు ఎంపిక కావడంపై అధ్యాపకులు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

బ్రాందీషాపు ఏర్పాటును నిరసిస్తూ ఆందోళన

మారేడుబాక(మండపేట): మండపేట మండలం మారేబాక గ్రామంలో పేపరు మిల్లు ఆలయం సమీపంలో బ్రాందీషాపు ఏర్పాటును నిరసిస్తూ శుక్రవారం స్థానికులు ఆందోళన చేశారు. మద్యం దుకాణం సమీపంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రైవేటు పాఠశాల ఉన్న నేపథ్యంలో మద్యం దుకాణం ఏర్పాటును నిలుపుదల చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు వారంతా ఆలమూరు ఎక్సైజ్ శాఖధికారులకు వినతిపత్రం అందజేశారు. మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే తామంతా ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆందోళనలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	వాసుకీ
రాజారత్న	దండుపాళ్యం 2
రాజారత్న మినీ	మాయ బజార్
అంబికా	శమంతకమణి
సప్తగిరి	గౌతమ్‌నందా
సప్తగిరి మినీ	నిన్ను కోరి
కృష్ణ	బాహుబలి
విజయమహల్	మాయ బజార్

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	ఫిదా
శ్రీవెంకట మాణిక్యాంబ	గౌతమ్‌నంద

ఘనంగా వరలక్ష్మి వ్రతం

మండపేట/కపిలేశ్వరపురం/రాయవరం: మండపేటలోని పలు ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శ్రావణశుక్రవారం కావడంతో ప్రత్యేకపూజలు, వ్రతాలను చేశారు. ఏడిద రోడ్డులోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మహాలక్ష్మి హోమం చేశారు. భారీసంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కలవపువ్వుసెంటరులో అమ్మవారు మహలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమించారు. బూరుగుంట వద్ద ఆలయంలో కూడా మహిళలు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే వీవీఎస్ఎస్ చౌదరి నిర్మించిన అష్టలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. సత్యశ్రీరోడ్డు, కేపిరోడ్డు, పాటిమీద, కొండపల్లి వారి వీధితోపాటు పలు వార్డులలో అమ్మవారి ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. మండలంలోని ద్వారపూడి, కేశవరం, జెడ్.మేడపాడు, తాపేశ్వరం, ఇప్పనపాడు, వెలగతోడు, పాలతోడు, వై.సీతానగరం, ఏడిద, ఏడిదసావరం, ఏడిద కొత్తూరు, మారేడుబాక, తాపేశ్వరం, అర్తమూరు, తదితర గ్రామాల్లోని ఆలయాలను భక్తులు దర్శించుకుని పూజలుచేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. రాయవరం పోలమ్మ అమ్మవారి ఆలయంతోపాటు బస్టాండ్ సెంటర్‌లోని ఆలయం, సోమేశ్వరం బాలత్రిపురసుందరి సమేత సోమేశ్వరస్వామి ఆల యం, మాచవరం దేవిసెంటర్‌లో దుర్గాదేవి ఆలయం, పసలపూడి మహాలక్ష్మిదేవి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మివ్రతాలు ఆచరించిన భక్తులు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

కపిలేశ్వరపురంలో వ్రతమాచరిస్తున్న మహిళలు →



నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ముమ్మిడివరం: ముమ్మిడివరం విద్యుత్ సబ్‌డివిజినల్ కార్యాలయ పరిధిలో పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ ఓ.చినమాల్యాద్రి తెలిపారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు పట్టణ పరిధిలో విద్యుత్‌సరఫరా ఉండదన్నారు. చెట్లు కొమ్మల తొలగింపు, విద్యుత్ తీగల మరమ్మతుల నిమిత్తం విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులందరూ సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

అధ్వాన రహదారితో ప్రజల ఇబ్బందులు

ముమ్మిడివరం: మండలంలోని ఠాణేలంక పరిధిలోని ఠాణేలంక మొల్లి-వడ్డిగూడెం కాల్వగట్టు రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదోమైలురాయి సెంటర్ నుంచి బలుసులమ్మ గుడి వరకు కాల్వగట్టు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. చినుకుపడితే చాలు రోడ్డు ఛిద్రమై రాకపోకలకు తీవ్ర అవరోధంగా మారుతోంది. రోడ్డుకు ఇరువైపులా చెట్లు, పుట్టలు పెరిగిపోయి పాముల సంచారానికి నిలయంగా మారింది. వీధిదీపాలు లేకపోవడం, రోడ్డును బహిరంగ మలవిసర్జనకు ఉపయోగించడంతో ఆ రోడ్డులో వెళ్లేవారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు ఆధునికీకరణకు చర్యలు తీసుకోవడంతోపాటు చెత్తమొక్కలు తొలగించి వీధి దీపాలు ఏర్పాటుచేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


ఠాణేలంకలో అధ్వానంగా ఉన్న మొల్లి కాల్వగట్టు రోడ్డు

ప్రతిపక్ష నాయకుడికి మతిభ్రమిస్తోంది

జిల్లా మోనటరింగ్/విజిలెన్స్ కమిటీ సభ్యుడు బాబి విమర్శ

తాళ్లరేవు: ఆర్థిక పరిస్థితితులు అంతంత మాత్రంగా ఉన్నా సంక్షేమ పథకాలను అమలుచేస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం చంద్రబాబునాయుడిని నడిరోడ్డుపై కాల్చి చంపినా ఫరవాలేదనడాన్ని టీడీపీ జిల్లా మోనటిరింగ్/విజిలెన్స్‌కమిటీ సభ్యుడు ధూళిపూడి వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కర్మకాలి జగన్ అధికారంలోకి వస్తే రాజకీయ నాయకులతో పాటు ప్రజలను కూడా కాల్చి చంపేస్తారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్‌రెడ్డి సీఎం పదవికోసం అనేక యాగాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక, మతిభ్రమించి ఏవేవో మాట్లాడుతున్నారని ప్రతిపక్షనాయకుడిలా కాకుండా ఫ్యాక్షనిస్టులా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగుయువత మండలాధ్యక్షుడు నిమ్మకాయల సత్యనారాయణమూర్తి, కొత్తూరు కాశీశ్వరుడు, కూనపురెడ్డి కామేశ్వరరావు, పుణ్యమంతుల శ్రీనివాసరావు, పెదపాటి కామేశ్వరరావు, చేదూరి అరవింద్ పాల్గొన్నారు.

'నీటి యాజమాన్యం'తో అధిక దిగుబడులు

కాట్రేనికోన: రైతులు ఆధునిక పద్ధతిలో పీతల చెరువుల్లో నీటి యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని కాకినాడ ఎస్ఐఎఫ్‌టీవో జి.గోపి తెలిపారు. శుక్రవారం ఎన్ఎఫ్‌డీబీ సౌజన్యంతో మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పీతల పెంపకంపై రైతులకు రెండోరోజు శిక్షణలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నీటి పారదర్శకత, ఆక్సిజన్, పీహెచ్ తదితర అంశాలపై నీటి యాజమాన్య లక్షణాల గురించి ఆయన వివరించారు. అనంతరం తీరప్రాంత మత్స్యకార గ్రామమైన పల్లంలో పీతల పెంపకంపై క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ప్లాస్టిక్ బాక్స్‌లలో పీతల పెంపకం, పీతల చెరువులను పరిశీలించి పెంపకంలో రైతులకు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయనకు పలు సమస్యలపై వినతులు అందించారు. కార్యక్రమంలో అమలాపురం మత్స్యశాఖ సహాయసంచాలకుడు ఈ.ఆనందరావు, ఎఫ్ఈఏలు లోవరాజు, బాలకృష్ణ, పల్లం, నీలరేవు,చిర్రయానాం,మొల్లేటిమొగ, బలుసుతిప్ప గ్రామాలకు చెందిన పీతల పెంపకం రైతులు పాల్గొన్నారు.


పీతల చెరువులను పరిశీలిస్తున్న ఎస్ఐఎఫ్‌టీవో

'జీఎస్‌పీసీ నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు'

ఐ.పోలవరం: గోదావరిలో చమురు, సహజవాయువుల సంస్థలు చేపట్టిన కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించాలని పుదుచ్చేది మంత్రి మల్లాడి కృష్ణారావు, అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు జీఎస్‌పీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ప్రజాప్రతినిధుల బృందం జీఎస్‌పీసీ జాయింట్ సెక్రటరీ అమర్‌నాథ్‌తో సమావేశమై సమస్యలపై చర్చించారు. జీఎస్‌పీసీ సంస్థ గతంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం హామీలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే చమురు సంస్థల కార్యకలాపాల వల్ల 19వేల కుటుంబాలకు చెల్లించవల్సిన నష్టపరిహారం కూడా త్వరలో జమచేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎస్ఆర్ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయాలని, స్థానికులకు ఉద్యోగలు కల్పించాలని ప్రజాప్రతినిధులు జీఎస్‌పీసీ అధికారులకు విజ్ఞప్తిచేశారు.



ఢిల్లీలో జీఎస్‌పీసీ అధికారులతో మాట్లాడుతున్న యానాం మంత్రి మల్లాడి, ఎంపీ పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యే బుచ్చిబాబు

జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నాయకుల ఖండన

ముమ్మిడివరం: నంధ్యాలలో జరిగిన వైసీపీ సమావేశంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు అర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవరం టీడీపీ సమావేశం జరిగింది. ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, ఎంపీపీ పితాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్ష నేత ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై తుపాకీతో కాల్చాలని అనడం దారుణమన్నారు. జగన్ నీచ సంస్కృతికి, ఫ్యాక్షనిజానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. ప్రజలను రెచ్చగొట్టే పనులను మానుకోవాలని హితవుపలికారు. సమావేశంలో జడ్పీటీసీ శీలం సత్యనారాయణ, చెల్లి అశోక్, దొమ్మేటి రమణకుమార్, దాసరి సాయిబాబు, డి.నాగేశ్వరరావు, దివి వ ఒహా లక్ష్మి, గుద్దటి వీరాస్వామినాయుడు, చిక్కాల అంజిబాబు, డి.శ్రీను, మట్ట సత్తిబాబు, జి.గోపి, దాట్ల బాబు, శాగా రాజేష్, నిమ్మితి చిరంజీవి, సత్తి నూకరాజు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో వరలక్ష్మీ వ్రతం


ఐ.పోలవరంలో మురమళ్ల దుర్గాదేవి ఆలయంలో భక్తుల సందడి


తాళ్లరేవు దుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఐ.పోలవరం: శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని మహిళలు భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన మహిళలు సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీవ్రతం జరుపుకున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మురమళ్ల వీరేశ్వరస్వామి, మాణిక్యాంబ, దుర్గాదేవి ఆలయాల్లో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొమరగిరి, ఐ.పోలవరం గ్రామాల్లో ఉన్న దుర్గామాత ఆలయాలు భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

తాళ్లరేవు: వరలక్ష్మివ్రతం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు ఘనంగా పూజలు చేశారు. మహిళలు వరలక్ష్మి అమ్మవారికి పూజలు చేశారు. కేశవస్వామిదేవాలయం, కోరంగేశ్వరఆలయం, శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, దుర్గాదేవి ఆలయాల్లో భక్తులందరూ అమ్మవార్లకు ప్రదర్శనలు చేసి పూజలు చేశారు. అర్చకులు భక్తులకు పూజలు చేసి తీర్థప్రసాదములను అందింపజేశారు.

పరదేశమ్మ ఉత్సవాలు

తాళ్లరేవు: తాళ్లరేవులో పరదేశమ్మతల్లి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారిని పురవీధుల్లో భక్తులు ఊరేగిస్తున్నారు. శనివారం అమ్మవారికి బాణాసంచా, డప్పులు, వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సంబరం జరుగుతుంది. ఆదివా రం అమ్మవారి తీర్థాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపింది.

ప్రభుత్వ వైఖరిపై కాపుల నిరసన ర్యాలీ

ముమ్మిడివరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన అమరావతి పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కొమానపల్లిలో శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. గ్రా మంలోని మహిళలు, విద్యార్థులు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ముత్యాలమ్మ గుడిసెంటర్ నుంచి పదోమైలు రాయి సెం టర్ వరకు ఈర్యాలీ కొనసాగింది. కాపు నా యకులు మాట్లాడుతూ కొంతమంది మం త్రులు ముద్రగడ వెంట కాపులు ఎవరూ లేరని దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటప్పుడు ముద్రగడ నివాసం వద్ద వేలాదిమం ది పోలీసులను ఎందుకు పెట్టవల్సివచ్చిందని ప్రశ్నించారు. సీహెచ్ గున్నేపల్లి గ్రామం లో పేరంటాళ్లమ్మ గుడిసెంటర్‌లో ఖాళీ కం చాలను గరిటెలతో కొట్టి నిరసన చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో గోదశి నాగేశ్వరరావు, బోనం సూర్యం, కుంచనపల్లి బాబులు, బో నం చిన్ని, గణేశుల బ్రహ్మానందం, యేడిద దొరబాబు, అడ్డూరి నాగరాజు, బొర్రా విష్ణు, నిమ్మన నాగు, గొలకోటి సాయిబాబు, రామాయణం మణేశ్వరరావు, గొలకోటి ఆంజనేయులు పాల్గొన్నారు.


కొమానపల్లిలో నిరసన తెలుపుతున్న కాపులు

ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి

ముమ్మిడివరం: ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని ఎంపీడీవో డి.రాంబాబు పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ పక్షోత్సవాల్లో భాగంగా అన్నంపల్లిలో చైతన్యయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఎంపీడీవో రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకునేందుకు కేంద్రప్రభుత్వం రూ.12 వేలు, రాష్ట్రప్రభుత్వం రూ.3వేలు అందిస్తోందన్నారు. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రం కడుక్కోవాలని సూచించారు. కేంద్రప్రభుత్వ పథకాలైన సుకన్యయోజన, డిజిటల్ ఇండియా, ముద్రాయోజన వంటి పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు అర్ధాని శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సామర్లకోట సత్యనారాయణ, చైతన్యయూత్ సభ్యులు రాయుడు చినలోవబాబు, ఎన్‌వైకే వాలంటీర్ ఎం.శివకుమార్, ఎం.లక్ష్మణ్ పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఫిదా
శ్రీకృష్ణ	దండుపాళ్యం-2

రైతులకు సకాలంలో రుణాలు : జేడీ

పెద్దాపురం రూరల్ : రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ కేవీవీ ప్రసాద్ తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. ఇప్పటికే రైతులకు రుణ అర్హత కార్డులు అందజేశామని తెలిపారు. రుణాల మంజూరుకు బ్యాంకులకు సూచించినట్టు చెప్పారు. పెద్దాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలో సుమారు ఆరు వేల మంది రైతులకు రుణ అర్హత కార్డులను అందజేశామని తెలిపారు.ఈవిషయంపై ఆర్డీవోతో చర్చించినట్టు పేర్కొన్నారు. సమావేశంలో డీడీ రామారావు, కలెక్టర్ ప్రతినిధి శ్రీచంద్ర, ఏడీఏ ఎం.రత్నప్రశాంతి, ఏవో కొల్లి ద్వారకాదేవి తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు

- బహిరంగంగా విక్రయిస్తున్న వైనం
- నాణ్యతా, శుచి ప్రశ్నార్థకం
- కబేలా షెడ్డు ఉన్నా నిరుపయోగమే
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

సామర్లకోట: పట్టణంలోని బహిరంగ ప్రదేశాలలో మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దుమ్ము, ధూళితో మాంసం కలుషితమై అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. పట్టణంలో సుమారు 70 వేలకు పైబడి జనాభా ఉన్నారు. ఇక్కడ మాంసం విక్రయాలకు ప్రత్యేకంగా మార్కెట్టు ఉన్నా బహిరంగ విక్రయాలు జరుగుతున్నాయి. కోళ్ళు, మేకలు, గొర్రెలు, మాంసం, చేపలను ఎక్కడబడితే అక్కడ బహిరంగంగా విక్రయిస్తున్నారు. కొందరు వ్యాపారులు చనిపోయిన లేదా రోగాల బారిన పడిన జీవులను వధించి మాంసం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నెం.1 నెం.2 మార్కెట్లలో మాంసం విక్రయ లైసెన్సులు పొందిన కొందరు వ్యాపారులు మాంసం విక్రయిస్తుండగా మెహర్ కాంప్లెక్స్, గణపతినగరం, వాటర్ ట్యాంకులు, పశువుల ఆసుపత్రి రోడ్డు, భాస్కర్‌నగర్, నెం.2 మార్కెట్టు ఎదురు వీధి, మఠం సెంటర్ తదితర ప్రాంతాల్లో అనధికారిక మాంసం విక్రయ దుకాణాలు నడుపుతున్నారు. మున్సిపల్ ప్రజారోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

ఇవి నిబంధనలు

బహిరంగ మాంసం విక్రయించాలంటే పశువైద్యాధికారి జంతువులను పరీక్షించి , మున్సిపల్ పాసిమెయిల్ ముద్ర వేయాలి. అనంతరం వాటి మాంసాన్ని మున్సిపల్ లైసెన్సు పొందిన దుకాణం వద్ద నిర్దేశించిన ప్రాంతంలోనే విక్రయించాలి. ప్రధానంగా ఆదివారం ప్రధాన సెంటర్‌లోనే మాంసం విక్రయాలు జరగడంతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. మురుగు కాలువల పక్కనే మాంసం, చేపల విక్రయాలు జరుపుతున్నప్పటికీ అధి కారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. వాటి వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పడవేయడంతో గెద్దలు, కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నాణ్యమైన మాంసం విక్రయాలు నిర్దేశించిన ప్రాం తంలో మాత్రమే విక్రయాలు జరిగేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన కబేలా

కబేళా షెడ్డు శిథిలం

సంతమార్కెట్టు వద్ద మేకలు, గొర్రెలు వధించేందుకు మున్సిపాలిటీకి చెందిన పెంకుటి షెడ్డు శిథిలస్థితికి చేరింది. దీంతో ఆప్రాంతమంతాదుర్గంధభరితంగా మారింది. స్థానిక పశువైద్యాధికారి ప్రమేయం లేకుండానే మున్సిపల్ పాసిమెయిల్ ముద్ర లేకున్నప్పటికీ కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వధించి మాంసం విక్రయాలకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ కబేలాను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

కట్టమూరులో అగ్ని ప్రమాదం

- రూ.లక్ష ఆస్తి నష్టం

పెద్దాపురం రూరల్ : కట్టమూరులోని స్థానిక జోడుగుళ్ల వీధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ఒక పెంకుటి ఇల్లు దగ్ధమయింది. అగ్నిమాపక అధికారి మలకా నాగభూషణం తెలి పిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఊర వరలక్ష్మికి చెందిన పెంకుటి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మం టలు చెలరేగి ఇంటిలోని సామగ్రి దగ్ధమైంది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపకశాఖ అధి కారులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం సంభవించలేదు.

నేడు రుణాల పంపిణీ

సామర్లకోట: సామర్లకోట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం మధ్యా హ్నం హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా ఎస్.సీ, ఎస్.టీ, బీ.సీ. కార్పొరేషన్ల లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో తెలిపారు. మండలంలోని లబ్ధిదారులు హాజరుకావాలన్నారు.



ప్రమాదంగా మారిన రోడ్డు

జేసీబీ నుంచి లీకైన ఆయిల్

- వాహనాలకు ప్రమాదం

సామర్లకోట: సామర్లకోట స్టేషన్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి జేసీబీ ఎక్స్‌కవేటర్ నుంచి హైడ్రాలిక్ ఆయిల్ పెద్ద ఎత్తున లీకు కావడంతో పలు ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. నిత్యం ట్రాఫిక్ రద్దీ ఉండే స్టేషన్ సెంటర్‌లో ప్రమాద సమాచారాన్ని తె లుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్ హుటాహుటిన సంఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రించారు..

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



సామర్లకోటలో వరలక్ష్మి వ్రతపూజలు

పెద్దాపురం రూరల్ : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పలు గ్రామాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. కట్టమూరు కేశవ, పట్టాభిరామస్వామి దేవస్థానంలో సుమారు 40 మంది నూతన వధువులు వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. కాండ్రకోట, జె.తిమ్మాపురం, దివిలి, ఆర్‌బీ పట్నం, ఆర్‌బీ కొత్తూరు, తిరుపతి, చదలాడ, జి.రాగంపేట, వడ్లమూరు, గోరింటలోని ఆల యాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు

సామర్లకోట: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సామర్లకోట బడేలమ్మ చెరువు సమీపంలోని నవ దుర్గాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకురాలు కనక విజయలక్ష్మీ అమ్మవారి ఆధ్వర్యంలో వేదపండితులు పూజ్యం సాంబశివరావు వేదమంత్రోచ్ఛారణ మధ్య సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఎనిమిది మంది ముత్తైదువలను అష్టలక్ష్ములుగా అలంకరించారు. ఆలయ వ్యవస్థాపకురాలు కనక విజయలక్ష్మి పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. 108 పిండివంటలతో అమ్మవారికి నివేదన సమర్పించారు. సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. పూజలలో కోడూరి సత్యనారాయణ, భారతి, వంకా వీర్రాజు, వెంకటలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ మన్యం పద్మావతి, ప్రగతి విద్యాసంస్థల అధినేత నూతలపాటి పూర్ణచంద్రరావు, పసల పద్మ రాఘవరావు, గోలి వెంకట అప్పారావు చౌదరి, పాగా సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో..

బాలా త్రిపురసుందరీ అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్, ఈవో పులినా రాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలలో ధర్మకర్తల మండలి ప్రతినిధులు బాడితమాని త్రిమూర్తులు, మహంకాళి వెంకటగణేష్, గొల్లపల్లి కామరాజు, ఇమ్మంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పూజలు అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఆలయ అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిక్కిన పరమేశ్వరసాయి సత్యనారాయణ, చంద్రు సూర్యభాను, ఆర్వీ సుబ్బరాజు, అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

రూ.15లక్షలతో టీటీడీ కళ్యాణ

మండపం మరమ్మతులు

పెద్దాపురం: పట్టణంలోని 14వ వార్డులో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని శుక్రవారం హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ మండపం మరమ్మతులకు 15లక్షల రూపాయలు విడుదల చేసినట్టు తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే మొత్తం కళ్యాణ మండపానికి రంగులు వేయించాలన్నారు. వీలైనంత త్వరలో ఈ కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

బిక్కవోలు: శ్రావణ శుక్రవారం సందర్భంగా బిక్కవోలులోని గోదావరి కాలువలో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పుణ్య స్నానాలాచరించి పసుపు, కుంకుమ, పువ్వులను కాలువలో వేసి పూజలు జరిపారు.

- **సినిమా గైడ్**

సామర్లకోట:

జయలక్ష్మి1	ఫిదా
జయలక్ష్మి 2	నక్షత్రం
సత్యకృష్ణ	గౌతమ్‌నంద
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	నక్షత్రం
శ్రీలలిత	దర్శకుడు
అరుణ	రాధ
వీరభద్ర	నిన్ను కోరి
శోభ	ఫిదా

రైతు బజార్‌లో నిర్దేశిత ధరలకు అమ్మాలి

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం: రైతు బజార్‌లో కూరగాయలు నిర్దేశిత ధరలకు అమ్మాలని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం స్థానిక రామారావుపేటలోని రైతుబజార్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన రైతు బజార్‌లో ఇంకా షాపులు ఎందుకు ఖాళీగా ఉన్నాయని చినరాజప్ప అధికారులను ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న షాపులను గుర్తించి, వెంటనే రైతులకు కేటాయించాలని ఆదేశించారు. రైతులు తాజా కూరగాయలు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలని పేర్కొన్నారు. రైతు బజార్‌లో వివిధ రకాల ఫలాలు అమ్మేందుకు ఒక షాపును వ్యాపారికి కేటాయించాలని రాజప్ప పేర్కొన్నారు. అనంతరం ఆయన రైతుబజార్‌లోని కూరగాయలను పరిశీలించి షాపు యజమానులతో వ్యాపారం జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రకాల కూరగాయలను కొనుగోలు చేసి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.



పెద్దాపురంలో కూరగాయలు కొంటున్న రాజప్ప

'అన్న అమృతహస్తం' సద్వినియోగం చేసుకోండి

అనపర్తి : గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ కోసమే అన్న అమృతహస్తం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్టు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మహేంద్రవాడలో అన్న అమృత హస్తం పథకాన్ని ప్రారంభించారు. సర్పంచ్ అన్న పూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 25 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

అభివృద్ధి చూడలేకే అనాగరిక వ్యాఖ్యలు

మామిడికుదురు: ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూడలేకే వైఎస్ జగన్ అనాగరిక వ్యాఖ్యలు చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికలో చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జగన్ తీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అధికారం కోసం నోటికి వచ్చినట్టు జగన్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అదే విధంగా జగన్ వ్యాఖ్యలను టీడీపీ మండల అధ్యక్షుడు సూదా బాబ్జీ, జడ్పీటీసీ సభ్యుడు విత్తనాల మాణిక్యాలరావు, నాయకులు మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, మెండా వెంకటేశ్వరరావు, శాలివాహన సంఘ సభ్యులు మానేపల్లి రామకృష్ణారావు, మానేపల్లి వెంకట సత్యవతి తీవ్రంగా ఖండించారు.



అంబాజీపేటలో అమ్మవారిని దర్శించుకొంటున్న మహిళలు

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

పి.గన్నవరం రూరల్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఆలయాల్లో శ్రావణశోభ సంతరించుకుని భక్తులతో కిటకిటలాడాయి. పి.గన్నవరం, తాటికాయలవారిపాలెం, లంకల గన్నవరం, మొండెపులంక, గంటిపెదపూడి, బెల్లంపూడి, మానేపల్లి తదితర గ్రామాల్లో శ్రీకనకదుర్గమ్మ అమ్మవార్ల ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మామిడికుదురు: మండలంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలో పలు గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాలతో ఆలయాలు కిటకిటలాడాయి.

అంబాజీపేట: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. గంగలకుర్రు అగ్రహారం, ముక్కామల, గంగలకుర్రు, చిరతపూడి, ఇసుకపూడి, మొసలపల్లి, మాచవరం తదితర గ్రామాల్లో మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారి ఆలయాలను దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ఓటమి భయంతోనే జగన్‌పై విమర్శలు

పి.గన్నవరం రూరల్: చంద్రబాబు ఓటమి భయంతోనే జగన్‌పై ఎదురుదాడికి దిగుతున్నారని పి.గన్నవరం వైసీపీ కోఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు, వైసీపీ రాష్ట్ర నాయకులు మిండగుదిటి మోహన్ పేర్కొన్నారు. పి.గన్నవరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ విలువలతో కూడిన వ్యక్తి అని, రాబోయే ఎన్నికల్లో జగనే ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు. నంద్యాల ఎన్నికలు, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా వైసీపీదే హవా అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాసరి కాశీ, అడ్డగళ్ల వెంకటసాయిరాం, దొమ్మేటి వెంకటశివరామన్, నక్కా వెంకటేశ్వరరావు, తోలేటి బంగారునాయుడు, నేలపూడి సత్యనారాయణ, అన్నాబత్తుల మునిశేఖర్, కొర్లపాటి కోటబాబు, ఉలిశెట్టి బాబి, కొమ్మూరి మల్లిబాబు, అడ్డగళ్ల శ్రీను, పాటి చిట్టిబాబు, యడ్ల ఏసు, మట్టపర్తి నాగేంద్ర, కె.కోటబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం

అంబాజీపేట: రెండేళ్లపాటు మార్కెట్ కమిటీ ద్వారా చైర్మన్ అరిగెల బలరామమూర్తి, పాలకవర్గ సభ్యులు రైతులకు అందించిన సేవలు అభినందనీయమని పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీలో జరిగిన పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముక్తేశ్వరంలో ఉన్న మార్కెట్ కమిటీ స్థలాన్ని అందుబాటులోకి తెచ్చి ప్రహరీ నిర్మించారన్నారు. త్వరలో పాలకవర్గ గడువు ముగిస్తుందన్నారు. వీరిని కొనసాగించేందుకు అధిష్టానానికి వివరించిన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణమూర్తితో పాటు చైర్మన్ అరిగెల బలరామమూర్తిని సర్పంచ్ సుంకర సత్యవేణి, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గెల్లా అశోక్, కార్యదర్శులు ఎస్.మావుళ్ళు, ఎన్.వి. సుబ్బారావు, పాలకవర్గ సభ్యులు రవణం రాము, యర్రంశెటి బలరామమూర్తి, నాగాబత్తుల సుబ్బారావు, పినిపే ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	ఫిదా
పద్మప్రియ	ఏజెంట్ భైరవ
వెంకటేశ్వర	వాసుకి
శ్రీనివాస	గౌతమ్ నంద

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం



పి.గన్నవరం రూరల్‌లో బోడపాటివారిపాలెంలో కాగడాల ప్రదర్శన చేస్తున్న కాపు ఉద్యమ నాయకులు



మామిడికుదురు మండలం పెదపట్నంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న టీబీకే జేఏసీ నాయకులు

ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

పి.గన్నవరం రూరల్: కాపు ఉద్యమనాయకుడు ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా బోడపాటివారిపాలెంలో కాగడాల ప్రదర్శన, గంటిపెదపూడిలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. బోడపాటివారిపాలెంలో కాగడాలతో నిరసన తెలుపుతూ ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బోడపాటివారిపాలెం, గంటిపెదపూడి గ్రామాల కాపు యువత, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మామిడికుదురు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం నిర్వహించే పాదయాత్రకు అనుమతినివ్వాలంటూ టీబీకే జేఏసీ నాయకులు శుక్రవారం పెదపట్నంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం పాదయాత్ర చేయకుండా ముద్రగడకు అడ్డుపడడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. కార్యక్రమంలో నల్లా విష్ణుమూర్తి, అడబాల తాతకాపు, జక్కంపూడి వాసు, వర్ధినేని రాము, పోతు కాశీ, తోరం బాస్కర్, కొమ్ముల కాశీ, కోడేటి శంకరం, కొమ్ముల నందిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అంబాజీపేట కాపు నేతలు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. నాలుగు రోడ్ల జంక్షన్‌లో కాపులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నినాదాలు చేశారు. ఆయన పాదయాత్రకు అనేక ఆంక్షలను పెట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు, షైపాల తాతాజీ, గాదె నెహ్రూ, రవణం హరి, అప్పన శ్రీను, అరిగెల సూరిబాబు, నందెపు శ్రీను, షైపాల రాజు, బండారు రాజు, కుంపట్ల పవన్, కర్రా శ్రీను, బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు



అంబాజీపేటలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కాపునేతలు

యువకుడి రక్తదానం

పి.గన్నవరం: పి.గన్నవరం సహృదయ ఫౌండేషన్ వలంటీర్ చిట్నీడి వెంకటేష్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితిలో మలికిపురం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి వెంకటేష్ రక్తదానం చేశారు. సహృదయ ఫౌండేషన్ అధ్యక్షుడు పైడి రాజేష్, సభ్యులు వెంకటేష్‌ను అభినందించారు. అత్యవసర పరిస్థితిలో రక్తం కొరకు సహృదయ ఫౌండేషన్ సెల్: 8341428888, 9989106897లో సంప్రదించవచ్చునని తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులపర్తి

అడ్డంకులు ఎదురైనా మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తా

ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి

అంబాజీపేట: మాచవరం పంచాయతీ పరిధిలోని కామయ్యకోడు ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తైన ప్రారంభంలో ఆలస్యమవుతుందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ నెల 15న ఈ పథకాన్ని ప్రారంభిస్తానని పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి స్పష్టం చేశారు. అంబాజీపేట మార్కెట్ కమిటీ అతిథి గృహంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అరిగెల బలరామమూర్తి, వైస్ చైర్మన్ గెల్లా అశోక్, డైరక్టర్లు రవణం రాము, యర్రంశెట్టి బలరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి

జగన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

పి.గన్నవరం రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చేయాలనడం తీవ్రమైన చర్యగా పరిగణించి జగన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి డిమాండు చేశారు. పి.గన్నవరం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నాయకుడు జగన్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ సీఎం అవడం పగటికలేనని ఆయన అన్నారు. జగన్ మేనిఫెస్టోలో ప్రకటించినవి నవరత్నాలు కాదు నకిలీరాళ్లు మాత్రమేనని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ, ముచ్చెర్ల సాయి, మట్టపర్తి రామకృష్ణ, కొండా వెంకటేశ్వరరావు, మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబి, గుడాల ఫణి, కత్తుల బాబులు, సుంకర కృష్ణ, చీకట్ల రామకృష్ణ, పడాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యుడి నియామకం

అయినవిల్లి: ఎస్.మూలపొలంలో ఏట్లకేలకు పశువైద్యుడిని నియమించారు. ఏడేళ్ల నుంచి పశువైద్యుడు లేక సమీప గ్రామాల్లో పశు పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్.మూలపొలం, శానపల్లిలంక, కొండుకుదురు, కొండుకుదురులంక, పొట్టిలంక, యలకల్లంక, శంకరాయగూడెం, క్రాప గ్రామాల్లోని రైతులు పశువులను ముక్తేశ్వరం తీసుకెళ్లేవారు. ప్రజాప్రతినిధుల ఆదేశం మేరకు పశుసంవర్ధక శాఖ అధికారులు ఎస్.మూలపొలం ఆసుపత్రికి ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో పనిచేస్తున్న పశువైద్యుడు మేడిశెట్టి సూర్యనారాయణను డిప్యుటేషన్‌పై నియమించారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించగా, పశువైద్యుడిని నియమించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







బాల త్రిపురసుందరీ అమ్మవారి ఆలయంలో మహిళా భక్తులు



వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి




భావనారాయణ స్వామి ఆలయంలో వరలక్ష్మివ్రత పూజల్లో పాల్గొన్న మహిళలు

భక్తిశ్రద్ధలతో..వరలక్ష్మీ వ్రతం

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కాకినాడ సిటీ: శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని నగరంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. కోర్కెలు నెరవేరాలని , తమ కుటుంబం, పిల్లలు ఉన్నతంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఇక ప్రజాప్రతినిధులు..తమ నియోజకవర్గ ప్రజలు కూడా బాగుండాలని కోరుకున్నారు. ఇళ్లల్లో వ్రతాలు అయిన అనంతరం.. చుట్టు పక్కల మహిళలకు వాయినాలు ఇచ్చుకున్నారు. చేసిన పిండివంటలన్నీ కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి ఆరగించారు. అనంతరం సాయంత్రం ఆలయాలకు వెళ్లి అమ్మవార్లను దర్శించుకున్నారు. నగరంలోని బాలాత్రిపురసుందరి, భానుగుడి, దేవాలయం వీధిలోని పలు అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సకుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. చిన్నా, పెద్ద దేవాలయాలని లేదు.. అన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

సర్పవరం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలంలోని సర్పవరం, రమణయ్యపేట, తమ్మవరం, వాకలపూడి, సూర్యారావుపేట, చీడిగ, కొవ్వాడ, రేపూరు, కొవ్వూరు, గంగనాపల్లి, తూరంగి, పండూరు, తిమ్మాపురం గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణలక్ష్మి అందరికీ శుభాలు కలిగించి అందరూ క్షేమంగా ఉండేలా ఆశీర్వదించాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ప్రార్థించారు. వలసపాకలలోని ఆమె నివాసంలో వరలక్ష్మీ వ్రతం ఆచరించి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సర్పవరం, తూరంగి, ఇంద్రపాలెం గ్రామాల్లోని ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో మహిళలు శ్రావణ లక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పవరం భావనారాయణస్వామి ఆలయంలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలను పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్టు ఈవో ఉండవిల్లి వీర్రాజు తెలిపారు. వచ్చిన వాళ్లందరికీ తగిన ఏర్పాట్లు చేసినట్లు వ్రత పురోహితులు శాస్త్రోక్తంగా పూజలు చేయించినట్లు వివరించారు.



అందంగా ముగ్గులేసి అలంకరించిన ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు

కోర్టు హామీని ఎందుకు నిలబెట్టుకోలేదు?

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వ్యవహారం.. ఏపీ ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను నిలదీసిన హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు 2016 నవంబర్‌లోగా ఎన్నికలు నిర్వహిస్తామని కోర్టుకు హామీ ఇచ్చి ఎందుకు నిలబెట్టుకోలేదని ఏపీ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి కరికల్ వలవన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లను హైకోర్టు డివిజన్ బెంచ్ నిలదీసింది. కోర్టు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండకపోవడంతో దాఖలైన కోర్టు ధిక్కార వ్యాజ్యంలో వ్యక్తిగత హాజరుకు ఆదేశించిన తర్వాతే కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారని వ్యాఖ్యానించింది. ఏపీ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన హామీని కోర్టు ఉత్తర్వుల్లో తప్పుగా నమోదై ఉంటే ఆ విషయాన్ని కోర్టు దృష్టికి ఎందుకు తేలేదని ప్రశ్నించింది. కోర్టు ఇచ్చిన హామీ ఉత్తర్వుల్లో తప్పుగా నమోదైందనే సాకుతో... ఎవరికి వారు తాము బాధ్యులంకామంటూ నెపాన్ని ఒకరిపై ఒకరు నెట్టుకోవడం సరికాదని సూచించింది. ఈ అంశంపై దాఖలైన కోర్టు ధిక్కార వ్యాజ్యానికి ముగింపు పలకబోమని, కోర్టుకు ఇచ్చిన హామీనిఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారా? లేదా? అనే అంశాన్ని తేలుస్తామని వ్యాఖ్యానించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ఏపీ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శికి స్పష్టం చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 1కి వాయిదా వేసింది.ఆరోజు విచారణకు వ్యక్తిగత హాజరును నుంచి ఇరువురు అధికారులకు మినహాయింపు నిచ్చింది. ఈమేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ పి. నవీన్‌రావు లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించినప్పటికీ అమలు చేయడం లేదంటూ చిట్టినీడి నారాయణమూర్తి అనే వ్యక్తి హైకోర్టులో కోర్టు ధిక్కార వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం శుక్రవారం హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్‌రంగనాథన్, జస్టిస్ పి. నవీన్‌రావులతో కూడిన ధర్మాసనం మరోసారి విచారించింది. కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ పాలకమండలి గడువు 2010లో ముగిసినప్పటికీ తిరిగి ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని ప్రశ్నిస్తూ పిటిషనర్ 2015లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ వ్యాజ్యాన్ని విచారణ సందర్భంగా... 2016 సెప్టెంబర్ 24లోగా వార్డుల పునర్‌విభజన రిజర్వేషన్లు పూర్తి చేసి అక్కడి నుంచి 45 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ హామీని నిలబెట్టుకోక పోవడంతో క్రితం విచారణ సందర్భంగా ఏపీ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలమేరకు ఇరువురు అధికారులు కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల కమిషన్ తరపు సీనియర్ న్యాయవాది డీవీ సీతారామమూర్తి వాదించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకోసం ఈ నెల 3న నోటిఫికేషన్ జారీచేసినట్లు తెలిపారు. వార్డుల పునర్ విభజన, ఓటరు జాబితా రూపొందించడం, వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతే ఎన్నికల కమిషన్ పని మొదలు పెడుతుందని కోర్టుకు వివరించారు. కోర్టుకు ఇచ్చిన హామీ నమోదు చేసినపుడు కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య ఎన్నికల అధికారి గురించి నమోదు చేసిందని, నిజానికి మున్సిపల్ ఎన్నికల విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం పాత్ర ఉండదని తెలిపారు. పురపాలకశాఖ తరపున ఏపీఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదించారు. కోర్టుకు ఇచ్చిన హామీపై ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయలేదని తెలి పారు.ఈ అంశంపై పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామని గడువు కోరారు. ఇందుకు సమ్మతించిన ధర్మాసనం ఈ వ్యాజ్యాన్ని సెప్టెంబర్ 1కి వాయిదా వేసింది. ఈ లోగా పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. ఆగస్టు 3న ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ కొనసాగించ వచ్చని స్పష్టం చేసింది.



కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం



టీడీపీ విజయం తథ్యం!

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు

వలసపాకల (ప్రతాప్‌నగర్): త్వరలో జరగనున్న కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం వలసపాకలలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాకినాడ నగరం, రూరల్ పరిధిలోని అన్ని డివిజన్లలో టీడీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి తాము చేసిన అభివృద్ధే గెలుపునకు సోపానంగా నిలుస్తుందన్నారు. టీడీపీ, బీజేపీతో కలిసి పోటీలో పాల్గొంటామని, ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకే సీట్లు కేటాయిస్తామన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగే ప్రసక్తే లేదన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలో చాలా వార్డులు జనరల్ కేటగిరీల్లో ఉన్నాయని, ఆ ప్రాంతాల్లో తాము ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కమిటీల ద్వారా అభ్యర్థుల ఎంపిక నిర్వహిస్తామని, అందుకు కట్టుబడి ఉండి.. ఆ అభ్యర్థిని గెలుపునకు కృషి చేయాలన్నారు.

హౌసింగ్ గ్రామసభలు

ప్రత్తిపాడు: గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు శుక్రవారం మండలంలోని పెదశంకర్లపూడి, చినశంకర్లపూడి, లంపకలోవ, బవురువాక గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీడీవో వి.రామకృష్ణ, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభల్లో ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం లబ్ధిదారుల ఎంపిక అవగాహన సదస్సులు నిర్వహించి పథకం లక్ష్యాలు వివరించారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదలకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వాటిని పేద వర్గాలు వాటిని ఉపయోగించుకుని లబ్ధిపొందాలన్నారు.



పళ్లంరాజును కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రత్తిపాడు: కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజును శుక్రవారం ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభంను కలిసేందుకు వచ్చిన ఆయన్ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్నాలకోట శ్రీను ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిశార. ప్రత్తిపాడు ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పళ్లంరాజు దృష్టికి వారు తెచ్చారు.



రౌతులపూడిలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



ప్రత్తిపాడులో ఆలయం వద్ద బారులుతీరిన మహిళలు



ఏలేశ్వరం వాసవీ మాత ఆలయంలో కుంకుమ పూజలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

రౌతులపూడి: మండల గ్రామాల్లో శ్రావణ మాసం సందడి నెలకొంది. రెండో శుక్రవారం కావడంతో రౌతులపూడి దుర్గాదేవి ఆలయానికి బారిగా భక్తులు చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. చాలామంది మహిళలు గృహాల్లోనే పూజలు నిర్వహించుకున్నారు. దుర్గాదేవి అమ్మవారి ఆలయాల్లో ఉదయం సాయంత్రం ఆలయ ఆవరణలో కుంకుమపూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా శ్రీనివాసావర్తక సంఘం సభ్యులు ఏర్పాట్లు చేశారు.

ప్రత్తిపాడు: మండలంలో శ్రావణ శుక్రవారాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రత్తిపాడు, ధర్మవరం, ఏలూరు, శరభవరం తదితర గ్రామాల్లోని కనకదుర్గమ్మ ఆలయాలతో పాటు అష్టలక్ష్మి ఆలయాలు కిటకిటలాడాయి.

ఏలేశ్వరం: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద వాసవీ ప్లాటినం కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు, వరలక్ష్మిదేవీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. లింగంపర్తి గ్రామంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, పట్టణంలోని తోటవీధి, నర్సీపట్నంరోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్సు, యర్రవరం ధనలక్ష్మి, దుర్గాదేవి ఆలయాలు వద్ద తెల్లవారుజాము నుంచే కిటకిటలాడాయి. ఈ సందర్భంగా విశేషార్చనలు, లలిత, విష్ణు సహస్రనామ, దేవీ భాగవత పారాయణ పఠనాలు, భజనలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు.



సమావేశం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

జగన్‌కు మతి భ్రమించింది

శంఖవరం: ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడంపై టీడీపీ నాయకులు విరుచుకుపడ్డారు. జగన్‌కు మతి భ్రమించిందని అందువల్లే ఇలా మాట్లాడుతున్నారని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పర్వత రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్ అన్నారు. జగన్ మాటలు చూస్తుంటే ఆయన వెనుక సంఘ విద్రోహ శక్తులున్నాయని అనుమానం కలుగుతోందన్నారు. ఏలేశ్వరం వైస్ ఎంపీపీ కొప్పుల బాబ్జి పార్టీని వీడటం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త పర్వత రాజబాబు, జిల్లా కార్యదర్శి సూతి బూరయ్య, మాజీ ఎంపీపీ బి.ఈశ్వరావు, కర్రి సుబ్బారావు, రామారావు, పగడాల బాబ్జి, రాంబాబు పోలం చిన్న తదితరులు ఉన్నారు.



కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పర్వత ప్రసాద్

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

శంఖవరం: వైసీపీ ముందస్తు ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పర్వత ప్రసాద్ కోరారు. శుక్రవారం మండలంలో బూత్ లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం అయ్యేలా కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్ర్యకమం లో కూనిశెట్టి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	గౌతమ్ నందా

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



ప్రత్తిపాడులో కాపు ఉద్యమకారులను వెనక్కి పంపించి వేస్తున్న దృశ్యం



రౌతులపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలి

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో శుక్రవారం ర్యాలీగా వెళుతున్న కాపు ఉద్యమకారులను పోలీసులు వెనక్కి పంపించివేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన కాపు జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, చక్కపల్లి సత్తిబాబు తదితరులు బైక్ ర్యాలీగా ధర్మవరం నుంచి కిర్లంపూడి బయలుదేరారు. వీరు ర్యాలీని ప్రత్తిపాడు అంబేద్కర్ కళామందిర్ సెంటర్ వద్ద పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించివేశారు.

కొనసాగుతున్న బందోబస్తు: మండలంలో పోలీసు బందోబస్తు శుక్రవారం కూడా కొనసాగింది. ప్రత్తిపాడులోని అల్లూరి సీతారామరాజు, ఫారెస్టు చెక్‌పోస్టు, సంతోషిమాత, అంబేద్కర్ కళామందిర్ సెంటర్ వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ధర్మవరం గ్రామంలోని పలు సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు కొనసాగింది.

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో శుక్రవారం రాత్రి కాపు యువత ఆధ్వర్యంలో మహిళలు, కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా వీరు ఈర్యాలీ నిర్వహించారు. ధర్మవరం పురవీధుల గుండా ఈబీసీ కాలనీ వద్ద ఈ కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో ధర్మవరం కాపు జేఏసీ నాయకులు చక్కపల్లి సత్తిబాబు, జువ్వల చినబాబు, సానా నూకరాజు నాయుడు, మహిళలు పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలి

రౌతులపూడి: ములగపూడి గ్రామంలో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జేఏసీ మండల నాయకులు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్రకమంలో ఎన్.కూటన్న, మాచివెల్తి శివ, గాది సత్తిబాబు, టి.రమణ, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

చేతికి సంకెళ్లు ధరించి రాస్తారోకో

ఏలేశ్వరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఉద్యమానికి మద్దతుగా శుక్రవారం ఏలేశ్వరంలో కాపు సంఘాల నేతలు ఆందోళన చేపట్టారు. కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు గోపు వెంకట్రావు, మాజీ ఎంపీపీ, ముద్రగడ బావమరిది గొల్లపల్లి కాశీ తదితరుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాపు సంఘాల నేతలు ముందుగా పట్టణంలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో చిక్కాల లక్ష్మణరావు, వీరంరెడ్డి దొరబాబు, నిమ్మకాయల గంగరాజు, గోపు శ్రీనివాసరావు, అడ్డుకొండ తాతాజీ, పిడుగు క్రాంతికుమార్, దాడిశెట్టి చిన్న, రాయి చంటి, ముద్రగడ వీరేంద్ర, బాదం ఆనందకుమార్ తదితర కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో చేతికి సంకెళ్లు ధరించి రాస్తారోకో చేస్తున్న కాపు సంఘం నేతలు



ప్రత్తిపాడు ధర్మవరంలో కొవ్వొత్తుల ర్యాలీ దృశ్యం



ఏలేశ్వరంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు సంఘం నేతలు

రేపు కరెంటు ఉండని ప్రాంతాలివే

కొత్తపల్లి: విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉప్పాడ, అమీనబాద్ శివారు గ్రామాలకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఆయా గ్రామాల పరిధిలో కరెంటు తీగలపై పడుతున్న చెట్లను తొలగించే పనులు చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. వినియోగదారులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిఠాపురం: జాతీయరహదారి విస్తరణ పనులు కారణంగా గొల్లప్రోలు, పిఠాపురం మండలాల్లోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఏడీఈ తిరుమలరావు తెలిపారు. ఎన్‌హెచ్ 216 విస్తరణ పనుల నేపథ్యంలో దుర్గాడ, ఏవిజయనగరం, చెందుర్తి, చిత్రాడ గ్రామాల్లో ఉదయం 9.30నుంచి సాయంత్రం 4గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

పట్టణంలో

పిఠాపురంలోని 33/11 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ టీటీడీ, గొల్లప్రోలు ఎంహెచ్‌క్యూ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ డీఈ పి.సాల్మన్‌రాజు తెలిపారు. పిఠాపురం పట్టణంలోని సీతయ్యగారితోట, మంగాయమ్మరావుపేట, కత్తులగూడెం, విద్యుత్‌నగర్, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వాసుపత్రి, కాకినాడ రోడ్డు, పాదగయ క్షేత్రం, మాధవపురంరోడ్డు, తారకరామనగర్, వైఎస్సార్‌గార్డెన్, బొజ్జావారితోట, మాధవనగర్, అగ్రహారం మెట్ట, లయన్స్ కల్యాణమండపం, దత్తుడి గుడి ప్రాంతాల్లో ఉదయం 8గంటలు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

పాదగయకు వరలక్ష్మి శోభ

భక్తుల పూజలు, పుష్కరిణిలో స్నానాలు



పాదగయ క్షేత్రంలో వరలక్ష్మి వ్రతపూజలు చేస్తున్న మహిళలు

పిఠాపురం: పట్టణంలో పాదగయ క్షేత్రానికి వరలక్ష్మి శోభ చేకూరింది. తెల్లవారుజాము నుంచి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు పూజలు నిర్వహించారు. దక్షిణకాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వరస్వామి సన్నిధిలో వెలసిన రాజారాజేశ్వరీదేవి, అష్టాదశ శక్తిపీఠాల్లో దశమశక్తి పీఠాధిపతి అయిన పురుహూతికాఅమ్మవార్ల ఆలయాలు శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజల సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు అత్యంత పవిత్రంగా వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు.

ఆలయాల్లో వరలక్ష్మి పూజలు

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గల ఆలయాల్లో వరలక్ష్మి వ్రత పూజలు శుక్రవారం వైభవంగా జరిగాయి. రైల్వేస్టేషన్‌రోడ్డు, గుట్టల వీధి, జగ్గయ్యచెరువుకాలనీ, అగ్రహారం తదితర ప్రాంతాల్లోని కనకదుర్గ ఆలయాలు, పుల్లయ్యకాలువ వీధిలోని రామాలయం, వేణుగోపాలస్వామి దేవస్థానం తదితర ఆలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే పూజలు ప్రారంభించారు. కనకదుర్గ ఆలయాల్లో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయాలన్నీ మహిళా భక్తులతో కిటకిటలాడాయి.

వైభవంగా వరలక్ష్మీదేవి వ్రతాలు

కొత్తపల్లి: శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మివ్రతాలను ఆచరించారు. కొత్తగాపెళ్లయిన యువతులు, ముత్తయిదువులు వైభవంగా లక్ష్మిదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే మండలంలో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మిదేవి వ్రతాన్ని నిష్టగా చేసిన వారిక సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని ముత్తయిదువులు చెబుతున్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

గొల్లప్రోలు రూరల్: మండలంలోని గ్రామాల్లో వరలక్ష్మి వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చేబ్రోలు, దుర్గాడ, చెందుర్తి, వన్నెపూడి, కొడవలి తదితర గ్రామాల్లో కనకదుర్గమ్మ, ఇతర అమ్మవార్ల ఆలయాలను మహిళలు దర్శించుకుని పూజలు చేశారు. తాటిపర్తి గ్రామంలోని అపర్ణాదేవికి విశేష అలంకారం చేశారు. అమ్మవారిని దర్శించుకున్న మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. ఇళ్ల వద్ద మహిళలు వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు.



పాదగయలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు





దుర్గాడలో ర్యాలీ



గొల్లప్రోలు మండలం దుర్గాడలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు యువకులు

గొల్లప్రోలు రూరల్: మండలంలోని దుర్గాడ గ్రామంలో శుక్రవారం రాత్రి కాపు యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ప్రదర్శన జరిపారు. ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేశారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రేపు 'పుష్కర'కు నీరు విడుదల

సీతానగరం: ఈనెల 6న పుష్కర పంపుల ద్వారా నీరు విడుదల చేయనున్నట్లు ఎస్ఈ సుగుణాకరరావు తెలిపారు. ఖరీఫ్‌లో మెట్ట ప్రాంతానికి సాగు నీరందించడానికి పుష్కర అన్ని పంపులు సిద్ధంగా ఉన్నాయని ఏవిధమైన ఇబ్బంది లేకుండా సాగునీరు విడుదల చేస్తామన్నారు.

విద్యుత్ కోతను నిరసిస్తూ ఆందోళన

● కొత్తపల్లి విద్యుత్‌సబ్‌స్టేషన్ వద్ద ● బైఠాయించిన 10గ్రామాల వినియోగదారులు



సబ్‌స్టేషన్ వద్ద బైఠాయించిన పొన్నాడ గ్రామస్థులు

కొత్తపల్లి: సుమారు 6నెలలుగా రాత్రి,పగలు తేడా లేకుండా నిరంతరం విధిస్తున్న కరెంటు కోతపై పొన్నాడ శివారుకు చెందిన 10 గ్రామాల వినియోగదారులు కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం బైఠాయించి ఆందోళన చేపట్టారు. పొన్నాడ శివారు గ్రామాలైన కోనపాపపేట, రావివారిపోడు, మల్లివారితోట, ముమ్మిడివారిపోడు, శ్రీరాంపురం, శీలంవారిపాలెం, మచ్చావారిపాలెం, పితానివారిపాలెంకు ఆరునెలలుగా ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా అధికారులు అర్ధాంతరంగా కరెంటు కోత విధిస్తున్నారని వినియోగదారులు వాపోయారు. కరెంటు ఉన్న సందర్భాల్లో లోవోల్టేజి వస్తుందని, ఎన్నోపర్యాయాలు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం కానరాక ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని పొన్నాడ మాజీసర్పంచ్ మత్స్యకారుల నాయకులు కారే శ్రీనివాసరావు చెప్పారు. కరెంటు ఎందుకు కోత విధించారో తెలుసుకునేందుకు స్థానికంగా కనీసం లైన్‌మన్‌కూడా అందుబాటులో లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనపాపపేటలో వినియోగదారులకు అందుబాటులో ఉండేవిధంగా లైన్‌మెన్‌ను ఏర్పాటుచేయాలని ఎలక్ట్రికల్ ఏఈఈ వెంకటేశ్వరరావుకు మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. కోనపాపపేటతో మరో 9గ్రామాలకు నిరంతరం కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్న విషయం వాస్తవమన్నారు.ఆయా గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు కోనపాపపేట సమీపంలో 32కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణపనులు జరుగుతున్నాయన్నారు. సెప్టెంబరు నెలాఖర్లోగా సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తవుతుందన్నారు. అప్పటి వరకు ఆయా గ్రామాలకు కనీసం సింగిల్‌ఫేజ్ కరెంటు సరఫరాచేసేందుకు చర్యలు చేపడతామని ఏఈఈ వెంకటేశ్వరరావు వినియోగదారులకు హామీ ఇచ్చారు. ఆందోళనలో మత్స్యకారప్రతినిధి కారే శ్రీనివాసరావు, చొక్కా ఏసురత్నం, ముమ్మిడి వెంకట్రావు, గంపల దేముడు, బండి దావీదు, అర్జిల్లి నాగేశ్వరరావు, ఎరిపల్లి దేముడు, కారే మారయ్య, వడ్డి దాసు, సత్తిబాబు, కాలిబోయిన వెంకటరమణ పాల్గొన్నారు.

కాపుల కొవ్వొత్తుల ర్యాలీ



భోగాపురంలో కాపుల కాగడాల ర్యాలీ

పిఠాపురం రూరల్: కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపడుతున్న పాదయాత్రకు సంఘీభావం ప్రకటిస్తూ పిఠాపురం మండలం భోగాపురంలో శుక్రవారం రాత్రి కాపునాడు ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని ముద్రగడ ప్రకటించినా పోలీసులు అనుమతి లేదంటూ అడ్డుకోవడంపై కాపులు నిరసన వ్యక్తం చేశారు. ముద్రగడ పాదయాత్రలో తామంతా పాల్గొంటామని తెలిపారు. ఆందోళనలో కాపునాడు నాయకులు నాయుడు గోపిచంద్, శేషసాయిబాబా, అల్లు కాశీప్రసాద్, పోతుల చిన్న, అల్లు చక్రవర్తి, మొయిళ్ల ప్రమోద్, ఊటా గణేష్, బొండాడ వెంకన్న, నాగు, పోతుల కృష్ణ, కె.శివ, ఏ.సత్యనారాయణ పాల్గొన్నారు.

గొల్లప్రోలులో మహిళల ర్యాలీ

గొల్లప్రోలు: కాపులను బీసీల్లో చేర్చాలనే డిమాండ్‌తో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గొల్లప్రోలు పట్టణంలోని కరణంగారితోటలో శుక్రవారం రాత్రి మహిళలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోవాలని, కాపులను బీసీల్లో చేర్చాలని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని నినాదాలు చేశారు. ముద్రగడకు తమ సంఘీభావం తెలిపారు.



గొల్లప్రోలు పట్టణం కరణంగారితోటలో మహిళల కొవ్వొత్తుల ర్యాలీ

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జీఎంఆర్‌వీఎఫ్ ప్రోగ్రాం లీడర్

కొత్తపల్లి: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెజ్‌ప్రభావిత ప్రాంతాల్లో తల్లి పాల ఆవశ్యకతపై అవగాహన కలిప్తున్నామని జీఎంఆర్ వీఎఫ్ ప్రోగ్రాం లీడర్ డి సుధాకర్ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జీఎంఆర్ వీఎఫ్ ముద్రించిన కరపత్రాలను మూలపేటలో ఆయన విడుదల చేశారు. కేఎస్ఈజెడ్ పరిధిలో ఉన్న 32గ్రామాలకు చెందిన 66 అంగన్‌వాడీ కేంద్రాలకు ఆట మరియు పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. జీఎంఆర్ వీఎఫ్ ఆధ్వర్యంలో సీమంతాలు, గర్భిణులకు పౌష్టికాహారం, రక్తహీనత శిబిరాలు నిర్వహణ తదితర కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పలుగ్రామాల్లో పిల్లలకు పట్టుపాలు పడుతూ తల్లిపాల నుంచి తల్లులు చిన్నారులను వేరు చేస్తున్నారన్నారు. పుట్టిన పిల్లలకు కనీసం ఒక సంవత్సరం పాటు తల్లిపాలు ఇవ్వాలనే విధంగా తమ సిబ్బందిలో తల్లులకు అవగాహన కల్పించేందుకు శత విధాలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు,వీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఏజెంటు భైరవ
అన్నపూర్ణ	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర	--
శివదుర్గ	రెండు రెళ్లు ఆరు
శ్రీసత్యా	నిన్ను కోరి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం: ట్రాన్స్‌కో డీఈ కార్యాలయ పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణాలలోను శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్సుకో డీఈ ఎస్ సురేష్‌బాబు తెలిపారు. మరమ్మతుల నిమిత్తం సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

9 నుంచి ప్రత్యేక కార్యక్రమాలు

కె.గంగవరం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9 నుంచి 15 వరకూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో గిడ్ల భీమారావు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ఉద్యమం చేసిన విధంగా ఓడిఎఫ్ గ్రామాల సాధనకు ప్రత్యేక కార్యాచరణతో కార్యక్రమాలు రూపొందించారని చెప్పారు. దీనిలో భాగంగా 9న పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు చేయించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు అందరూ పాల్గొంటారని వివరించారు.

● మినీ ఇంటర్వ్యూ



16నుంచి ఉపాధి కల్పన రుణ లబ్ధిదారుల ఎంపిక

**పీవీవీ సత్యనారాయణ, ఎంపీడీవో
రామచంద్రపురం**

•స్వయం ఉపాధి కల్పనకు రుణాలు మంజూరు పక్రియ ఎప్పుడు ప్రారంభిస్తారు?

ఈనెల 16 నుంచి బ్యాంకు శాఖల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం

● ఇంటర్వ్యూల షెడ్యూల్ వివరిస్తారా?

16ఉదయం కెనరాబ్యాంకు, బ్యాంకు ఆఫ్‌బరోడా 17న ఎస్‌బీఐ కాకినాడ రోడ్డు శాఖ,మధ్యాహ్నం చైతన్య గ్రామీణ బ్యాంకు.19న సిండికేట్ బ్యాంకు, ఎస్ఐబీఐ ద్రాక్షారామ.

● మిగిలిన బ్యాంకు ఇంటర్వ్యూలు ఎప్పుడు నిర్వహిస్తారు?

21న విజయాబ్యాంకు నరసాపురపుపేట.22నఆంధ్రాబ్యాంకు ద్రాక్షారామ, ఉండూరు శాఖ మధ్యాహ్నం ఎస్‌బీఐ రామచంద్రపురం.

● ఇంటర్వ్యూలు పక్రియ ఎప్పటితో ముగుస్తుంది?

23న యూనియన్‌బ్యాంకు, విజయాబ్యాంకు రామచంద్రపురం తో ఇంటర్వ్యూలు పక్రియ ముగిస్తాం

●ఇంటర్వ్యూలు ఎవరు నిర్వహిస్తారు?

మండల స్క్రీనింగ్ కమిటీ, బ్యాంకర్లు కలసి నిర్వహిస్తాం. మండల స్క్రీనింగ్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది.

● ద్రాక్షారామ

‘ఆనంద ఆదివారాన్ని జయప్రదం చేయాలి’

రామచంద్రపురం: స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఈనెల 6వ తేదీన ఆనంద ఆదివారం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ జి. రాధాకృష్ణ తెలిపారు. ఆరోజు ఉదయం 7గంటలనుంచి 9గం.ల వరకూ చేపట్టనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్ నరసరాజు పాల్గొంటున్నారని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం

అన్నపూర్ణ	వాసుకి
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్క్రీన్-1	గౌతమ్‌నంద
సూర్య స్క్రీన్-2	ఏజెంట్‌భైరవ

ద్రాక్షారామ

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	గౌతమ్‌నంద
సూర్య	డీజే



రామచంద్రపురంలోని జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కె. గంగవరంలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళ



కాజులూరులో పూజలు చేస్తున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

రామచంద్రపురం: శ్రావణ శుక్రవారం పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న జ్ఞానసరస్వతీదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆదేవిధంగా పార్కువద్దనున్న కనకదర్గమ్మ అమ్మవారి ఆలయంలోను, కోత్తూరు అమ్మవారి ఆలయంలోను, అగస్త్యేశ్వర స్వామివాలయంలోను, హౌసింగ్‌బోర్డులో ఉన్న గోవిందక్షేత్రంలోను ఇంకా పట్టణంలోని పలు ఆలయాలలో ప్రత్యేకపూజలను నిర్వహించారు. భక్తులు ఆమ్మవార్లను దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

భక్తులకు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన మార్కెట్ మహాలక్ష్మి అమ్మవారు

శ్రావణ శుక్రవారం సందర్భంగా మార్కెట్ మహాలక్ష్మి అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించారు. మార్కెట్ మహాలక్ష్మి అమ్మవారిని అనేక రకాల కూరగాయలతో అలంకరించి శుక్రవారం భక్తుల దర్శనానికి ఉంచడంతో అనేకమంది శాకాంబరీదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలను జరిపించుకున్నారు. కూరగాయల వర్తకసంఘం ఆధ్వర్యంలో ఏటా సంప్రదాయంగా అమ్మవారిని శ్రావణ శుక్రవారంరోజున శాకాంబరీదేవిగా అలంకరిస్తారు. అదేవిధంగా ఆంజనేయస్వామి, వినాయకుని విగ్రహాలను కూరగాయల దండలతో ఎంతో ఆకర్షణీయంగా వారు అలంకరించారు. ఆలయ ప్రాంగణమంతా కూరగాయల దండలతో వేళాడదీసి కూరగాయల పందిరిని వేశారు. రావిచెట్టుకు కురగాయల దండలకు కట్టారు. వాటినిచూసేందుకు ప్రజలు మరింతగా ఉత్సాహంగా తరలివెళ్లారు. పలు ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమపూజలను చేశారు. ప్రతిఇంట వరలక్ష్మి వ్రతం చేసుకొని భక్తిప్రపత్తులను చాటారు.తొమ్మిదిరకాల పిండివంటలను చేసి లక్ష్మీదేవికి నైవేద్యాలు పెట్టారు.

ఆలయాలకు శ్రావణ శోభ

కె.గంగవరం: శ్రావణ శుక్రవారం మహిళలు వరలక్ష్మీ వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వ్రతం సందర్భంగా మహిళలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని మామిడి తోరణాలతో అలంకరించి పాలవిల్లులు కట్టి భక్తి శ్రద్ధలతో పూజ చేశారు. మండలంలో కోటిపల్లి, గంగవరం, పామర్రు తదితర గ్రామాల్లో ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

కాజులూరు: మండల గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాల్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఇంటింటా మహిళలు కొత్త వస్త్రాలు ధరించి కలశపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. కాజులూరు, గొల్లపాలెం, కోలంక, కుయ్యేరు ఆర్యవటం గ్రామాల్లో శ్రావణశుక్రవారం సందడి నెలకొంది.

ద్రాక్షారామలో.:(

దాక్షారామ: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం మండలంలో మహిళలు భక్తి శ్రద్దలతో ఆచరించారు. సాయంత్రం ఆలయాల్లో అమ్మవారిని సందర్శించుకున్నారు. ద్రాక్షారామలో ఘంటాంభిక ఆలయానికి మహిళలు బారులు తీరారు. అదే విధంగా ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. శ్రావణ శుక్రవారం మాణిక్యాంబ అమ్మవారి సన్నిధిలో ఆవునేతి దీపాల వెలుగులో భక్తులకు దర్శనమిచారు. దీపపు కందెలు వెలుగులో అమ్మవారిని భక్తులు సందర్శించుకున్నారు.

‘ప్రతీ ఇంటా మొక్కలు నాటాలి: చైర్మన్’

రామచంద్రపురం: పర్యావరణ పరిరక్షణను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు పిలుపునిచారు. శుక్రవారం చైర్మన్ ఎస్ఆర్‌కే స్థానిక పురపాలకసంఘ పరిధిలోని 16, 17 వార్డులలో పర్యటించి ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతీ ఇంటి ఆవరణలోను మొక్కలను నాటడంద్వారా పచ్చదనాన్ని పరమళింపజేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ ఉపాధ్యక్షుడు చందమామ వాసు, కౌన్సిలర్ దిగుమర్తి వీరబాబు, కవల నానాజీ, తులసీరామ్, కొర్ల శ్రీను, కొమ్మన నాగేశ్వర రావు పాల్గొన్నారు.



మొక్కలను అందజేస్తున్న చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్

విజన్ ఫౌండేషన్‌కు వికాస్ స్కూల్ చేయూత

కె.గంగవరం: అంధుల కోసం పని చేస్తున్న యూనిక్విజన్ ఫౌండేషన్‌కు వికాస్ స్కూల్ వారు ఆర్థికసాయం చేశారు. శుక్రవారం పాఠశాలలో అంధులు తమ కళను ప్రదర్శించారు. కరస్పాండెంట్ ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించగా వచ్చిన రూ. 6614ను సంస్థ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సంస్థ ప్రతినిధులకు ఆర్థికసాయం చేస్తున్న సత్యనారాయణ

స్వదేశీ వస్తువులను వాడుకుందాం

కె.గంగవరం: స్వదేశీ వస్తువులను ఉపయోగించుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని స్వదేశీ జాగరణ మంచ్ నాయకుడు వీరభద్రరాజు అన్నారు. శుక్రవారం పామర్రులోని శివాలయంలో మహిళలలో వారు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. చైనా వస్తువులను ఉపయోగించడం వలన ఆదేశానికి ఎంత ఆదాయం వెళుతుందో వివరించారు. ఇకపై ప్రతీ ఒక్కరు స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని ఒకరికిఒకరు రక్షగా ఉండి దేశాన్ని రక్షణగా ఉండాలని రక్షలు కట్టించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బీవీబీఎల్ నారాయణ పాల్గొన్నారు.



రక్షాబంధన్ కట్టుకుంటున్న మహిళలు

స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ చేసిన మోడరన్ విద్యార్థులు

రామచంద్రపురం: మోడరన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం కేంద్రప్రభుత్వం, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం కోఆర్డినేటర్ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మోడరన్ అధినేత జీవీ రావు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశింవి ప్రిన్సిపాల్ పి. వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తీ వారివారి నివాసపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి పరిసరాలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ప్రతీ వ్యక్తి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జి మాణిక్యం, జి పద్మావతి పాల్గొన్నారు.



స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

తేనెటీగల దాడిలో వృద్ధుడికి గాయాలు

మారేడుమిల్లి: తేనెటీగలు దాడిచేసిన ఘటనలో వృద్ధుడికి తీవ్రగాయాల య్యాయి. మండలంలోని వేటు కూరుకు చెందిన కదల సంజీవరెడ్డి చేను పనికి వెళ్లి వస్తుండగా శుక్రవారం సాయంత్రం తేనెటీగలు దాడి చే సి గాయపరిచాయి. స్థానిక పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రంపచోడ వరం ఏరి యా ఆసుపత్రికి తరలించారు.

శుభకరం.. శ్రావణ శుక్రవారం..

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

భక్తులతో ఆలయాలు కిటకిట

రాజానగరం: పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలో పలు ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో ఆలయాల్లో కొలువైఉన్న అమ్మవార్లకు కుంకుమపూజలు గావించి, అనంతరం దర్శనం చేసుకున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని సూర్యారావుపేట దుర్గమ్మ ఆలయంవద్ద అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. శుక్రవారం వేకువజామునే స్నానమాచరించిన మహిళలు తమ తమ ఇళ్లలోని కలశం ఏర్పాటుచేసి, వివిధ రకాలతో కూడిన పిండి వంటలు తయారుచేసి వరలక్ష్మి అమ్మవారికి సమర్పించుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను చేపట్టి వరలక్ష్మీ వ్రతమాచరించారు. అలాగే మండలంలో చక్రద్వారబంధం గ్రామంలోని ఊరచెరువు గట్టున ఉన్న దేవిచౌక్‌తో పాటు శెట్టిబలిజపేటలో ఉన్న దేవిచౌక్ భక్తులతో కళకళలాడింది. మండల కేంద్రమైన రాజానగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పురోహితులు కూసుమంచి శ్రీనివాసరావు చేతుల మీదుగా లలితా సహస్రనామ స్తోత్రం పఠనంతో కుంకుమ పూజలు గావించారు. అదేవిధంగా మండలంలో తూర్పుగోనగూడెం గ్రామంలోని శివాలయంలో కొలువుతీరిన అమ్మవారికి కుంకుమ పూజలు, అర్చనలు గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు. మహిళలు చేతికి తోరణాలు ధరించి అమ్మవారి వ్రతాన్ని ఆచరించి వివిధ రకాల పిండివంటలు సమర్పించారు. ముత్తైదువులకు తాంబూలాలు అందచేశారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ఆలయ కమిటీ సభ్యులు అనువైన సౌకర్యాలు కల్పించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన పలువురు భక్తులు పులిహోర ప్రసాదాన్ని వితరణ చేశారు.



మండలంలో చక్రద్వారబంధంలోని దేవిచౌక్‌లో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



పిండివంటలు, బంగారు అభరణాలతో దర్శనమిస్తున్న అమ్మవారు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

దివాన్‌చెరువు: వరలక్ష్మీ వ్రతాన్ని గ్రామగ్రామాన మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. తొలుత గణపతి పూజ, అనంతరం వరలక్ష్మీ దేవిని అష్టోత్తర శతనామావళితో అర్చించి, చేమంతి పూలతో తయారు చేసిన తోరాలను ధరించారు. అదేవిధంగా నూతన వస్త్రాలను బంగారు ఆభరణాలను అమ్మవారి పటాల వద్ద ఉంచి అనంతరం వాటిని ధరించారు. వరలక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరమైన పిండివంటలు, పులిహోర, పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. చారుమతికి కలలో సాక్షాత్కరించి సర్వ సంపదలను, అష్టైశ్వర్యాలను ఒసగిన వరలక్ష్మీదేవీ వ్రతకథను చదివి అక్షింతలు తలపై వేసుకున్నారు. అనంతరం ముత్తైదువులకు తాంబూలాలు ఇచ్చి ఆశీర్వాదాలు అందుకున్నారు. సమీపంలోని ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

లక్ష్మీదేవికి పంచామృతాభిషేకాలు

దివాన్‌చెరువు: దివాన్‌చెరువు గ్రామంలోని ఆగమాశ్రమంలో కొలువై ఉన్న లక్ష్మీదేవికి పంచామృతాభిషేకాలు, విశేష కుంకుమార్చనలు జరిగాయి. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినం సందర్భంగా లక్ష్మీదేవికి వివిధ ద్రవ్యాలతోను, పంచామృతాలతోను అభిషేకాలు చేశారు. కాశీవిశాలాక్షి, అమ్మవారికి, గాయత్రీదేవి అమ్మవార్లకు,లక్ష్మీదేవికి, అష్టోత్తర శతనామావళితో కుంకుమ పూజలు చేశారు. ఆలయ అర్చకులు రొంపిచర్ల సత్య శ్రీనివాసాచార్యులు సుబ్రహ్మణ్యశాస్త్రిల బ్రహ్మత్వంలో ఈ విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

సీతానగరం: శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండలంలోని పలుఅమ్మవారి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. సీతానగరంలోని మహాలక్ష్మి ఆలయం, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, సింగవరం కాలనీలోని కనక దుర్గ ఆలయం, రఘుదేవపురంలోని కోట దుర్గమ్మ ఆలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. ఉదయం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించారు.



సీతానగరం: అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ

వరలక్ష్మీ దేవికి ప్రత్యేకపూజలు



వరలక్ష్మీ దేవికి పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ: పవిత్ర శ్రావణమానం శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండలంలోని 20గ్రామాలల్లోనూ మహిళలు పెద్దఎత్తున శ్రావణశుక్రవారం వ్రతాన్ని ఆచరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రతి ఇంటివద్ద వరలక్ష్మీ వ్రత సందడి కనిపించింది. అదేవిధంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక ఆర్యవైశ్య కోదండరామాలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు ఇరగవరపు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలలో పెద్దఎత్తున మహిళలు శ్రావణ శుక్రవారం పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చనా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. నూతనంగా వివాహం అయిన మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి ముత్తయిదువులకు వాయన దానం ఇచ్చారు. అదేవిధంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వద్ద వెంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద గాదరాడ ఓంశివశక్తి పీఠం నందు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చనా కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రతిపక్షనేత జగన్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పెందుర్తి ఆగ్రహం



కోరుకొండలో విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

కోరుకొండ: రాష్ట్రశాసనసభా ప్రతిపక్షనాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం కోరుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన అత్యవసర విలేఖరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై చంపినా పరవాలేదని ప్రతిపక్షనేత మాట్లాడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మతిభ్రమించి సహనం కోల్పోయి శాడిస్టుగా మాట్లాడుతున్నారని ఆయనన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పంథా మార్చుకుని హుందాతనాన్ని పెంచుకోవాలని లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెపుతారని విమర్శించారు. చంద్రబాబుకు జగన్‌మోహన్‌రెడ్డికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. జగన్ ఇప్పటికైనా ఫ్యాక్షనిస్టుగా మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సీఎం పదవి కోసం ఎమ్మెల్యేలచే సంతకాలు పెట్టించుకున్న జగన్‌మోహన్‌రెడ్డికి ముంఖ్యమంత్రి చంద్రబాబుకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు పెడతామని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో గండి విజయకుమార్, మాదబోయిన అప్పారావు, మల్లా అప్పలనరసారావు, గొల్లవిల్లి ఆంజనేయులు, తెలగంశెట్టి శ్రీనివాసు, సుంకర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలలో బుద్ధిచెబుతాం

ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు బంగారయ్య

సీతానగరం: వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న ఉద్యమాన్ని సామాజిక కోణంలో చూడాలని మండల ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు చిడిపి బంగారయ్య విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రిలేనిరాహార దీక్షలు శుక్రవారికి 14వ రోజుకు చేరాయి. సీతానగరం మండలం చినకొండేపూడిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ దండోరా రిలేనిరాహార దీక్షలు చేస్తోంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న దీక్షలకు రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికలలో వారికి సరైన సమాధానం చెబుతామని హెచ్చరించారు. శుక్రవారం దీక్షలో పాల్గొన్న వారు జొన్నకూటి స్వామి, స్టాలిన్, కొల్లి చిరంజీవి, చిడిపి పోసుబాబు, సనమండ్ర లాజరుబాబు, చిడిపి వెంకట్రావు, చిడిపి కృపయ్య, గెడ్డం చిన పోశియ్య, సిర్రా అబ్బులు తదితరులు పాల్గొన్నారు.



చినకొండేపూడిలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

6న పుష్కరకు నీరు విడుదల

సీతానగరం: ఈనెల 6న పుష్కర పంపుల ద్వారా నీరు విడుదల చేయనున్నట్లు ఎస్ఈ సుగుణాకరరావు తెలిపారు. ఖరీఫ్‌లో మెట్ట ప్రాంతానికి సాగు నీరందించడానికి పుష్కర అన్ని పంపులు సిద్ధంగా ఉన్నాయని ఏవిధమైన ఇబ్బంది లేకుండా సాగునీరు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.

తొర్రిగడ్డకు నీరు కట్

సీతానగరం: మండలంలోని సుమారు 15వేల ఎకరాలకు సాగునీరు అందించవలసిన తొర్రిగడ్డ పంపింగ్ స్కీం నుంచి నీటి విడుదల నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రాజెక్టు పైప్‌లైన్ పనులలో భాగంగా తొర్రిగడ్డ కాలువలపై రెండు చోట్ల క్రాసింగ్ పనులు చేయవలసి ఉండడంతో పనులకు ఆటంకం కలుగుతున్నందున అధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదల నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పటికే పురుషోత్తపట్నం, రామచంద్రపురం గ్రామాలలో పైప్‌లైన్ పనులవల్ల సుమారు500ఎకరాల వరకు పంటభూములు ఊడ్పులకు నోచుకోలేదు. ప్రస్తుతం తొర్రిగడ్డ నీరు నిలిచిపోవడంతో రైతులకు మరిన్నికష్టాలు ఎదురుకానున్నాయి.

అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో ఉజ్వల భవిష్యత్తు

బీవీసీ కళాశాల చైర్మన్ రాజేష్

దివాన్‌చెరువు: ప్రత్యేక శిక్షణలను సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయస్థాయిలో నైపుణ్యాలను కనబరచాలని బీవీసీ కళాశాల చైర్మన్ బోణం వెంకటరాజేష్ భావి ఇంజినీర్లకు విజ్ఞప్తి చేశారు. పాలచర్లలోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల రెడ్‌హేట్ అనే బహుళజాతి సంస్థతో శనివారం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈసందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అంజన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ వెంకటరాజేష్ పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రత్యేక శిక్షణ అకాడమీని ఏర్పాటుచేయడానికి రెడ్‌హేట్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో శిక్షణ పొంది పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచించారు. బీవీసీ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రయోగశాలలు అకాడమీ ఏర్పాటుకు సరిపోతాయని సంస్థ ప్రతినిధి అనీష్ అన్నారు. ఈ ప్రతేక శిక్షణలో జాతీయ అంతర్జాతీయ నిపుణులు ఎప్పటికప్పుడు వారి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఈ అకాడమీలో స్థానిక విద్యార్థులతో పాటు ఔత్సాహిక విద్యార్థుల మాత్రం ప్రవేశం ఉంటుందని చెప్పారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి ఆర్.విష్ణుమూర్తి, టీపీవోపీ శ్రీనివాస్ అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహనా ఒప్పంద పత్రాలను అందుకుంటున్న ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్

జగన్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

గోకవరం: ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడికి వైసీపీ అధినేత జగన్ నుంచి ప్రాణహాని ఉందని బావి స్తూ టీడీపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీఎంను నడిరోడ్డుపై కాల్చి చంపినా పర్వాలేదని వ్యాఖ్యానించిన జగన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవా లంటూ పలువురు టీడీపీ నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి మరింత రక్షణ కల్పించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసినవారిలో టీడీపీ మండలాధ్యక్షుడు దొడ్డా విజయ్, నాయకులు మంగరాతి రాము, ఉంగరాల రాము, పోసిన ప్రసాద్ తదితరులు ఉన్నారు.

తెరవెనుక బెల్ట్ బాగోతం

బయట మూత, లోపల ఏరులు

జోరుతగ్గని బెల్ట్ షాపుల నిర్వహణ

పట్టించుకోని అధికారులు

సీతానగరం: ప్రభుత్వం బెల్ట్‌షాపులను నిషేధించినా వాటి జోరు మాత్రం తగ్గడంలేదు. బయట ఏమీలేనట్లు తలుపులు మూసినా, వాతావరణం మార్చినా లోపల మాత్రం మందుబా బులు యథేచ్ఛగా పెగ్గులమీద పెగ్గులు వేసుకుంటూనే ఉ న్నారు. మండలంలో మొత్తం మీద సుమారు 100 బెల్ట్‌షాపులు ఉన్నాయి. మొన్నటివరకు యథేచ్ఛగా మందు విక్రయాలు కొనసాగించిన ఈ షాపులు ప్రస్తుతం బయటకు పాన్‌షాపులుగా దర్శనమిస్తున్నాయి. లోపలికివెళితే మందు కంపు కొడుతూనే ఉన్నాయి. తెరలు అడ్డంగా కట్టి తెర వెనుక బెల్ట్ నడుపుతున్నారు. ప్రభుత్వం బెల్ట్ షాపులు నిషేధించిన నాలుగురోజులు దాడులు ముమ్మరంగా సాగినా తరువాత చల్లబడడంతో బెల్ట్ వ్యాపారానికి అలవాటుపడిన వ్యాపారులు పైన ఒక వ్యాపారం లోపల మరో వ్యాపారం కొనసాగిస్తూనే ఉన్నారు. అధికారులు స్పందించి తెరచాటున సాగుతున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ బెల్ట్‌షాపులు పల్లెగ్రామాల్లో ప్రధాన సెంటర్లలో ఉండడంవల్ల మహిళలు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సుల కోసం సెంటర్‌కు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏటిగట్టుపై ఆక్రమణలు తొల గించడంతో ఏటిగట్టుపై బెల్ట్ బెడద పూర్తిగా తగ్గినా గ్రామా లలో ఈ బెల్ట్ షాపుల జోరు కొనసాగుతూనే ఉంది.

జగన్‌ను సమాజం నుంచి వెలివేయాలి

గుడా చైర్మన్ గన్నికృష్ణ



జగన్‌పై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: సుదీర్ఘ రాజకీయ అను భవం కలిగిన ఒక సీనియర్ ముఖ్యమంత్రి చంద్రబా బును నడిరోడ్డుపై కాల్చి చంపాలని బహిరంగసభలో వ్యాఖ్యానించిన ప్రతిపక్షనేత జగన్‌ను ఈ సమాజం నుంచి వెలివేయాలని గుడా చైర్మన్ గన్నికృష్ణ అన్నారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం జగన్ వ్యాఖ్యలను నిర సిస్తూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గన్నికృష్ణ మాట్లాడుతూ నంద్యాల బహిరంగ సభలో ప్రతి పక్ష నేత జగన్ మాట్లాడిన తీరు అతడి స్వభావాన్ని బహిర్గత పరచిందని, కనీసం ప్రజాస్వామ్య విలువలు, పెద్దల పట్ల గౌరవం లేని ఇటువంటి ప్రతిపక్ష నేత మన రాష్ట్రంలో ఉండడం దౌర్భాగ్యమన్నారు. అలిపిరి ఘటన తరువాత ఆ తరహా హత్యాయత్నానికి కుట్ర జరుగుతుం దనే అనుమానాలు జగన్ వ్యాఖ్యల వల్ల తమకు కలుగు తున్నాయన్నారు. జగన్‌పై వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వారితో కుమ్మక్కై కుట్రలు పన్నడం, కులాలు, మతాల ను రెచ్చగొట్టడం వంటివి చేస్తున్న జగన్‌కు తగి న బుద్ధి చెప్పాలని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ బెజ వాడ రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ రెడ్డి మణి, అన్న వరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు రొబ్బి విజయశే ఖర్, లీగల్‌సెల్ నాయకులు రాచపల్లి ప్రసాద్, టీడీపీ నాయకు లు అరిగెల బాబా నాగేంద్రప్రసాద్, జాలా మ దన్, కరుటూరి అభిషేక్, శెట్టి జగదీష్, గొర్రెల రమణ, మళ్ళా వెంకట్రాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి లైన్‌మేన్ మృతి

ఐ.పోలవరం: విధి నిర్వహణలో ఉన్న లైన్‌మేన్ విద్యుదాఘాతానికి గురై మృతిచెం దాడు. ఐ.పోలవరం మండలం కేశనకుర్రు గ్రామానికి చెందిన వెన్నా సూరిబాబు (35) శుక్రవారం ఈ ప్రమాదంలో మృతిచెందాడు. కేశనకుర్రులో ట్రాన్స్‌ఫార్మర్ మారుస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై సూరిబాబు మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించినట్టు ఎస్‌ఐ టి.క్రాంతికుమార్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయవరం: రాయవరం, పసలపూడి, చెల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శని వారం సరఫరాకు అంతరాయం ఏర్పడుతుం దని శుక్రవారం ఏఈ కె.రామచంద్రరావు తెలి పారు. సాంకేతిక మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చెల్లూరు, వెంటూ రు, పసలపూడి, కూర్మాపురం, కురకాళ్లపల్లి గ్రామాల్లో సరఫ రాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు.

పురుగు మందు తాగి వృద్ధుడి మృతి

ఆత్రేయపురం: పురుగులమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన కల్లెం చం ద్రయ్య(70) అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబ బాధలు తాళలేక శుక్రవారం పురు గుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజోలు: శివకోడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాటిపాకకు చెందిన దంగేటి ఏసురాజు(37) శుక్రవారం మృతిచెందిన ట్టు ఎస్‌ఐ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. చిం తలప ల్లి నుంచి శివకోడు మీదుగా పల్సర్‌బైక్‌పై ఏసురాజు వస్తున్నాడు. శివకోడు కాపు కల్యా ణమండపం సమీపానికి వచ్చేసరికి ఏసురా జును గుర్తుతెలియని వాహ నం ఢీకొన డంతో రోడ్డుపక్కన పడిపోయా డు. ఏసురా జుకు తలకు బలమైన గాయా లు కావ డంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఏసురా జుది రోడ్డుప్రమాదం కాదని, ఎవరో హత్య చేసి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు ఏసు రాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడు చిన్నాన్న ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని లక్ష్మణరావు తెలిపారు.

ఎమ్మెల్యే పెందుర్తిని కలిసిన ఆటోయూనియన్ నాయకులు

కోరుకొండ: స్థానిక శ్రీలక్ష్మీనరసింహ గూడ్స్ ఆటోయూని యన్ శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ కోరుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా యూనియ న్‌కు నూతనంగా ఎన్నికైన వారు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఇటీవల గూడ్స్ ఆటోయూనియ న్‌కి జరిగిన ఎన్నికల్లో చిట్టిబాబు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం చిట్టిబాబు నాయక త్వంలో నూతన కమిటీ ఎమ్మెల్యే కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. వినియోగారులు మెచ్చే విధంగా ఆటో సర్వీ సులు ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈసందర్భంగా ప లువురు టీడీపీ నాయకులు ఆటోయూనియన్ నూతన కార్యవ ర్గాన్ని అభినందించారు.



ఎమ్మెల్యేను అభినందిస్తున్న దృశ్యం

తీర ప్రాంతాల్లో తుఫాన్ షెల్టర్లు: చినరాజప్ప



మాట్లాడుతున్న హోం మంత్రి చినరాజప్ప

పెద్దాపురం: సముద్ర తీర ప్రాంతా లలో 3 కోట్లతో తుఫాన్ షెల్టర్లు నిర్మిస్తు న్నట్టు హోం, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి ఎన్.చినరాజప్ప అన్నారు. శుక్ర వారం రామారావుపేటలోని సిటిజన్ వెల్ ఫేర్ అసోసియేషన్ భవనంలో యువ జన సంక్షేమ శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త అధ్వర్యంలో యువతీ యువకు లకు నాలుగు రోజుల పాటు జరిగే ప్రకృతి వైపరీత్యాల నివారణకు సంబం ధించిన శిక్షణ తరగతులకు రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్‌మెంట్ చైర్మన్ శివకుమార్ అధ్యక్షత వహించారు. చినరాజప్ప మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రజా నష్టం జరగకుండా ఉండేందుకు తుఫాన్ షెల్టర్లు నిర్మిస్తున్నామన్నారు. తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు డ్వాక్రా మహిళలతో ప్రజ లకు నివాసం, ఆహారం అందుబాటులో ఉంచుతామన్నారు. ఇందులో భాగంగా తుఫాన్, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వచ్చినప్పుడు ప్రజలకు సే వలందించడానికి శిక్షణ ఇస్తారని చెప్పా రు. నాలుగు రోజుల శిక్షణ అనంతరం స ర్టిఫికెట్లు ఇస్తారన్నారు. ఆర్మీ, వైమానిక, నౌక ఉద్యోగాలకు ఇవి ఉపయోగపడతా యన్నారు. ప్రస్తుత టెక్నాలజీలో తుఫాన్ వచ్చే ప్రాంతాలను, 20నిమిషాల ముందే పిడుగు పడే ప్రాంతాలను గుర్తించడం వంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంద న్నారు. బాలికలు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనేందుకుముందుకు వస్తున్నారని రాజప్ప తెలిపారు. మహిళా పోలీస్ ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్లు పాటించి అధిక సంఖ్యలో వారికి పోస్టులు ఇస్తామన్నారు. సెట్రాజ్ సీఈవో రమణ మాట్లాడుతూ యువజన సంక్షేమ శాఖ ద్వారా చదువుతున్న విద్యార్థులు, చదువు లేని వారికి ఇప్పటివరకు 8 బ్యాచ్‌లకు శి క్షణ ఇచ్చామన్నారు. యువజన సంక్షేమ శాఖకు ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందన్నారు. 5 కోట్లతో నిర్మించే యువ భవనంలో యువతీయువకులకు కంప్యూటర్, జిమ్, యోగాలపై శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు, మున్సిపల్ కమి షనర్ బిఆర్.శేషాద్రి, ఎంపీపీ జి.రమేష్, కౌన్సిలర్ ఏ.నాగమణి, రంది సత్యనారా యణ, మాజీ వైస్ చైర్మన్ త్సలికి సత్యభా స్కరరావు, హెచ్‌డీసీ చైర్మన్ బి.బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

పంటబోదెలోకి తిరగబడ్డ కారు: ముగ్గురికి గాయాలు



పంటబోదెలో తిరగబడ్డ కారు

రాజోలు: శివకోడు శ్మశానవాటిక సమీపంలో శుక్ర వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయా లైనట్టు స్థానికులు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన వి.దుర్గాప్రసాద్, లక్ష్మి, కిరణ్ మారు తీకారులో ఐ.పోలవరం మండలం మురమళ్ల వీరేశ్వర స్వామి ఆలయానికి వెళ్లారు. స్వామిని దర్శించు కుని మురమళ్ల నుంచి భీమవరానికి కారులో రాజోలు మీ దుగా శివకోడు వెళ్తుండగా శ్మశానవాటిక వద్దకు వచ్చేస రికి ఒక్కసారిగా కారు బ్రేకులు పడకపోవడంతో జాతీయ రహదారి 216 పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి పంటబోదెలోకి తిరగబడింది. విద్యుత్‌స్తంభాన్ని వేగంగా కారు ఢీకొట్టడంతో ఒరిగిపోయి కరెంటు తీగలు తెగిప డ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ట్రాఫిక్ స్తంభించింది.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : శమంతకమణి

రజాక్‌ను విచారిస్తున్న ప్రకాష్‌నగర్ పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ: ఒక ప్రైవేట్ చిట్‌ఫండ్, ఇన్సూరెన్సు కంపెనీ ఏజెంట్‌నంటూ రాజమహేంద్రవరంలో ఉద్యోగులు, వ్యాపారుల నుంచి లక్షలాది రూపాయలు వసూళ్లు చేసి మోసం చేసిన తుమ్మలావుకు చెందిన రజాక్‌ని ప్రకాష్‌నగర్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. గతంలో రజాక్‌పై బాధితులు నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అప్పట్లో ప్రకాష్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నాటకీయ పరిణామాల మధ్య రజాక్ అర్బన్ ఎస్పీ కార్యాలయం వద్ద పురుగులమందు తాగి తనను ఒక వ్యక్తి మోసం చేశాడని చెప్పాడు. అతడిని ఆస్పత్రికి తరలించారు. కోలుకున్నాకా నేరుగా కోర్టులో లొంగిపోయాడు. కోర్టు అనుమతి తీసుకున్న పోలీసులు నిందితుడు రజాక్‌ను శుక్రవారం కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టారు.

● మినీ ఇంటర్వ్యూ



అన్ని సమస్యలకు హోమియో చికిత్స

డాక్టర్ కె.నాగసౌమ్య, హోమియో డిస్పెన్సరీ

ప్రశ్న: డిస్పెన్సరీ ఎప్పుడు ప్రారంభించారు?
ఎప్పటినుంచో హోమియో డిస్పెన్సరీ ఉండేది.మధ్యలో కొంతకాలం ఆగినా ఈ ఏడాది ఫిబ్రవరి 1నుంచి పునఃప్రారంభించారు.

ప్రశ్న: డిస్పెన్సరీ పనివేళలు తెలపండి?
ఉదయం 9నుంచి 12.30గంటల వరకూ సాయంత్రం 4నుంచి 7 వరకూ పనిచేస్తుంది. ఆదివారం సెలవు ఉంటుంది.

ప్రశ్న: హోమియో ద్వారా అందించే వైద్య సేవలు తెలపండి?
కీళ్లనొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన ఇతర సమస్యలే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా చికిత్స అందించడమే కాకుండా మందులు పంపిణీ చేస్తున్నాం.

● గోదావరి సిటీ

మహిళపై దాడి

రాజమహేంద్రవరంసిటీ: ఆదర్శనగర్‌కు చెందిన మహిళపై ఓ యువకుడు దాడి చేసి గాయపర్చాడు. బాధితురాలి కథనం ప్రకారం..స్థానికంగా ఉంటున్న మహిళ లక్ష్మి కుమార్తె వెంటపడి రోషన్ అనే యువకుడు వేధిస్తున్నాడు. గురువారం రాత్రి కొంతమందితో కలిసి అతడు లక్ష్మీ నివాసం ఉంటున్న ఇంటి సమీపంలో వీధిలో తిరుగుతున్నాడు. స్థానిక యువకుడు వారిని ఇక్కడ పనేంటి అని ప్రశ్నించడంతో వారితో గొడవకు దిగారు. ఆ గొడవ దగ్గరకు లక్ష్మి వెళ్లి వారించే ప్రయత్నం చేయగా రోషన్ మరికొంతమంది ఆమెపై దాడి చేశారు. గాయపడిన ఆమెను స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	ఇదేం దెయ్యం
గీతా అప్సర	నక్షత్రం
కుమారి	ఫిదా
నాగదేవి	వశం
శ్రీ శివజ్యోతి	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	జబ్ హారి మెట్ సేజల్
అనూశ్రీ(సాయికృష్ణ)	దర్శకుడు
సూర్యప్యాలెస్	దర్శకుడు
సూర్యమినీ	జబ్ హారి మెట్ సేజల్
శ్యామల	నక్షత్రం
రాజా	నక్షత్రం

నీడనిచ్చే చెట్టునే కూల్చేస్తే..

ఓవైపు మొక్కలు నాటే కార్యక్రమం
మరోవైపు ఇలా నరికేయడం..
రాజమహేంద్రవరంలో వింత పోకడ



నందం గనిరాజు సెంటర్‌లో నరికేసిన 50ఏళ్ల క్రితం నాటి భారీ వృక్షం

రాజమహేంద్రవరం సిటీ: మొక్కల పెంపకం కోసం వివిధ పథకాలను రూపొందించి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. పచ్చదనం కోసం లక్షలాది మొక్కలను నాటిస్తోంది. వందల ఏళ్లు జీవించగలిగే వృక్షాల పరిరక్షణలో మాత్రం వైఫల్యం చెందుతోంది. ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా ఒక మొక్కను నాటి వృక్షంగా పెంచాలని గొంతు చించుకుంటుంటే రాజమహేంద్రవరంలో మాత్రం ఒకవింత పోకడ నడుస్తోంది. ఒకపక్క మొక్కలు నాటుతుంటే... మరో పక్కన వందల ఏళ్ల వయస్సు కలిగిన మొక్కలను నరికేస్తున్నారు. దీన్ని అడ్డుకొనే నాథుడే లేడు. ప్రధాన కూడళ్లు, రోడ్డు డివైడర్లలోను, రోడ్లకు ఇరువైపులా గ్రీనరీని అభివృద్ధి చేసేందుకు లక్షలాది రూపాయలను ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. ఆదిశగా చర్యలు చేపడుతూ రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాల్లో ఇప్పటికి 3కోట్ల మొక్కలను నాటారు. ఇంకా నాటుతున్నారు. నాటే క్రమంలో విద్యుత్ స్తంభాలు, టెలిఫోన్ వైర్లు, రోడ్డు డివైడర్లు, అండర్ గ్రౌండ్ కేబుల్ లైన్లు వంటివి పరిగణనలోకి తీసుకుని మొక్కలను నాటితే అవి వృక్షాలుగా మారాక వాటికి ఎటువంటి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉండదు. కాని ఒక ప్లాన్ లేకుండా ఎక్కడ పడితే అక్కడ మొక్కలు నాటేయడంవల్ల అవిపెరిగినా విద్యుత్‌శాఖ, టెలిఫోన్‌శాఖల పుణ్యమాని అవి మోడుగా మారుతున్నాయి.

రాజమహేంద్రవరంలో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధికి ఒక పక్కన వేగవంతంగా చర్యలు చేపడుతున్నారు. నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు కడియం నర్సరీ నుంచి పెద్ద ఎత్తున మొక్కలను తీసుకువచ్చి ఇక్కడ వేసి వాటిని పెంచేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇది ఒక పక్క వేగంగా జరుగుతుండగా రోడ్లను ఆనుకుని ఉన్న భారీ వృక్షాలను వాటి సమీపంలో ఉన్న ప్రైవేట్ స్థలాల యాజమాన్యాలు వాళ్ల సౌలభ్యం దృష్ట్యా నరికివేస్తున్నారు. దానవాయిపేటలో ఏడో డివిజన్ పరిధిలో రోడ్డు పక్కనే ఉన్న ఒక భారీ వృక్షాన్ని ఒక ప్రైవేట్ స్థలం యజమాని రాత్రికి రాత్రి నరికివేయించారు. నందంగనిరాజు సెంటర్‌లో 50ఏళ్ల వయస్సు దాటిన భారీ వృక్షాన్ని అక్కడున్న వారు నేలకూల్చారు.

● పట్టించుకోని అధికారులు, పర్యావరణానికి ముప్పు

రోడ్లకు ఇరువైపులా, ప్రైవేట్ స్థలాలకు సమీపంలో భారీగా పెరిగిన వృక్షాలను యథేచ్ఛగా నరుకుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. ఖాళీ స్థలాల్లోను, ఇళ్ల ప్రాంగణంలో టేకు వంటి వృక్షాలను నరికేటప్పుడు అనుమతి తప్పనిసరి అని చెప్పే అటవీశాఖ ఏ వృక్షం నరికినా అనుమతి తీసుకోవాలి అనే నిబంధన పెడితే కొంతవరకు వృక్షాల నరికివేతకు అడ్డుకట్ట వేసినట్టే. అధికారులు స్పందించి నగరంలో భారీవృక్షాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వృక్ష ప్రేమికులు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: మోరంపూడి సెంటర్ సమీపంలో శ్రీనగర్‌వద్ద ఒక వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్ దాటి పక్క రహదారిలో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. కడియం మండలం దామిరెడ్డిపల్లికి చెందిన చింతపర్తి నాగేశ్వరరావు అతడి భార్య సుజాత శుక్రవారం బైక్‌పై రాజమహేంద్రవరం ఏవీఅప్పారావు రోడ్డు సమీపంలోని స్కూల్ వసతిగృహంలో ఉంటున్న వారి కుమారుడిని చూసేందుకు బయలుదేరారు. వీరి బైక్ మోరంపూడి సమీపంలోని శ్రీనగర్ వద్దకు వచ్చేసరికి పక్క రోడ్డులో వెళ్తున్న ఒక వాహనం అదుపుతప్పి డివైడర్ ఎక్కి కారును ఢీకొట్టి వీరి మీదకు వచ్చింది. భార్యాభర్తలిద్దరూ తీవ్రంగా గాయపడగా స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మానసిక సమస్యల పరిష్కారంలో సైకాలజిస్టులకు శిక్షణ

ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ సంఘ జాతీయ అధ్యక్షుడు హిప్నో కమలాకర్

దేవీచౌక్: మానసిక సమస్యల పరిష్కారంపై సైకాలజిస్టులకు వృత్తి నైపుణ్యాలలో జాతీయస్థాయి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నో కమలాకర్ తెలిపారు. శుక్రవారం మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల సైకాలజిస్టులు కూడా పాల్గొంటారన్నారు. హైదరాబాద్ ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్య పరిశోధనాలయానికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ చెన్నంశెట్టి వెంకట సుబ్బయ్యతోపాటు తాను కూడా శిక్షణ ఇస్తానన్నారు. సైకాలజీ, సెక్సాలజీ, సైకో థెరపీ, సైక్రియాట్రిక్ సోషల్ వర్క్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్, డిప్లొమా పూర్తి చేసినవారు, చేస్తున్నవారు కూడా హాజరు కావచ్చన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు కౌన్సెలింగ్ కార్యక్రమాలను నిర్వహించే సంఘ సేవకులకు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనే అవకాశం ఇస్తామన్నారు. సంఘ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర వింజరపు జనార్ధనం ఆధ్వర్యంలో రాష్ట ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్వీ రమణ, రాష్ట్ర కోశాధికారి తెలికిచర్ల సుధాకర్, జాతీయ కోశాధికారి నల్లిసన్ ఫైన్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారన్నారు. శిక్షణలో పాల్గొనాలనుకునే వారు హోటల్ ఐలాపురం, గాంధీనగర్ విజయవాడ, చిరునామాలో ఉదయం 9గంటలకు హాజరు కావాలన్నారు. వివరాలకోసం 9390044031, 9390044032 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.



త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

జగన్‌ను సమాజం నుంచి వెలివేయాలి: గుడా చైర్మన్ గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఒక ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలని బహిరంగసభలో వ్యాఖ్యానించిన ప్రతిపక్షనేత జగన్‌ను ఈ సమాజం నుంచి వెలివేయాలని గుడా చైర్మన్ గన్నికృష్ణ అన్నారు. జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ నగరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గన్నికృష్ణ మాట్లాడుతూ నంద్యాల బహిరంగసభలో జగన్ మాట్లాడిన తీరు అతడి స్వభావాన్ని బహిర్గత పరచిందన్నారు. అలిపిరి తరహా హత్యాయత్నానికి కుట్ర జరుగుతుందనే అనుమానాలు జగన్ వ్యాఖ్యల వల్ల తమకు కలుగుతున్నాయన్నారు. ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ బెజవాడ రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ రెడ్డి మణి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు రొబ్బి విజయశేఖర్, లీగల్‌సెల్ నాయకులు రాచపల్లి ప్రసాద్, టీడీపీ నాయకులు అరిగెల బాబూ నాగేంద్రప్రసాద్, జాలా మదన్, కరుటూరి అభిషేక్, శెట్టి జగదీష్, గొర్రెల రమణ, మళ్ళా వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక క్వారీ ప్రాంతానికి చెందిన పెయింటర్ ఎస్.కృష్ణ అప్పులబాధ తాళలేక పురుగులు మందుతాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. పెయింటర్‌గా పనిచేస్తున్న కృష్ణ కూలి డబ్బులు సరిపోక అప్పులు చేశాడు. అప్పు ఇచ్చిన వ్యక్తి బాకీ తీర్చమని ఒత్తిడి చేసి నలుగురిలో బూతులు తిట్టడంతో మనస్తాపం చెందిన కృష్ణ శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసలు కేసు నమోదు చేశారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు


4-7-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	18-00
టమాట	38-00
వంకాయలు (నలుపు, గులాబి)	26-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	28-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	32-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	16-00
క్యారెట్	24-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	20-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	70-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	26-00
పెండలం	----
కంద	24-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	28-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	30-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	48-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

పోటీ పరీక్షలకు శిక్షణ తరగతులు

దేవీచౌక్: పోటీ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థుల కు శ్రీగౌతమీ ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం, విజయ వాడ విజన్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ గెజిటెడ్ లైబ్రరి యన్ ఆర్‌సీహెచ్ వెంకట్రావు తెలిపారు. ఈ శిక్షణ తరగ తులను ఆదివారం ప్రారంభించి బ్యాంకింగ్, రైల్వే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి విభాగాల ఉద్యోగాలకు అవసర మైన అర్థమెటిక్, వెర్బల్ రీజనింగ్, నాన్ వెర్బల్ రీజనింగ్, జనరల్ ఇంగ్లీషు, అప్లైడ్ ఇంగ్లీష్, బ్యాంకింగ్ అవేర్‌నెస్ స బ్జెక్టుల్లో శిక్షణ ఇస్తామన్నారు. అర్హులైన పేద విద్యార్థులు www.govision.comలో రిజిస్టర్ చేసుకోవాలన్నా రు. 9502741900 నెంబరులో సంప్రదించాలన్నారు.



గోతులు తవ్వారు.. అలాగే వదిలేశారు

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని పలు ప్రాం తాల్లో కేబుల్ లైన్‌లకు, పైపులైన్‌ల కోసం తవ్విన గోతులు నెల రోజులు పైబడి పూడ్చకుండా వదిలేశారు. దీంతో అవి ప్రమాదభరితంగా మారి అటుగా వెళ్లే పాదచారు లు, చిన్నారులు ఆ గోతుల్లో పడి గాయాలపాలవుతున్నా రు. నగర పరిధిలోని గోకవరం బస్టాండ్ నుంచి దేవీచౌక్ వెళ్లే మార్గంలోను, రామచంద్రరావుపేట నుంచి దేవీచౌక్ కు వెళ్లే మార్గంలోను, కోర్లంపేట, సాంబశివరావుపేట వీధుల సరిహద్దుల్లో ఈ గోతులు ఉన్నాయి. ఇటీవల అం డర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం కోసం తవ్విన గోతులనే పూ డ్చి మళ్లీ తవ్వారు. అటుపై సిమెంట్ కాంక్రీట్‌లో వాటిని మూసి అక్కడక్కడా పాయింట్స్ కింద పెట్టి గోతులు వది లేశారు. ఇది 30రోజులు పైబడే అలాగే ఉన్నాయి. దీంతో రాత్రివేళల్లో అటుగా వెళ్లేవారికి ఆ గోతులు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షం కురిస్తే వాటిలోకి నీరు చేరి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆయా గోతు లను పూడ్చివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


గోతులు తవ్వి వదిలేసిన దృశ్యం

గాయత్రి పీఠంలో 7న గాయత్రి, చండీహోమాలు

గోదావరి సిటీ: రాజమహేంద్రవరం గౌతమీఘాట్‌లో గాయత్రీ పీఠంలో ఈనెల 7వ తేదీ శ్రావణపౌర్ణమి పర్వది నాన్ని పురస్కరించుకుని గాయత్రి చండీహోమాలు ఉద యం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకుడు సవితాల చక్ర భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు జంధ్యాల పౌర్ణమి కావడంతో కోరుకున్న భక్తులకు ఉచితంగా యజ్ఞో పవీతాన్ని అందజేస్తామన్నారు. ఈకార్యక్రమానికి భక్తులం దరూ విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలిందిగా కోరారు.

రేపు ఫ్రెండ్‌షిప్‌డే మెగా ఫెస్ట్

రాజమహేంద్రవరం అర్బన్: స్నేహితుల దినోత్సవా న్ని పురస్కరించుకుని ఈనెల 6న రాజమహేంద్రవరంలోని హోటల్ ఆనంద్‌రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాలులో ఫ్రెండ్‌షి ప్‌డే మెగాఫెస్ట్ నిర్వహిస్తున్నట్టు ఐడియల్ డ్రీమ్స్ సంస్థ నిర్వాహకులు వినయ్, అనిల్, జీవన్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ 6న సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకూ ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు. మస్త్ జబర్దస్త్ టీమ్‌తోపాటు సినీ గాయ కులు ఇందులో పాల్గొంటారన్నారు. మస్త్ జబర్దస్త్ టీమ్ నుంచి రాఘవ, మురళి, చిత్రం శ్రీను, వెంకీ వారియర్స్, దుర్గారావు పాల్గొంటారన్నారు. స్కిట్లు, డ్యాన్సు కార్యక్ర మాలు ఉంటాయని, ఇవి కాకుండా స్థానికంగా కళాభిరుచి ఉన్న వారిని ప్రోత్సహించేందుకు కళాశాలల నుంచి 8 టీమ్‌లకు అవకాశం ఇస్తున్నట్టు చెప్పారు. కళాశాలలకు వెళ్లి ఈ కార్యక్రమం గురించి తెలియజేశామని, పాల్గొనేం దుకు కొందరు ఆసక్తి చూపడంతో వారి ప్రదర్శనకు కొంత సమయం కేటాయించామని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.200గా ఉంటుందని, ఫుడ్ కోర్టులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా సీటింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. కుటుంబంతో వచ్చి పాల్గొనేందుకు వీలుగా కార్యక్రమాల రూపకల్పన ఉంటుం దని స్పష్టం చేశారు.

'బలహీనవర్గాలకు ప్రైవేట్ స్కూళ్లలో 25శాతం సీట్లు కేటాయించాలి'

రాజమహేంద్రవరం అర్బన్: సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులకు విద్యకోసం ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో 25శాతం సీట్లు కేటాయించాలని డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు బద్దె జార్జి ఆంతోనీ కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నిబంధనల ప్రకారం ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం, ఓబీసీలకు 5శాతం, ఆర్ఫన్డ్ చిల్డ్రన్‌కు 5శాతం సీట్లు ఇవ్వాలన్నారు. కానీ ఇది జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ప్రకాశం జిల్లాలో ఈ నిబంధన అమలుకాకపో వడంతో అక్కడి ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు జడ్జి, డిస్ట్రిక్టు లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ సంబంధిత డీఈఓకు నోటీసు జారీ చేశారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికా రులు స్పందించి తక్షణమే ఆయా వర్గాలకు సీట్లు కేటా యించడంతోపాటు వారి వివరాలు నోటీసు బోర్డుల్లో ఉంచాలని కోరుతున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో మజ్జి రాంబాబుకు గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: టీడీపీ వాణిజ్య విభాగం నాయకులు, జడ్ఆర్ యుసీసీ సభ్యులు మజ్జి రాంబాబు శుక్ర వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు. టీడీపీ నిర్వహిస్తున్న కార్యక్ర మంలో పాల్గొనేందుకు బైక్‌పై మజ్జి రాంబాబు వస్తుండగా స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఆటో ఢీకొట్టడంతో ఆయన మోకాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఆయనను వెంటనే స్థానికులు శేషయ్యమె ట్టలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీంతో విషయం తెలుసుకున్న గుడా చైర్మన్ గన్నికృష్ణ అక్కడికి చేరుకుని రాంబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆర్యాపురం కోఆ పరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, టీడీపీ నాయకులు ఆదిరెడ్డి వాసు, గరగ మురళి, కాశీ నవీన్‌కుమార్ మజ్జి రాంబాబును పరామర్శించారు.


మజ్జి రాంబాబును పరామర్శిస్తున్న గన్నికృష్ణ

'అనాథలకు సేవ చేయడం గొప్ప విషయం'


అన్నదానాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ సత్యానందం

రాజమహేంద్రవరం సిటీ: అనాథలకు సేవ చేయడం గొప్ప విషయమని డీఎస్పీ సత్యానందరావు, వెంకటేశ్వరరావు అన్నారు. పోలీస్ కానిస్టేబుల్ సత్య నారాయణ తన కుమారుడు సురేంద్ర కుమార్ జ్ఞాపకార్థం స్థానిక జియోన్ అంధుల పాఠ శాలలో అంధ విద్యార్థులకు, అనాథలకు శుక్రవారం అన్న దానం చేశారు. దీనికి డీఎస్పీలు ముఖ్యఅతిథులుగా పాల్గొని స్వయంగా చిన్నారులకు వడ్డిం చారు. కానిస్టేబుల్ సత్యనారా యణ సేవలను ప్రత్యేకంగా అభి నందించారు. అనాథలకు దుస్తు లను అందజేశారు. కార్యక్ర మంలో కానిస్టేబుల్ సత్యనారా యణ కుటుంబసభ్యులు నరేంద్ర, రాజేంద్ర, ఆర్ఎస్సై లక్ష్మీనారాయణ, స్నేహితులు శ్రీను, సుధీర్, సోము, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

రేపు దేవాంగ యూత్ ఫౌండేషన్ ఆవిర్భావ మహోత్సవం

రాజమహేంద్రవరం సిటీ: దేవాంగ యూత్ ఫౌండేషన్ ఆవిర్భావ మహోత్సవం ఈనెల 6న నగరంలో ఘనంగా నిర్వహిస్తు న్నామని, ఆ సంస్థ చీఫ్ కో ఆర్డినేటర్ పుచ్చల రామకృష్ణ తెలిపారు. ఆనంద్ రీజెన్సీ సెనేట్‌లో శుక్రవారం జరిగిన కార్య వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 6న జాంపేట ఉమా రామలింగేశ్వర కళ్యా ణమండపంలో ఈ వేడుకలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సందర్భంగా ప్రతిభగల దేవాంగ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామని 50 డివిజన్లల్లో ఉన్న ప్రతిభ కలిగిన దేవాంగ విద్యార్థులను ప్రతిభా పురస్కారా లతో అభినందిస్తామని తెలిపారు. దేవాంగ సంక్షేమ సంఘం కార్యదర్శి కాలెపు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగే ఈ వేడుకలో జాంపేట కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బొమ్మన రాజ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే చందన రమేష్, దేవాంగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కిన చిన వెంకట్రాయుడు, తూతిక అప్పాజీ, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివ శంకరయ్య పాల్గొం టారని వారు తెలిపారు. ఈ సమావేశంలో రొబ్బి విజ యశేఖర్, బళ్లా శ్రీనివాసరావు, ఉప్పు వెంకట్రాజు, మల్లిఖార్జునరావు, కొమ్మన శ్రీనివాస్ పాల్గొన్నారు.


కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న పుచ్చల రామకృష్ణ

పేద క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరానికి చెం దిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు అర్జి బాలకృష్ణకు టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు ఆర్థికసహాయం అందిం చారు. గత నెలలో విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో ప్రథ మస్థానం సాధించిన బాలకృష్ణ ఈనెల 14 నుంచి 19 వర కు కేరళలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉం ది. అక్కడికి వెళ్లేందుకు తన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడ ని తెలుసుకున్న ఆదిరెడ్డి వాసు భవానీ చారిటబుల్ ట్రస్టు తరఫున రూ.8 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

జీవకారుణ్యసంఘంలో వృద్ధులకు అన్నదానం


పండ్లు పంపిణీ చేస్తున్న బొడా వెంకట్

రాజమహేంద్రవరం సిటీ: జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడావెంకట్ జీవకారుణ్య సంఘం వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో బండారు సుధాకర్, గట్టినవతారకేష్, వీర బాబు, ప్రతాప్, మణి, సూర్యా, యశ్వంత్, తేజా, శివాజీ, ప్రవీణ్, నిమ్మకాయల శివ, కాట్రపర్తి సత్యనారాయణమూ ర్తి,జుబేర్, బార్గవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు గుండెజబ్బులకు ఉచిత వైద్యశిబిరం

రాజమహేంద్రవరం సిటీ: లయన్స్‌క్లబ్ రాజమ హేంద్రవరం సంస్కృతి, హెల్ప్ హస్పటల్ విజయవాడ సౌ జన్యంతో ఆదివారం ఉదయం 9గంటలకు కోరుకొండ రో డ్‌లోని గణేష్‌నగర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో గుండె జబ్బుల ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహిస్తున్నామని 37వ డివిజన్ కార్పొరేటర్ పెనుగొండ విజయభారతి తెలిపారు. గుండె పరీక్షలు, ఈసీజీ, ఎకో, కిడ్నీ స్కానింగ్, గాల్‌బ్లేడర్ స్కేనింగ్‌లు నిర్వహిస్తామని అవసరమైన వారికి యాంజి యోగ్రామ్ కూడా నిర్వహించి స్టంట్, గుండె ఆపరేషన్‌లు విజయవాడ హస్పటల్‌లో ఉచితంగా చేస్తారని తెలిపారు.

జ్యోతుల నవీన్‌ను కలిసిన చల్లా

రాజమహేంద్రవరం సిటీ: జిల్లా పరిషత్ చైర్మన్‌గా నియమితులైన జ్యోతులనవీన్‌ను శుక్రవారం రాజమహేం ద్రవరం ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, డైరెక్టర్లు సూరంపూడి శ్రీహరి, పోలాకి పరమేష్, యెనుముల రంగబాబు ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.


నవీన్‌కు అభినందనలు తెలుపుతున్న చల్లా శంకర్రావు

రజాక్‌ను విచారిస్తున్న ప్రకాష్‌నగర్ పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ: ఒక ప్రైవేట్ చిట్‌ఫండ్, ఇన్సూరెన్సు కంపెనీ ఏజెంట్‌నంటూ రాజమహేంద్రవరంలో ఉద్యోగులు, వ్యాపారుల నుంచి లక్షలాది రూపాయలు వసూళ్లు చేసి మోసం చేసిన తుమ్మలావుకు చెందిన రజాక్‌ని ప్రకాష్‌నగర్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. గతంలో రజాక్‌పై బాధితులు నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అప్పట్లో ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నాటకీయ పరిణామాల మధ్య రజాక్ అర్బన్ ఎస్పీ కార్యాలయం వద్ద పురుగులమందు తాగి తనను ఒక వ్యక్తి మోసం చేశాడని చెప్పాడు. అతడిని ఆస్పత్రికి తరలించారు. కోలుకున్నాకా నేరుగా కోర్టులో లొంగిపోయాడు. కోర్టు అనుమతి తీసుకున్న పోలీసులు నిందితుడు రజాక్‌ను శుక్రవారం కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టారు.

● మినీ ఇంటర్వ్యూ



అన్ని సమస్యలకు హోమియో చికిత్స

డాక్టర్ కె.నాగసౌమ్య, హోమియో డిస్పెన్సరీ

ప్రశ్న: డిస్పెన్సరీ ఎప్పుడు ప్రారంభించారు?
ఎప్పటినుంచో హోమియో డిస్పెన్సరీ ఉండేది.మధ్యలో కొంతకాలం ఆగినా ఈ ఏడాది ఫిబ్రవరి 1నుంచి పునఃప్రారంభించారు.

ప్రశ్న: డిస్పెన్సరీ పనివేళలు తెలపండి?
ఉదయం 9నుంచి 12.30గంటల వరకూ సాయంత్రం 4నుంచి 7 వరకూ పనిచేస్తుంది. ఆదివారం సెలవు ఉంటుంది.

ప్రశ్న: హోమియో ద్వారా అందించే వైద్య సేవలు తెలపండి?
కీళ్లనొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన ఇతర సమస్యలే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా చికిత్స అందించడమే కాకుండా మందులు పంపిణీ చేస్తున్నాం.

● గోదావరి సిటీ

మహిళపై దాడి

రాజమహేంద్రవరంసిటీ: ఆదర్శనగర్‌కు చెందిన మహిళపై ఓ యువకుడు దాడి చేసి గాయపర్చాడు. బాధితురాలి కథనం ప్రకారం..స్థానికంగా ఉంటున్న మహిళ లక్ష్మి కుమార్తె వెంటపడి రోషన్ అనే యువకుడు వేధిస్తున్నాడు. గురువారం రాత్రి కొంతమందితో కలిసి అతడు లక్ష్మీ నివాసం ఉంటున్న ఇంటి సమీపంలో వీధిలో తిరుగుతున్నాడు. స్థానిక యువకుడు వారిని ఇక్కడ పనేంటి అని ప్రశ్నించడంతో వారితో గొడవకు దిగారు. ఆ గొడవ దగ్గరకు లక్ష్మి వెళ్లి వారించే ప్రయత్నం చేయగా రోషన్ మరికొంతమంది ఆమెపై దాడి చేశారు. గాయపడిన ఆమెను స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	ఇదేం దెయ్యం
గీతా అప్సర	నక్షత్రం
కుమారి	ఫిదా
నాగదేవి	వశం
శ్రీ శివజ్యోతి	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	జబ్ హరి మెట్ సేజల్
అనూశ్రీ(సాయికృష్ణ)	దర్శకుడు
సూర్యప్యాలెస్	దర్శకుడు
సూర్యమినీ	జబ్ హరి మెట్ సేజల్
శ్యామల	నక్షత్రం
రాజా	నక్షత్రం

నీడనిచ్చే చెట్టునే కూల్చేస్తే..

ఓవైపు మొక్కలు నాటే కార్యక్రమం
మరోవైపు ఇలా నరికేయడం..
రాజమహేంద్రవరంలో వింత పోకడ



నందం గనిరాజు సెంటర్‌లో నరికేసిన 50ఏళ్ల క్రితం నాటి భారీ వృక్షం

రాజమహేంద్రవరం సిటీ: మొక్కల పెంపకం కోసం వివిధ పథకాలను రూపొందించి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. పచ్చదనం కోసం లక్షలాది మొక్కలను నాటిస్తోంది. వందల ఏళ్లు జీవించగలిగే వృక్షాల పరిరక్షణలో మాత్రం వైఫల్యం చెందుతోంది. ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా ఒక మొక్కను నాటి వృక్షంగా పెంచాలని గొంతు చించుకుంటుంటే రాజమహేంద్రవరంలో మాత్రం ఒకవింత పోకడ నడుస్తోంది. ఒకపక్క మొక్కలు నాటుతుంటే... మరో పక్కన వందల ఏళ్ల వయస్సు కలిగిన మొక్కలను నరికేస్తున్నారు. దీన్ని అడ్డుకొనే నాధుడే లేడు. ప్రధాన కూడళ్లు, రోడ్డు డివైడర్లలోను, రోడ్లకు ఇరువైపులా గ్రీనరీని అభివృద్ధి చేసేందుకు లక్షలాది రూపాయలను ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. ఆదిశగా చర్యలు చేపడుతూ రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాల్లో ఇప్పటికి 3కోట్ల మొక్కలను నాటారు. ఇంకా నాటుతున్నారు. నాటే క్రమంలో విద్యుత్ స్తంభాలు, టెలిఫోన్ వైర్లు, రోడ్డు డివైడర్లు, అండర్ గ్రౌండ్ కేబుల్ లైన్లు వంటివి పరిగణనలోకి తీసుకుని మొక్కలను నాటితే అవి వృక్షాలుగా మారాక వాటికి ఎటువంటి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉండదు. కాని ఒక ప్లాన్ లేకుండా ఎక్కడ పడితే అక్కడ మొక్కలు నాటేయడంవల్ల అవిపెరిగినా విద్యుత్‌శాఖ, టెలిఫోన్‌శాఖల పుణ్యమాని అవి మోడుగా మారుతున్నాయి.

రాజమహేంద్రవరంలో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధికి ఒక పక్కన వేగవంతంగా చర్యలు చేపడుతున్నారు. నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు కడియం నర్సరీ నుంచి పెద్ద ఎత్తున మొక్కలను తీసుకువచ్చి ఇక్కడ వేసి వాటిని పెంచేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇది ఒక పక్క వేగంగా జరుగుతుండగా రోడ్లను ఆనుకుని ఉన్న భారీ వృక్షాలను వాటి సమీపంలో ఉన్న ప్రైవేట్ స్థలాల యాజమాన్యాలు వాళ్ల సౌలభ్యం దృష్ట్యా నరికివేస్తున్నారు. దానవాయిపేటలో ఏడో డివిజన్ పరిధిలో రోడ్డు పక్కనే ఉన్న ఒక భారీ వృక్షాన్ని ఒక ప్రైవేట్ స్థలం యజమాని రాత్రికి రాత్రి నరికివేయించారు. నందంగనిరాజు సెంటర్‌లో 50ఏళ్ల వయస్సు దాటిన భారీ వృక్షాన్ని అక్కడున్న వారు నేలకూల్చారు.

● పట్టించుకోని అధికారులు, పర్యావరణానికి ముప్పు

రోడ్లకు ఇరువైపులా, ప్రైవేట్ స్థలాలకు సమీపంలో భారీగా పెరిగిన వృక్షాలను యథేచ్ఛగా నరుకుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. ఖాళీ స్థలాల్లోను, ఇళ్ల ప్రాంగణంలో టేకు వంటి వృక్షాలను నరికేటప్పుడు అనుమతి తప్పనిసరి అని చెప్పే అటవీశాఖ ఏ వృక్షం నరికినా అనుమతి తీసుకోవాలి అనే నిబంధన పెడితే కొంతవరకు వృక్షాల నరికివేతకు అడ్డుకట్ట వేసినట్టే. అధికారులు స్పందించి నగరంలో భారీవృక్షాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వృక్ష ప్రేమికులు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: మోరంపూడి సెంటర్ సమీపంలో శ్రీనగర్‌వద్ద ఒక వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్ దాటి పక్క రహదారిలో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. కడియం మండలం దామిరెడ్డిపల్లికి చెందిన చింతపర్తి నాగేశ్వరరావు అతడి భార్య సుజాత శుక్రవారం బైక్‌పై రాజమహేంద్రవరం ఏవీఅప్పారావు రోడ్డు సమీపంలోని స్కూల్ వసతిగృహంలో ఉంటున్న వారి కుమారుడిని చూసేందుకు బయలుదేరారు. వీరి బైక్ మోరంపూడి సమీపంలోని శ్రీనగర్ వద్దకు వచ్చేసరికి పక్క రోడ్డులో వెళ్తున్న ఒక వాహనం అదుపుతప్పి డివైడర్ ఎక్కి కారును ఢీకొట్టి వీరి మీదకు వచ్చింది. భార్యాభర్తలిద్దరూ తీవ్రంగా గాయపడగా స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మానసిక సమస్యల పరిష్కారంలో సైకాలజిస్టులకు శిక్షణ

ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ సంఘ జాతీయ అధ్యక్షుడు హిప్నో కమలాకర్

దేవీచౌక్: మానసిక సమస్యల పరిష్కారంపై సైకాలజిస్టులకు వృత్తి నైపుణ్యాలలో జాతీయస్థాయి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నో కమలాకర్ తెలిపారు. శుక్రవారం మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల సైకాలజిస్టులు కూడా పాల్గొంటారన్నారు. హైదరాబాద్ ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్య పరిశోధనాలయానికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ చెన్నంశెట్టి వెంకట సుబ్బయ్యతోపాటు తాను కూడా శిక్షణ ఇస్తానన్నారు. సైకాలజీ, సెక్సాలజీ, సైకో థెరపీ, సైక్రియాట్రిక్ సోషల్ వర్క్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్, డిప్లొమా పూర్తి చేసినవారు, చేస్తున్నవారు కూడా హాజరు కావచ్చన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు కౌన్సెలింగ్ కార్యక్రమాలను నిర్వహించే సంఘ సేవకులకు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనే అవకాశం ఇస్తామన్నారు. సంఘ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర వింజరపు జనార్ధనం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్వీ రమణ, రాష్ట్ర కోశాధికారి తెలికిచర్ల సుధాకర్, జాతీయ కోశాధికారి నల్లిసన్ షైన్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారన్నారు. శిక్షణలో పాల్గొనాలనుకునే వారు హోటల్ ఐలాపురం, గాంధీనగర్ విజయవాడ, చిరునామాలో ఉదయం 9గంటలకు హాజరు కావాలన్నారు. వివరాలకోసం 9390044031, 9390044032 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.



త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

జగన్‌ను సమాజం నుంచి వెలివేయాలి: గుడా చైర్మన్ గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఒక ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలని బహిరంగసభలో వ్యాఖ్యానించిన ప్రతిపక్షనేత జగన్‌ను ఈ సమాజం నుంచి వెలివేయాలని గుడా చైర్మన్ గన్నికృష్ణ అన్నారు. జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ నగరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గన్నికృష్ణ మాట్లాడుతూ నంద్యాల బహిరంగసభలో జగన్ మాట్లాడిన తీరు అతడి స్వభావాన్ని బహిర్గత పరచిందన్నారు. అలిపిరి తరహా హత్యాయత్నానికి కుట్ర జరుగుతుందనే అనుమానాలు జగన్ వ్యాఖ్యల వల్ల తమకు కలుగుతున్నాయన్నారు. ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ బెజవాడ రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ రెడ్డి మణి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు రొబ్బి విజయశేఖర్, లీగల్‌సెల్ నాయకులు రాచపల్లి ప్రసాద్, టీడీపీ నాయకులు అరిగెల బాబూ నాగేంద్రప్రసాద్, జాలా మదన్, కరుటూరి అభిషేక్, శెట్టి జగదీష్, గొర్రెల రమణ, మళ్ళా వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక క్వారీ ప్రాంతానికి చెందిన పెయింటర్ ఎస్.కృష్ణ అప్పులబాధ తాళలేక పురుగులు మందుతాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. పెయింటర్‌గా పనిచేస్తున్న కృష్ణ కూలి డబ్బులు సరిపోక అప్పులు చేశాడు. అప్పు ఇచ్చిన వ్యక్తి బాకీ తీర్చమని ఒత్తిడి చేసి నలుగురిలో బూతులు తిట్టడంతో మనస్తాపం చెందిన కృష్ణ శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసలు కేసు నమోదు చేశారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

4-7-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	18-00
టమాట	38-00
వంకాయలు (నలుపు, గులాబి)	26-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	28-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	32-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	16-00
క్యారెట్	24-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	20-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	70-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	26-00
పెండలం	----
కంద	24-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	28-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	30-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	48-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఎమ్మెల్యే పెందుర్తిని కలిసిన ఆటోయూనియన్ నాయకులు

కోరుకొండ: స్థానిక శ్రీలక్ష్మీనరసింహ గూడ్స్ ఆటోయూనియన్ నాయకులు శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ కోరుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా యూనియన్‌కు నూతనంగా ఎన్నికయిన వారు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఇటీవల గూడ్స్ ఆటోయూనియన్‌కి జరిగిన ఎన్నికల్లో చిట్టిబాబు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం చిట్టిబాబు నాయకత్వంలో నూతన కమిటీ ఎమ్మెను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

శుభకరం.. శ్రావణ శుక్రవారం..

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

భక్తులతో ఆలయాలు కిటకిట

రాజానగరం: పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలో పలు ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో ఆలయాల్లో కొలువైఉన్న అమ్మవార్లకు మహిళలు కుంకుమపూజలు చేసి, అనంతరం దర్శనం చేసుకున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని సూర్యారావుపేట దుర్గమ్మ ఆలయంవద్ద అమ్మ వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. శుక్రవారం వేకువజామునే స్నానమాచరించిన మహిళలు తమ తమ ఇళ్లలోని కలశం ఏర్పాటుచేసి, వివిధ రకాలతో కూడిన పిండి వంటలు తయారుచేసి వరలక్ష్మి అమ్మవారికి సమర్పించుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను చేపట్టి వరలక్ష్మీ వ్రతమాచరించారు. అలాగే మండలంలో చక్రద్వారబంధం గ్రామంలోని ఊరచెరువు గట్టున ఉన్న దేవిచౌక్‌తో పాటు శెట్టిబలిజపేటలో ఉన్న దేవిచౌక్ భక్తుల తో కళకళలాడింది. మండల కేంద్రమైన రాజానగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పురోహితులు కూసుమంచి శ్రీనివాసరావు చేతుల మీదుగా లలితా సహస్రనామ స్తోత్రం పఠనంతో కుంకుమ పూజలు గావించారు. అదేవిధంగా మండలంలో తూర్పుగోనగూడెం గ్రామంలోని శివాలయంలో కొలువుతీరిన అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు. మహిళలు చేతికి తోరణాలు ధరించి అమ్మవారి వ్రతాన్ని ఆచరించి వివిధ రకాల పిండివంటలు సమర్పించారు. ముత్తైదువులకు తాంబూలాలు అందచేశారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ఆలయ కమిటీ సభ్యులు అనువైన సౌకర్యాలు కల్పించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన పలువురు భక్తులు పులిహోర ప్రసాదాన్ని వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

దివాన్‌చెరువు: వరలక్ష్మీ వ్రతాన్ని గ్రామగ్రామాన మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. తొలుత గణపతి పూజ, అనంతరం వరలక్ష్మీ దేవిని అష్టోత్తర శతనామావళితో అర్చించి, చేమంతి పూలతో తయారు చేసిన తోరాలను ధరించారు. అదేవిధంగా నూతన వస్త్రాలను బంగారు ఆభరణాలను అమ్మవారి పటాల వద్ద ఉంచి అనంతరం వాటిని ధరించారు. వరలక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరమైన పిండివంటలు, పులిహోర, పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. చారుమతికి కలలో సాక్షాత్కరించి



మండలంలో చక్రద్వారబంధంలోని దేవిచౌక్‌లో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

సర్వ సంపదలను, అష్టైశ్వర్యాలను ఒసగిన వరలక్ష్మీదేవీ వ్రతకథను చదివి అక్షింతలు తలపై వేసుకున్నారు. అనంతరం ముత్తైదువులకు తాంబూలాలు ఇచ్చి ఆశ్వీర్వదాలు అందుకున్నారు. సమీపంలోని ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

లక్ష్మీదేవికి పంచామృతాభిషేకాలు

దివాన్‌చెరువు: దివాన్‌చెరువు గ్రామంలోని ఆగమాశ్రమంలో కొలువై ఉన్న లక్ష్మీదేవికి పంచామృతాభిషేకాలు, విశేష కుంకుమార్చనలు జరిగాయి. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వదినం సందర్భంగా లక్ష్మీదేవికి వివిధ ద్రవ్యాలతోను, పంచామృతాలతోను అభిషేకాలు చేశారు. కాశీవిశాలాక్షి, అమ్మవారికి, గాయత్రీదేవి అమ్మవార్లకు,లక్ష్మీదేవికి, అష్టోత్తర శతనామావళితో కుంకుమ పూజలు చేశారు. ఆలయ అర్చకులు రొంపిచర్ల సత్య శ్రీనివాసాచార్యులు సుబ్రహ్మణ్యశాస్త్రిల బ్రహ్మత్వంలో ఈ విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

సీతానగరం: శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సం



సీతానగరం: అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ



పిండివంటలు, బంగారు అభరణాలతో దర్శనమిస్తున్న అమ్మవారు

దర్భంగా మండలంలోని పలుఅమ్మవారి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. సీతానగరంలోని మహాలక్ష్మి ఆలయం, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, సింగవరం కాలనీలోని కనక దుర్గ ఆలయం, రఘుదేవపురంలోని కోట దుర్గమ్మ ఆలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. ఉదయం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించారు.



వరలక్ష్మీ దేవికి పూజలు చేస్తున్న దృశ్యం

వరలక్ష్మీ దేవికి ప్రత్యేకపూజలు

కోరుకొండ: శ్రావణమానం శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా మండలంలోని 20గ్రామాలల్లోనూ మహిళలు పెద్దఎత్తున శ్రావణశుక్రవారం వ్రతాన్ని ఆచరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రతి ఇంటివద్ద వరలక్ష్మీ వ్రత సందడి కనిపించింది. అదేవిధంగా అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక ఆర్యవైశ్య కోదండరామాలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు ఇరగవరపు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలలో పెద్దఎత్తున మహిళలు శ్రావణ శుక్రవారం పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చనా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. నూతనంగా వివాహం అయిన మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి ముత్తయిదువులకు వాయన దానం ఇచ్చారు. అదేవిధంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వద్ద వెంకటేశ్వరస్వామి వారి ఆలయం వద్ద కుంకుమార్చన నిర్వహించారు.

ప్రతిపక్షనేత జగన్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పెందుర్తి ఆగ్రహం



కోరుకొండలో విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

కోరుకొండ: రాష్ట్రశాసనసభా ప్రతిపక్షనాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం కోరుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన అత్యవసర విలేఖరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై చంపినా పరవాలేదని ప్రతిపక్షనేత మాట్లాడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మతిభ్రమించి సహనం కోల్పోయి శాడిస్టుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి పంథా మార్చుకుని హుందాతనాన్ని పెంచుకోవాలని లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెపుతారని విమర్శించారు. చంద్రబాబుకు జగన్‌మోహన్‌రెడ్డికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. జగన్ ఇప్పటికైనా ఫ్యాక్షనిస్టుగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సీఎం పదవి కోసం ఎమ్మెల్యేలచే సంతకాలు పెట్టించుకున్న జగన్‌మోహన్‌రెడ్డికి ముంఖ్యమంత్రి చంద్రబాబుకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు పెడతామని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో గండి విజయకుమార్, మాదబోయిన అప్పారావు, మల్లా అప్పలనరసారావు, గొల్లవిల్లి ఆంజనేయులు, తెలగంశెట్టి శ్రీనివాసు, సుంకర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలలో బుద్ధిచెబుతాం

● ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు బంగారయ్య

సీతానగరం: వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న ఉద్యమాన్ని సామాజిక కోణంలో చూడాలని మండల ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు చిడిపి బంగారయ్య విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రిలేనిరాహార దీక్షలు శుక్రవారికి 14వ రోజుకు చేరాయి. సీతానగరం మండలం చినకొండేపూడిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ దండోరా రిలేనిరాహార దీక్షలు చేస్తోంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న దీక్షలకు రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికలలో వారికి సరైన సమాధానం చెబుతామని హెచ్చరించారు. శుక్రవారం దీక్షలో పాల్గొన్న వారు జొన్నకూటి స్వామి, స్టాలిన్, కొల్లి చిరంజీవి, చిడిపి పోసుబాబు, సనమండ్ర లాజరుబాబు, చిడిపి వెంకట్రావు, చిడిపి కృపయ్య, గెడ్డం చిన పోశియ్య, సిర్రా అబ్బులు తదితరులు పాల్గొన్నారు.



చినకొండేపూడిలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

6న పుష్కరకు నీరు విడుదల

సీతానగరం: ఈనెల 6న పుష్కర పంపుల ద్వారా నీరు విడుదల చేయనున్నట్లు ఎస్ఈ సుగుణాకరరావు తెలిపారు. ఖరీఫ్‌లో మెట్ట ప్రాంతానికి సాగు నీరందించడానికి పుష్కర అన్ని పంపులు సిద్ధంగా ఉన్నాయని ఏవిధమైన ఇబ్బంది లేకుండా సాగునీరు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.

తొర్రిగడ్డకు నీరు కట్

సీతానగరం: మండలంలోని సుమారు 15వేల ఎకరాలకు సాగునీరు అందించవలసిన తొర్రిగడ్డ పంపింగ్ స్కీం నుంచి నీటి విడుదల నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రాజెక్టు పైప్‌లైన్ పనులలో భాగంగా తొర్రిగడ్డ కాలువలపై రెండు చోట్ల క్రాసింగ్ పనులు చేయవలసి ఉండడంతో పనులకు ఆటంకం కలుగుతున్నందున అధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదల నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పటికే పురుషోత్తపట్నం, రామచంద్రపురం గ్రామాలలో పైప్‌లైన్ పనులవల్ల సుమారు500ఎకరాల వరకు పంటభూములు ఊడ్పులకు నోచుకోలేదు. ప్రస్తుతం తొర్రిగడ్డ నీరు నిలిచిపోవడంతో రైతులకు మరిన్నికష్టాలు ఎదురుకానున్నాయి.

అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో ఉజ్వల భవిష్యత్తు

● బీవీసీ కళాశాల చైర్మన్ రాజేష్

దివాన్‌చెరువు: ప్రత్యేక శిక్షణలను సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయస్థాయిలో నైపుణ్యాలను కనబరచాలని బీవీసీ కళాశాల చైర్మన్ బోణం వెంకటరాజేష్ భావి ఇంజినీర్లకు విజ్ఞప్తి చేశారు. పాలచర్లలోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల రెడ్‌హేట్ అనే బహుళజాతి సంస్థతో శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈసందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అంజన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ వెంకటరాజేష్ పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రత్యేక శిక్షణ అకాడమీని ఏర్పాటుచేయడానికి రెడ్‌హేట్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొంది పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచించారు. బీవీసీ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రయోగశాలలు అకాడమీ ఏర్పాటుకు సరిపోతాయని సంస్థ ప్రతినిధి అనీష్ అన్నారు. ఈ ప్రతేక శిక్షణలో జాతీయ అంతర్జాతీయ నిపుణులు ఎప్పటికప్పుడు వారి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఈ



అవగాహన ఒప్పంద పత్రాలను అందుకుంటున్న ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్

అకాడమీలో స్థానిక విద్యార్థులతోపాటు ఔత్సాహిక విద్యార్థుల మాత్రం ప్రవేశం ఉంటుందని చెప్పారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి ఆర్.విష్ణుమూర్తి, టీపీవోపీ శ్రీనివాస్ అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

'దళిత జెడ్పీటీసీ రోజాను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ధవళేశ్వరం: కడియం మండలానికి చెందిన దళిత జెడ్పీటీసీ సభ్యురాలు పాలపర్తి రోజాను ప్రభుత్వ కార్యాల యంలోకి రానీకుండా అడ్డుకుని అవమానపర్చిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక దళిత నాయకులు డిమాండ్ చేశారు. క్వారీ కెనాల్‌రోడ్డులో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపారు. ఈ ఘటన పై సక్రమంగా విచారించి వివక్ష చూపిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు గునిపే కిరణ్‌కుమార్, బీరాబాబూరావు, మంగళగిరి శ్రీనివాసరావు, గాలి రాధాకృష్ణ, గుర్రపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్‌లో 7నుంచి రూబెల్లా వ్యాక్సినేషన్

రాజమహేంద్రవరం రూరల్: మండల పరిధిలో ఈనెల 7వ తేదీ నుంచి చిన్నారు లకు రుబెల్లా వ్యాక్సిన్ వేయనున్నట్టు స్థానిక ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. 7వ తేదీన ధవళేశ్వరంలోని బాలికల ఉన్నత పాఠశా లలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. 9నెలల పైబడి 15ఏళ్ల చిన్నారులకు వ్యాక్సినేషన్ వేస్తారన్నారు. మండల పరిధిలో 39,604 మందికి వ్యాక్సినేషన్ వేయనున్నట్టు తెలి పారు. వ్యాక్సినేషన్‌పై 6వ తేదీన మండల వ్యాప్తంగా విద్యార్థులతో ర్యాలీలు కూడా నిర్వ హించనున్నట్టు తెలిపారు. ఖాళీ కడుపుతో కాకుండా, ఏదయినా తిన్న తరువాత మాత్ర మే టీకాలు వేయించుకోవాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలోను, ప్రాథమిక, ప్రాథమికో న్నత పాఠశాలల్లోను ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, గుర్తింపు పొందని పాఠశాలల్లోను కూడా టీకాలు వేస్తారని ఎంఈవో నరసింహ రెడ్డి తెలిపారు.

కిటకిటలాడిన ఆలయాలు

ధవళేశ్వరం: శ్రావణశుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని గ్రామంలోని వివి ధ ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించు కుని భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక లక్ష్మి జనార్దనస్వామి ఆలయం, బాలాత్రిపురసుం దరీ సమేత అగస్త్యేశ్వర ఆలయం, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాల్లో భక్తులు పోటె త్తారు. ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాత్రిపురసుం దరి అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కన్యకాపరమేశ్వర అమ్మవారి ఆలయంలో సాయంత్రం మహి ళా సమాజం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించి అమ్మవారికి ఊయల సేవ చేశా రు. అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

కడియం: శ్రావణగౌరీ వరలక్ష్మి వ్రతాల ను మహిళలు శుక్రవారం శ్రద్ధతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మవారి ఆలయాలు ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవా రి దర్శనానికి భక్తులకు ఆయా గ్రామాల్లో ఆలయకమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

విజయదుర్గాపీఠంలో సామూహిక కుంకుమ పూజలు

రాయవరం: మండలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు. వెదురుపాక విజయదుర్గాపీఠంలో అమ్మవారి కి వేకువజామునుంచి పంచద్రవ్యాలతో అభి షేకాలు నిర్వహించారు. అనంతరం వెండిక వచ అలంకరణ జరిపి లక్ష్మి అష్టోత్తరాలతో సామూహిక కుంకుమపూజలు చేశారు. పీఠా ధిపతి గాడ్ భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ వరలక్ష్మి వ్రతం ఆచరిస్తే సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, లక్ష్మీకటాక్షం ల భిస్తాయన్నారు. అనంతరం పురోహితులు వ రలక్ష్మి వ్రత కథ విశిష్టతను భక్తులకు వివ రించారు. పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగో పాల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారా ధన నిర్వహించారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	నక్షత్రం
శ్రీవిజయాటాకీస్	ఫిదా
శ్రీవెంకటసూర్య	నక్షత్రం
మురళీకృష్ణ	నక్షత్రం

పీఓఎస్ మెషిన్లతో రైతులకు ప్రయోజకరం

వ్యవసాయశాఖ ఏడీ రాంసాయి



స్వైపింగ్ మిషన్ ప్రారంభిస్తున్న ఏడీ రాంసాయి

కడియం: పీఓఎస్ మెషిన్ల ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ వీవీ రాంసాయి తెలిపారు. మండలంలో ఉన్న 20 ఎరువుల షాపుల్లో శుక్రవారం ఈ మెషిన్లను ఏర్పాటు చేశారు. స్థానిక పద్మ ఆగ్రో ఏజన్సీస్ షాపులో ఏడీ మెషిన్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ ఎనేబుల్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఫెర్టిలైజర్స్(ఏఈఎఫ్‌డీఎస్) మిషి న్ల ద్వారా రైతులు కొనుగోలు చేస్తున్న ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలుస్తాయన్నారు. పీఓఎస్ మెషిన్ల ద్వారా రైతులకు విక్రయించిన ఎరువుల కంపెనీలకు ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తుందన్నారు. రైతులు ఆధార్‌కార్డు ద్వారా పీఓఎస్ మిషన్‌లో వేలిముద్ర వేస్తేనే వారికి డీలర్లు ఎరువులు విక్రయిస్తారన్నారు. దీని ద్వారా రైతులు వాడు తున్న ఎరువుల మోతాదు వ్యవసాయశాఖ తెలుసుకుని త ద్వారా రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చే అవకాశం ఉందన్నారు. అలానే షాపు యజమానులు విక్రయిస్తున్న ఎరువుల వివరాలు కూడా నమోదవుతాయన్నారు. దీని ద్వారా రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు, నాణ్య మైన ఎరువులు అందే అవకాశం ఉందని ఏడీ రాంసాయి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎ. కల్యాణ సూర్యకుమార్, ఏఈవో రమణ, పద్మ ఆగ్రో ఏజెన్సీస్ అధినేత వి.సూరిబాబు తదితరులున్నారు.

జగన్‌పై సిట్ విచారణ జరపాలి

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి



సీఐ సురేష్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం: నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తి జగన్‌అని అలాంటి వాడిపై సిట్ విచారణ జరపించాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన టీడీపీ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గో రంట్ల స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పరిటాల రవి హత్య తరువాత జరిగిన వరుస హత్యలపై విచారణ జరి పితే నిందితులు బయట పడతారన్నారు. నంద్యాలలో జగన్ చేసిన వ్యాఖ్యలలో అతడి నేర ప్రవృత్తి బయట పడిందని ఆరోపించారు. ప్రజలు నేరప్రవృత్తి కలిగిన వ్యక్తిని అధికారం లోకి రావడానికి ఇష్టపడరని, రాజకీయాల్లోకి వస్తే రాష్ట్రాన్ని ఫ్యాక్షన్ హత్యలతో అల్లకల్లోలం చేస్తారని పేర్కొన్నారు. బెయి ల్‌పై తిరుగుతున్నాడని, అతడికి సమాజంలో తిరిగే అర్హత లేదన్నారు. తక్షణం జగన్ బెయిల్ రద్దు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై ఆరోపణలు చేసిన జగన్ పై కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సీఐ ఎం.సురే ష్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాద్, ప్రత్తిపాటి రామారావుచౌదరి, ఈదర పాపారావు, గొరపాటి అమరనాథ్, పాలపర్తి ప్రకాష్, వారా రాము, గుర్రపు సత్యనారాయణ, ఈదుపుగంటి అబ్బాస్, నేలపూడి కింగ్ తదితరులు పాల్గొన్నారు.

'నవరత్నాలు' ప్రచారం పై విస్తృత కార్యక్రమం

వైసీపీ రూరల్ కో ఆర్డినేటర్ గిరజాల బాబు



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న బాబు

కడియం: తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రక టించిన నవరత్నాలు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు తమ పార్టీ ప్రణాళికలు రూపొందించిందని వైసీపీ రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ గిరజాల బాబు తెలిపారు. శుక్రవారం కడియం గిరజాల కృష్ణప్రసాద్ కల్యాణమండపంలో వైసీపీ రూరల్ నియోజకవర్గ సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో గిరజాల బాబు మాట్లా డుతూ సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోకి తొక్కారని, రైతులకు, మహి ళలకు రుణమాఫీ పేరిట మోసం చేశారని వైసీపీ రూరల్ కో ఆర్డినేటర్ గిర జాల బాబు విమర్శించారు. తమ నాయకుడు జగన్ నవర త్నాలు పేరిట ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్ళి వాటి గురించి ప్రతీ ఒక్కరికీ వివరించే విధంగా వైసీపీ ప్రణాళి కలు రూపొందించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారా నికి కృషిచేసే విధంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. 10మంది బూత్‌కమిటీ సభ్యులు, ఒక కన్వీనర్ చొప్పున నియోజకవ ర్గంలో 242బూత్‌కమిటీలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో నక్కా రాజబాబు, చిక్కాల ఉమామహేశ్వరరావు, డా.అలీ, సాపిరెడ్డి సూరిబాబు, దాసరి శేషగిరి, మద్దాల ప్రసాద్, సంగిత వెంకటేశ్వరరావు, సాపిరెడ్డి కామేష్, సాద నాల బాలునాయుడు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, దొడ్డా శ్రీను, ఆకుల చలపతి, పిల్లి సుబ్రహ్మణ్యం, సాకా సతీష్, దోనిపాటి వందనం, ఈలి గోపాలం, ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి, మోతుకూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సక్రమంగా పనిచేయకుంటే సాగనంపుతాం

● ఎమ్మెల్యే గోరంట్ల

కడియం: అధికారులు సక్రమంగా పనిచేయాలని లేకుంటే సాగనంపుతామని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి హెచ్చరించారు. పలు గ్రామాల నాయకులతో శుక్రవారం ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైన్లు వంటి సమస్యలను ప్రస్తావించారు. అలాగే పారిశుధ్య నిర్వహణ మెరుగు పడాల్సి ఉందని సూచించారు. త్వరలో గ్రామాల్లో చేయాల్సి ఉన్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలి పారు. దుళ్ల గ్రామానికి భూగర్భడ్రైను మంజూరు అయిందని ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి అమ్మిరాజు, బోడపాటి గోపి, వరగోగుల వెంకటేశ్వరరావు, శీలం రవి, వరగోగుల రుద్రయ్య, చెరుకూరి పెద్దబ్బు, నాగిరెడ్డి వీరశి వాజీ, అల్లంపల్లి సురేష్, షేక్ సిద్దయ్య, పడమటి పట్టాభి, ముమ్మిడి దేవీనాగేశ్వరరావు, వేమూరి వెంకటేష్, అనుసూరి గోవిందు, కాయల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

రెండో రోజుకు చేరిన ఎమ్మార్పీస్ దీక్షలు



దీక్షలు చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

కడియం: ఏబీసీడీ వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయ కులు చేస్తున్న దీక్షలు శుక్రవారం రెండోరోజుకు చేరాయి. ఆ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ మందపల్లి రతన్‌రాజు, మండల ఇన్‌ఛార్జి యండం గోవిందరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ కార్య కర్తలు ఈ దీక్షలను చేపట్టారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావే శాల్లో ఏబీసీడీ వర్గీకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో పెనుమాక సుమన్, తాతపూడి సత్తిబాబు, కొమ్ము సత్తి బాబు, అద్దంకి సూర్యచంద్రం, పలివెల యాకోబు, కందుకూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు. రెండో రోజు దీక్షలు చేస్తున్న ఎ మ్మార్పీఎస్ దీక్షా శిబిరాన్ని వైసీపీ రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ గిరజాల బాబు సందర్శించి సంఘీభావం ప్రకటించారు.



విద్యార్థులను అభినందిస్తున్న చిత్రం

4వ రాష్ట్రస్థాయి ఒలింపిక్ గేమ్స్ ఖోఖోలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తాళ్ళ రేవులో నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి ఒలింపిక్ గేమ్స్ ఖోఖో పోటీల్లో రన్నర్స్‌గా నిలిచారని ఆసంస్థ వైస్‌చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎం.కిర ణ్‌కుమార్, జి.వెంకటేష్, ఎన్.శివకుమార్, ఎం.దుర్గారావు, జె.దినేష్, జె.చైతన్య, ఎం.మణి కంఠ గెలుపొందారన్నారు. ఎం.కిరణ్‌కుమార్, జి.వెంకటేష్, ఎం.దు ర్గారావు ఈనెల 25 నుంచి 27వరకు మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని సతీష్‌రెడ్డి చెప్పారు. వారిని ప్రిన్సిపాల్ట ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ టికె రామ కృష్ణారావు, ప్రొఫెసర్ ఆదిరెడ్డి రమేష్ అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మలికిపురం/అంతర్వేది: మండలంలోని మలికిపురం, లక్కవరం, గొల్లపాలెం గ్రామాల్లో శనివారం ఉదయం 8గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని ఏడీఈ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలన్నారు.

వినియోగదారులు సహకరించాలి: సఖినేటిపల్లి మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఏఈ ఎస్.ఆనందరావు తెలిపారు. మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

• మినీ ఇంటర్వ్యూ



గ్రామాభివృద్ధికి కృషి

శ్యాంబాబు, సోంపల్లి సర్పంచ్

● గ్రామాభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

గ్రామాభివృద్ధి విషయంలో అనేక చర్యలు తీసుకుంటున్నాం.

మీ గ్రామజనాభా ఎంతమంది?

4వేల మంది జనాభా ఉన్నారు.

● పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారా?

ముగ్గు, బ్లీచింగ్, ఎబెట్ పిచికారీ చేసి పారిశుధ్య సిబ్బందితో ఆయా కాలనీల్లో చల్లిస్తున్నాం.

● రాజోలు

జగన్ వ్యాఖ్యలు అర్థరహితం

రాజోలు: ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా పర్వాలేదని వైసీపీ అధినేత జగన్ అనడం దారుణమని రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ బోనం నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. రాజోలులో టీడీపీ సీనియర్ నాయకుడు బిక్కిన రామసత్యనారాయణమూర్తి స్వగృహం వద్ద ఏఎంసీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణమూర్తి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటున్న తరుణంలో రాష్ట్రం పరువు జగన్మోహనరెడ్డి దిగజారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. డీసీ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ మాట్లాడుతూ ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే టీడీపీ కార్యకర్తలు, నాయకులు సహించరని హెచ్చరించారు. న్యాయవాది రాయుడు రమాశంకరరావు మాట్లాడుతూ హత్య చేయడం ఎంత నేరమో హత్య చేయమనడం అంతే నేరమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, దంతులూరి రామకృష్ణంరాజు, సర్పంచ్ అనుచూరి పురుషోత్తమ్, వైస్ఎంపీపీ అడబాల జగన్నాధరావు, ఎంపీటీసీలు చెల్లింగి జాంబవతి, తెన్నేటి సుజాత, గ్రామశాఖ టీడీపీ అధ్యక్షుడు బేతినీడి శ్రీనివాస్, కోఆప్షన్‌మెంబర్ షేక్ ఇస్మాయిల్, కొంతం దొరబాబు, మోకా పార్వతి, తుమ్మలపల్లి నారాయణ, కాండ్రేగుల రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్శిటీ బోర్డు డైరెక్టర్ నాగేశ్వరరావు

వెలగని ఎల్ఈడీ బల్బులు

మలికిపురం: మోరి, మోరిపోడు స్మార్ట్‌విలేజ్‌గా ముఖ్యమంత్రి ఆట్టహాసంగా కార్యక్రమాలు ప్రారంభించినప్పటికీ గ్రామంలో ఎల్ఈడీ బల్బులు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మోరిలో 330 ఎల్ఈడీ బల్బులు అమర్చగా వేసిన నెలరోజులకే 130 బల్బుల వరకు వెలగడం లేదని మోరి సర్పంచ్ కె.ఝాన్సీలక్ష్మీబాయి అన్నారు. దీనిపై పలుమార్లు సంబంధిత సిబ్బందికి తెలియపరిచినా పట్టించుకోవడం లేదన్నారు. ఒకవేళ ఫైబర్ గ్రిడ్‌కు చెందిన వారు ఎల్ఈడీ బల్బుల విషయంలో చర్యలు తీసుకోకపోతే గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు సీఎఫ్ఎల్ బల్బులు అమరుస్తామని సర్పంచ్ తెలిపారు.

16లోపు దరఖాస్తులు చేసుకోండి

మలికిపురం ఎంవీఎన్‌జేఎస్అండ్‌ఆర్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో బీకామ్ కంప్యూటర్స్ ఇంగ్లీష మీడియం మంజూరైందని, ఆగస్టు 16 లోపులో దీనిలో చేరేవారు దరఖాస్తులు చేసుకోవచ్చునని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఈ కోర్సు మంజూరుకు సహకరించిన రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. దాతల సహకారంతో శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంవద్ద భక్తులకు అమ్మవారి ప్రతిమ, పూజా సామగ్రి అందించి అర్చకస్వాములు వ్రతాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ పూజల్లో పాల్గొన్నారు. శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయం కిటకిటలాడింది. స్వామివారి నిత్యాన్న దానంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రసాదం స్వీకరించారు.

కంప్యూటర్ ఆపరేటర్ అశ్రద్ధ వల్లే ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యమయ్యాయి

రాజోలు: రిసోర్స్‌సెంటర్‌లో కంప్యూటర్ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్లే జూలై నెల ఉపాధ్యాయుల జీతాల బిల్లులు ఆలస్యమయ్యాయని రాజోలు ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ తెలిపారు. రాజోలులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ ఆపరేటర్ తన బాధ్యతలు విస్మరించి బిల్లులను ప్రిపేర్ చేయడంలో జాప్యం చేయడం వల్ల ఉపాధ్యాయుల జీతాల బిల్లులు, ఆర్థిక బిల్లులు ట్రెజరర్ కార్యాలయానికి పంపడంలో జాప్యం జరిగిందన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ ఆఫీసుకు రాకపోవడం, ఆన్‌లైన్ చేయకపోవడం, తమకు సహకరించకపోవడంతో ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన వివరించారు. ఇకపై ఇటువంటి జాప్యం జరగకుండా ఉపాధ్యాయులకు సకాలంలో బిల్లులు అందేలా చూస్తానని ఆయన వివరణ ఇచ్చారు.



మలికిపురం సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ గంగాభవానీ

సీసీ రహదారికి భూమిపూజ

మలికిపురం: మలికిపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఎంపీపీ జి.గంగాభవానీ అన్నారు. మలికిపురం ముత్యాలనగర్‌లో నిర్మించే సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు సహకారంతో అన్ని రంగాలను అభివృద్ధి చేశామన్నారు. గ్రామంతోపాటు మండలాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కంపూడి శ్రీదేవి, పి.భైరవమూర్తి, ఎ.గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బి.దొడ్డవరం ఎస్సీ సొసైటీ సభ్యులు

మామిడికుదురు: వ్యవసాయం చేసుకుంటున్న తమకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ బి.దొడ్డవరం గ్రామానికి చెందిన పీసీఎఫ్ సొసైటీ సభ్యులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మూడేళ్ల క్రితం ప్రభుత్వం తమ సొసైటీకి ఈ భూములు అందించిందన్నారు. తాము ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటుండగా కొంతమంది ఆటంకం కలిగిస్తున్నారన్నారు. దీనిపై రెవెన్యూ, పోలీసులకు వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఏవిధమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మాకే ప్రకాశరావు, బద్దే రామకృష్ణ, గెడ్డం సత్యనారాయణ, పోతుమూడి గోపాలకృష్ణ, రొక్కాల శ్రీనివాస్, తాడి లక్ష్మణరావు, ఊటాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు

అంతర్వేది: పల్లిపాలెం పంచాయతీ పరిధిలో లబ్ధిదారులందరికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు చేపడతామని తహసీల్దార్ సుధాకరరాజు అన్నారు. పల్లిపాలెం సర్పంచ్ చొప్పల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా ప్రాధాన్యతనిచ్చి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం గృహ నిర్మాణం చేపట్టే ప్రాంతాలను ఆయన పరిశీలించి త్వరలోనే ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులు ఇళ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాలపై తహసీల్దార్‌తో సమీక్షిస్తున్న సర్పంచ్ చిట్టిబాబు

ఆన్‌లైన్ సేవలపై ఆలయ సిబ్బందికి శిక్షణ

అంతర్వేది: భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు స్వామివారి సేవలను ఆన్‌లైన్‌కు అనుసంధానం చేసే పనిలో అధికారులు బిజీగా గడుపుతున్నారు. స్వామివారి ఆర్జిత సేవలు, నిత్యాన్నదాన విరాళాలు వంటివి ఆన్‌లైన్ అనుసంధానంపై శుక్రవారం నిర్వాహకులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల శిక్షణ అనంతరం ఆన్‌లైన్ సేవలను రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావుతో ప్రారంభిస్తామని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు గంటా నాయుడు, వీరా మల్లిబాబు, తిరుమని ఆచార్యులు, బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ సేవలపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఫిదా
శంకర్	గౌతమ్‌నంద
పద్మజ	వాసుకి
సత్యజ్యోతి	రైల్వే ఆంటీ

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం

తొండంగి రూరల్: పాయకరావుపేట 132 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణలో పనులు కారణంగా శనివారం మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసమూర్తి తెలిపారు. ఏవీ నగరం, అన్నవరం, ఒంటిమామిడి సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 2గంటల వరకూ విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. అన్నవరం, గోపాలపట్నం, బెండపూడి, ఏవీ నగరం, శృంగవృక్షం, తొండంగి, కృష్ణాపురం, పైడికొండ, ఆనూరు, కొత్తపేట, యర్రయ్యపేట, దానవాయిపేట, ఒంటిమామిడి, పెరుమాళ్లపురం, కోదాడ, కొమ్మనాపల్లి, యల్లయ్యపేట, అన్నయ్యపేట తదితర గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



7నుంచి 'ఎంఆర్ వ్యాక్సిన్' ప్రారంభం

డాక్టర్ రవికుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి రావికంపాడు

●మండలంలో ఎంఆర్‌వ్యాక్సిన్ కార్యక్రమం ఎప్పటి నుంచి ప్రారంభిస్తున్నారు?

అధికారులసూచన మేరకు ఈనెల 7నుంచి ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం మండలంలో ప్రారంభమవుతుంది.

● మొదటి విడతలో ఎవరికి టీకాలు వేస్తారు?

సూక్ష్మ ప్రణాళికను అనుసరించి మొదటి విడత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ప్రారంభిస్తాం.

●ఎంతమంది చిన్నారులకు వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా ఉంది?

మండలంలో 21,000 మంది చిన్నారులకు టీకాలు వేయనున్నారు. 9నెలల నుంచి 15 ఏళ్ల వరకూ గల పిల్లల్ని సర్వే ద్వారా గుర్తించాం.

●వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయా?

ఇప్పటికే సిబ్బందికి శిక్షణ పూర్తిచేశాం. ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు, హెల్త్ సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్నాం.

జగన్‌తీరుపై టీడీపీ శ్రేణుల ఆగ్రహం

తుని: వైఎస్ జగన్ ప్రతిపక్ష నాయకుని స్వభావం కోల్పోయి. ఫ్యాక్షన్ మనస్తత్వం బయటపడిందని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ సీఎంనే కాల్చేస్తానన్న జగన్ ప్రజలను బతకనిస్తాడా.. అన్ని ప్రశ్నించారు. ప్రశాంతతకు నిలయమైన నంద్యాలలో జగన్‌కు ఓటేస్తే ఆ ప్రాంతాన్ని కల్లోలితం చేస్తాడన్నారు. 2019లో జగన్‌దారి జైలుకేగాని అధికారానికి కాదన్నారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి జగన్ అడుగడుగునా అడ్డుపడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ చెప్పేవి నవరత్నాలు కాదని నకిలీరాళ్లు మాత్రమేనన్నారు. నద్యాల వేదికగా జగన్ మరోసారి తన క్రిమినల్ మనస్తత్వాన్ని వెళ్లగక్కారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసే విధంగా జగన్ తీరుందన్నారు. నంద్యాల ఎన్నికల్లో మెజార్టీ వస్తేనే మగవాళ్లం లేదంటే ఆడవాళ్లతో సమానమన్న శిల్పి చక్రపాణిరెడ్డి స్త్రీజాతిని అవమానపర్చడంపై వారి క్షమాపణ చెప్పాలన్నారు. వైఎస్ ప్రభుత్వం శిల్పామోహన్‌రెడ్డి గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉన్న కాలంలో 14.5లక్షల ఇళ్ళు కట్టకుండానే కట్టినట్టుగా చూపి 4వేల కోట్లు ప్రజాసొమ్ము దోచుకున్నారన్నారు. తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు, మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి చోడిశెట్టి త్రిమూర్తిస్వామిలు ప్రసంగించారు. కార్యక్రమంలో మేగాదుల శ్రీరాములు, మళ్ళ గణేష్, కుక్కడపు బాలాజీ, చండక భాస్కరావు, దిబ్బ శ్రీను, షేక్ వల్లీ, కర్రి ధ్వారావు తదితరులు పాల్గొన్నారు.



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు

హత్యారాజకీయాలు జగన్‌కు వారసత్వంగా వచ్చాయి

తొండంగి అర్బన్: హత్యారాజకీయాలు జగన్‌కు వారసత్వంగా వచ్చాయని అందుకే తన సహజధోరణిలో మాట్లాడుతున్నారని ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేశారని తెలుగుదేశంపార్టీ మండలశాఖ అధ్యక్షుడు యద్ల బేతాళుడు విమర్శించారు. శుక్రవారం ఆయన శృంగవృక్షంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జగన్ తాత, తండ్రి ఫ్యాక్షనిస్టులన్న విషయాన్ని ఆయన పదే, పదే తన చేష్టల ద్వారా రుజువు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పదవి కోసం తండ్రినే చంపిన వక్తంటూ ఆరోపణలతో విరుచుకు పడ్డారు. అందుకే వైఎస్ సతీమణి విజయమ్మ గెలిస్తే తమ భూములను సైతం ఆక్రమించేస్తారన్న భయంతో విశాఖ ప్రజలు ఓడించి తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాగల ఎన్నికల్లో ఓటమితో జగన్ రాజకీయ జీవితం పరిపూర్ణం ముగుస్తుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కోలేక తనదైన శైలిలో ఫ్యాక్షనిస్టుగా చంపండి, నరకండి అంటూ పిలుపునివ్వడంతో ఆయన తాను అధికారంలోకొస్తే ఏంచేస్తాన్నది చెప్పకనే చెబుతున్నారన్నారు. అందుకే ప్రజలకు ఆయనకు ఓట్లువేయకుండా ఓడించారన్నారు. మురాలశెట్టి సత్యనారాయణ, చీకట్ల చక్రరావు, కామిరెడ్డి సింహాద్రి, మొయ్యేటి తారకేశ్వరరావు, సూర్నీడి చిరంజీవి, దూలం బుజ్జి, ఆదం బాబ్జి, పడాల సత్యనారాయణ, నాగం నాగబాబు, కోట్ని నాగేశ్వరరావు, సిద్దా ముత్యాలరావు, నరహరిశెట్టి సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.



తొండంగి మండలం శృంగవృక్షం సమావేశంలో మాట్లాడుతున్న యద్ల బేతాళుడు



కోటనందూరులో మాట్లాడుతున్న పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాడి రాజాబాబు

జగన్ తీరుపై టీడీపీ శ్రేణుల ఆగ్రహం

కోటనందూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఫ్యాక్షన్ బుద్ధిని పోగొట్టుకోకుండా ముఖ్యమంత్రిని కాల్చిచంపాలని అనడం దారుణమన్నారు. ముఖ్యమంత్రిని బేషరతుగా క్షమాపణ చెప్పాలని టీడీపీ మండల అధ్యక్షుడు గాడి రాజాబాబు డిమాండ్ చేశారు. నంద్యాలలో ఓటమి భయంతో జగన్ ఇష్టం వచ్చిన రీతిలో సైకోగా మారి అనుచితంగా ప్రవర్తిస్తున్నారని తన ప్రవర్తను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లగుడు శివకుమారి, మండల తెలుగు యువత అధ్యక్షుడు లెక్కల భాస్కరరావు, చిటికెల అచ్చిపాత్రుడు, సర్పంచ్ గాడి శైలజ, యర్ర చినసత్యనారాయణ, పల్లి నాగేశ్వరరావు, సామినీడు కృష్ణార్జున, వాసం బెన్నెశరరావు, పోతల సూరిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతకాయల రవికుమార్, భైలపూడి శ్రీరామ్మూర్తి, గెద్దం కొండయ్యనాయుడు, వేగి గోపి, ఆడారి రమణ పాల్గొన్నారు.

● తొండంగిరూరల్

4వ రాష్ట్రస్థాయి ఒలింపిక్ గేమ్స్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తాళ్ల రేవులో నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి ఒలింపిక్ గేమ్స్ ఖో ఖో పోటీల్లో రన్నర్స్‌గా నిలిచారని ఆ సంస్థ వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎం.కిరణ్‌కుమార్, జి.వెంకటేష్, ఎన్.శివకుమార్, ఎం.దుర్గారావు, జి.దినేష్, జె.చైతన్య, ఎం.మణికంఠ గెలుపొందారన్నారు. ఎం.కిరణ్ కుమార్, జి.వెంకటేష్, ఎం.దుర్గారావు ఈనెల 25 నుంచి 27వరకు మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని సతీష్‌రెడ్డి చెప్పారు.

'గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం'

తునిరూరల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు అన్నారు. మండలంలోని ఎస్ఎస్ వెంకటనగరం గ్రామంలో సామాజిక భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజా కార్యక్రమం చేపట్టి పనులు ప్రారంభించారు. 12 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మాణమవుతున్న సామాజిక భవనం ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తారన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటుకు మంత్రియనమల సహకారంతో చేపడుతున్నట్టు తెలిపారు. నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు చింతంనీడి నాగ సోమరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంటా రమణమ్మ, లోకవరపు రాజు, పంపనబోయిన నరసింహమూర్తి తదితరులున్నారు.



వీఎస్‌వీ నగరంలో సామాజిక భవనం భూమిపూజా కార్యక్రమంలో యనమల కృష్ణుడు

'వైసీపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలి'

అన్నవరం: వైసీపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశమయ్యారు. పార్టీ అధినేత జగన్ ఇటీవల ప్లీనరీలో ప్రకటించిన కార్యచరణ అమలుకు ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేశారు. బూత్ లెవెల్ కమిటీతో పార్టీ ఆదేశానుసారం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని పార్టీ వ్యూహకర్త ప్రశాంత కిషోర్ టీం కొన్ని బాధ్యతలను అప్పగిస్తుందన్నారు. ప్రధానంగా వైఎస్సార్ కుటుంబం నవరత్నాలు వంటి కార్యక్రమాలు ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. అన్నవరం గ్రామానికి సంబంధించి 10బూత్‌లుగా విభజించామని ఒక్కొక్క బూత్‌కు ఒక కన్వీనర్ 10మంది సభ్యులు ఉంటారన్నారు. వీరంతా కలిసి సమన్వయం చేసుకోవాలన్నారు. ముందుగా ప్రశాంత కిషోర్ సర్వేటీంతో ఒక సమావేశం ఉంటుందని ఆసమావేశంలో పార్టీ పటిష్ఠతకోసం చేపట్టే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రాయవరపు బాస్కరరావు, శెట్టిబత్తుల కుమార్‌రాజా, బీఎస్‌వీ ప్రసాద్, కొండపల్లి అప్పారావు, సరమర్ల మధుబాబు, బొబ్బిలి వెంకన్న, అల్లాడ సూరయ్యదొర తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తున్న పర్వత ప్రసాద్

8 నుంచి గృహనిర్మాణ రుణ లబ్ధిదారులకు సదస్సులు

తొండంగి అర్బన్: ఈనెల 8నుంచి గృహనిర్మాణ రుణ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో భమిడి శివమూర్తి తెలిపారు. తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివరాలు అందజేశారు. గృహనిర్మాణాలను మొదలుపెట్టుకోవడంతోపాటు అంతే త్వరితగతిన పూర్తి చేసుకుని సకాలంలో బిల్లులు పొంది పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలను తెలియజేస్తామన్నారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేవారంతా దరఖాస్తులు అందజేయాలన్నారు. ఉపాధిహామీ పథకం సిబ్బందికి గానీ, పంచాయితీ కార్యదర్శులకు గానీ అవసరమన ధ్రువపత్రాలు అందజేసి అనుమతి పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ వంతు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు అనుమతి పొందిన వారు తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికివారు దీనిపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఒక్కరూ వంతు కృషి నిర్మించుకుని బహిరంగ మలవిసర్జనలేని మండలంగా తీర్చిదిద్దేందుకు

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ఎటపాక: సెప్టెంబర్‌లో విజయవాడలో నిర్వహించే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే ఏజెన్సీ అభ్యర్థులకు 30 రోజులు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు యువజన సర్వీసుల శాఖ, సెట్ రాజ్ (కాకి నాడ) తెలిపారని ఎంపీడీవో రఘరామా రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన రంపచోడవరం వైటీసీ గ్రౌండ్‌లో, సెప్టెంబర్ 6వ తేదీన డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం కాకినాడలో అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు 17 నుంచి 21 సంవత్సరాలు ఉండాలన్నారు. ఈఅవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

● సినిమా గైడ్

తుని:

శ్రీరామ	డీజే
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	గౌతమ్‌నంద

పాయకరావుపేట:

గౌతమ్	నిన్నుకోరి
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	శమంతకమణి
సూర్యమహల్	దండుపాళ్యం2
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా





కాలువకు ఎక్కడికక్కడ గండ్లు పడ్డ దృశ్యం



స్లూయిజ్ పూర్తిగా శిథిలావస్థకు చేరిన దృశ్యం

పంపా కాలువల ఆయకట్టుకు నీరందేనా?

● శిథిలావస్థలో స్లూయిజ్‌లు

తొండంగి అర్బన్: పంపా సాగునీటి కాలువల అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ పనులు ఆరంభమయ్యాయి. కాలువలు కనీసం మరమ్మతులక్కూడా నోచుకోలేదు. అలాగే స్లూయిజ్‌లు కూడా శిథిలావస్థకు చేరుకోగా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈలోగా ఖరీఫ్ ఆరంభం కావడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వర్షాలు ప్రరంభమైనా లేదంటే ప్రాజెక్టు ద్వారా నీటిని వదిలినా చుక్క నీరు కూడా పంట భూములకు వెళ్లే అవకాశం కానరావడం లేదు. దీంతో పంటలపై రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. చివరి ఆయకట్టు భూములకు నీరందే అవకాశం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం పంపా ఆయకట్టు ప్రాంతంతో పాటు, కలెక్టింగ్ బేసిన్‌లో కూడా వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టుకు నీరు రావడం గగనకుసుమమవుతోంది. దీంతో మొత్తం ఆయకట్టంతా పుష్కరనీటిపైనే సాగు చేయాల్సిన దుస్థితి ఉత్పన్నమవుతోంది. ఇంకా అధికారికంగా పుష్కరనీటిని విడుదల చేయలేదు. ఫలితంగా ఆశించిన స్థాయిలో నాట్లు సాగడంలేదు. చాలా మంది రైతులు వరుణ దేవుడు కరుణ కోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు చూస్తున్నారు. అయినా కాలువలు ప్రవాహం నీటికి పూర్తిగా గండి కొట్టే స్థితిలో ఉండడం వల్ల రైతులకు త్వరిత గతిన ఫలితం అందడం ప్రశ్నార్థకమవుతోంది. ఎంతసేపు గొలుసుకట్టు చెరువులపై చూపిన శ్రద్ధ నీటి పంపిణీలో ప్రధానమైన కాలువలు, స్లూయిజ్‌లపై చూపకపోవడం దారుణమంటున్నారు,

ఊపందుకున్న సాగు



తొండంగిలో వరి నాట్లు వేస్తున్న దృశ్యం

తొండంగి అర్బన్: మెట్టలో సాగు పనులను రైతులు వేగవంతం చేశారు. రెండు రోజులుగా వాతావరణం చల్బడ్డం, అడపా, దడపా వర్షాలు కురవడంతో అనుకూల వాతావరణం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రైతులు వరినాట్లకు ఉపక్రమించారు. నెలరోజుల్లో ఎంత విస్తీర్ణంలో నాట్లు వేసారో ఈ ఒక్క మూడు రోజుల్లోనే రెట్టింపు విస్తీర్ణంలో నాట్లు వేయగలిగారు. మొత్తం 50శాతం నాట్లు పూర్తయ్యాయి. రైతులు అనుకూల వాతావరణం మిచిపోకూడదన్న ఆత్రుతతో దూర ప్రాంతాలనుంచి సైతం నారును కొనుగోలు చేసుకొచ్చిమరీ నాట్లు వేసుకుంటున్నారు. నీటిని సైతం ఆ యిల్ ఇంజన్లతో తోడి మరీ తరలించుకుంటున్నారు. మొత్తానికి నాట్లు వేయడం ఒకింత 10 రోజులు ఆలస్యమైనట్లేనని రైతులు చెబుతున్నారు. దీని ప్రభావం పంటపై పడే అవకాశముందంటున్నారు. చివర్లో పంట దిగుబడి ఆలస్యమవుతుందంటున్నారు. ఫలితంగా తుపానులు, ఇతర ప్రకతి వైపరీత్యాల బారిన పడే ప్రమాదాన్ని కూడా ఎదుర్కోక తప్పదంటున్నారు. అందుకే అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుని మరీ నాట్లు వేసుకుంటున్నారు. పత్తి చేల సస్యరక్షణ చర్యలనూ వేగవంతం చేశారు. కలుపుతీత, ఇతర సస్యరక్షణ చర్యలను కూడా వేగవంతం చేశారు.

'పేదలను ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం'



తునిలో చంద్రన్న బీమా చెక్కును అందిస్తున్న యనమల శివరామకృష్ణన్

తుని: పేదలను ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణంలో వీరవరపుపేటకు చెందిన లంక మణికి చంద్రన్నబీమా చెక్కును శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్నబీమా పేదలకు భరోసా అన్నారు. పేద వర్గాలను ఆర్థికంగా బలపర్చేందుకు చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అలాగే పేదలు ఆరోగ్యం కోసం లక్షలాది రూపాయలు ఖర్చుచేసుకుని అప్పులపాలవుతున్నారన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందిస్తున్నారన్నారు. అంతేకాకుండా సీఎం సహాయనిధి నుంచి నియోజకవర్గంలోని ప్రజలకు అధిక సంఖ్యలో అందించారన్నారు.అందుకు ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు కృషి ఎంతో ఉందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ ప్రసింగించారు. కార్యక్రమంలో దిబ్బ శ్రీను, కూరపాటి రఘు, మోహన్‌శివ, సిద్ధాంతపు వీరబాబు, బోడపాటి రాజబ్బాయి,బర్రే నాగ సత్యనారాయన, నక్కా అప్పారావు, గోగు రమేష్, దిబ్బ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యం

తొండంగి అర్బన్: ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రాయోజిత కార్యక్రమాల్లో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యతనిస్తామని తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. ఒంటిమామిడి గ్రామంలో నిర్వహించిన తీరప్రాంత గ్రామాల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వ కార్యక్రమాల అమలు వేగం పుంజుకుందన్నారు. కార్యకర్తలు కూడా అంతే వేగంగా స్పందించి పథకాలను అందిపుచ్చుకునేందుకు కృషిచేయాలన్నారు. ఇందులో ఏమైనా ఇబ్బందులు ఉంటే అయా ప్రాంతాల్లోని పార్టీ ప్రజాప్రతినిధులకు తెలియజేసి సహాయ సహకారాలు పొందాలన్నారు. మంత్రి యనమల రామకృష్ణుడు మత్స్యకారుల వేట నిషేధపరిహారం త్వరిత గతిన అందించేలా చూడాలని అధికారులకు సూచించారన్నారు. అందుకనుగుణంగా నిధులను కూడా ఇస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇకపై పార్టీ పటిష్టతకు అందరూ దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాపులకు ప్రత్యేక కార్పొరేషను ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలివ్వడం తెలుగుదేశం ఘనతగా ప్రచారం చేయాలన్నారు. కోడ వెంకటరమణ, చొక్కా హరిబాబు, పేకేటి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు



తునిలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



తొండంగిలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కోటనందూరు మండలం కాకరాపల్లి పూజలు చేస్తున్న భక్తులు

భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు

తుని: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని పట్టణంలో మహిళలంత వరలక్ష్మిదేవి వ్రతాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని పూజగదిలో ప్రతిష్టించి నేపద్యంగా పలు పిండివంటలను అమ్మవారి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సాయంత్రం దగ్గరలో ఉన్న అమ్మవారి ఆలయాలకు చేరుకొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు

తొండంగి రూరల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రత వేడుకను అన్ని గ్రామాల్లో 'సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముత్తైదవులు ఉదయం తమ తమ ఇళ్లలో వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. వివిధ ఫల పుష్పాలు, పత్రితో వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేషంగా తయారు చేసిన మధుర పదార్థాలను నివేదించారు. కొత్తగా పెళ్లయిన వధువుల ఇంట పురోహితులు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరింపచేశారు. సాయంత్రం మహిళలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏవీ నగరం కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలోను ఎ.కొత్తపల్లి కదంబ క్షేత్రం, బెండపూడి ఆలయం తదితర ప్రాంతాలలో ప్రత్యేక పూజలునిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవార్ని అష్టోత్తర శతనామాలతో పూజించి విశేష పదార్థాలు నివేదించారు

ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

కోటనందూరు: మండలంలో వరలక్ష్మి వ్రత పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారు జాము నుంచే ఇంటి వద్ద వ్రత పూజలు చేసి సమీపంలోని అమ్మవారు ఆలయంలోకి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో కోటనందూరు, కేఏ మల్లవరం, జగన్నాథపురం, భీమవరపుకోట, బొద్దవరం, కె.కొట్టాం, పి.కొట్టాం, ఎస్ఆర్ పేట, బిళ్ళనందూరు, కేఈ చిన్నయ్యపాలెం తదితర గ్రామంలో ఆలయాలకు వెళ్ళి పూజలు చేశారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



టైరు పంక్చర్ షాపులో చోరీ

కోటనందూరు: మండలంలోని జగన్నాథపురం జంక్షన్ వద్ద శ్రీవిజయదుర్గ పంక్చర్‌షాపులో చోరీ జరిగింది సుమారు రూ.40వేల విలువైన సామగ్రిఅపరించారు. కోటనందూరుకు చెందిన ముక్కుడుపల్లి బాబురావుకుచెందిన షాపులో గురువారం అర్ధరాత్రి షాపులోనిరూ. 40వేలు విలువైన 2హెచ్‌పీ మోటారు, హీట్‌మిషన్, నాలుగు డిస్క్‌లు, 20 ట్యూబ్‌లు చోరీకి గురయ్యాయి. సంఘటనపై కోటనందూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.